ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 33 పేజీలు: 8+16 వెల: 6.50

జాతీయ రాజకీయాల్లో తగ్గుతున్న 'తెలుగు' 3లో
జైలు బద్దలు కొట్టి 3 వేల మంది పరార్ 5లో

## సంక్షేమ అజెండాతో ప్రచారానికి మోడీ రెడీ
### పదిరోజులపాటు 12 రాష్ట్రాల్లో ప్రధాని సుడిగాలి పర్యటనలు



**న్యూఢిల్లీ, మార్చి 3:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు రావడానికిముందే పలు రాష్ట్రాల్లోప్రధాని నరేంద్ర మోడీ సుడిగాలిపర్యటనలకు షెడ్యూలు ఖరారయింది. వచ్చే పదిరోజుల్లో తెలంగాణతోపాటు మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఏప్రిల్‌మేనెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అభివృద్ధి, సంక్షేమ అజెండాపై దృష్టిసారించినప్రధాని దేశంలోని పలు రాష్ట్రాల్లో లక్షలకోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేస్తారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, బీహార్, జమ్ముకాశ్మీర్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్; రాజస్థాన్, ఢిల్లీల్లో ప్రధాని ఎన్నికల ప్రచారానికి శ్రీకారంచుడతారు. మార్చి 4 సోమవారం తెలంగాణలోని అదిలాబాద్‌లో పలు అభివృద్ధిప్రాజెక్టులుప్రారంభిస్తారు. తమిళనాడులోని కల్పక్కమ్‌లో భారతీయ నబికియా విద్యుత్ నిగంను సందర్శిస్తారు. అదిలాబాద్, చెన్నైలలో బహిరంగసభల్లో మాట్లాడతారు. మార్చి5న ప్రధానిమోడీ తెలంగాణలోని సంగారెడ్డిలోపలు ప్రాజెక్టులనుప్రారంభించి సభలో ప్రసంగిస్తారు. అక్కడినుంచి ఒడిశాకు వెళతారు. అక్కడ చండీఖోలేలో బహిరంగసభలో ప్రసంగించి మార్చి 6వ తేదీ కోల్‌కత్తాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. బరాసత్‌లోజరిగే బహిరంగసభలోప్రసంగించిన తర్వాత అక్కడినుంచి బీహార్‌కు వెళ్లి బెట్టియాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేస్తారని అధికారులు తెలిపారు. మార్చి 7నర జమ్ముకాశ్మీర్‌లోపర్యటించి సాయంత్రం తిరిగి ఢిల్లీచేరుకుని ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఇక ఈనెల 8న ఢిల్లీలోజరిగే నేషనల్‌క్రియేటర్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొని అదే రోజు అస్సాం వెళతారు. తరువాత అరుణాచల్‌ప్రదేశ్, బెంగాల్‌లో పర్యటిస్తారు. మార్చి 10న ఉత్తరప్రదేశ్‌లో పర్యటించే మోడీ అజాంగఢ్‌లో పలుప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. మరుసటిరోజు ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12న గుజరాత్‌లోని సబరక్మతి, రాజస్థాన్‌లో, 13న గుజరాత్, అస్సాంలలో మూడుముఖ్యమైన సెమికండక్టర్ల ప్రాజెక్టులను విడియోకాన్ఫరెన్స్‌ద్వారా శంకుస్థాపనచేస్తారు.

## 'వికసిత్‌భారత్' లక్ష్యంగా కొత్త కార్యాచరణ
### చివరి కేబినెట్ భేటీలో మంత్రులతో ప్రధాని మోడీ
### గత ఐదేళ్ల సమావేశాలపై సమీక్ష



ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన చివరిసారి భేటీ అయిన కేంద్ర కేబినెట్

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే వందరోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ దృష్టిపెట్టారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సుదీర్ఘంగా జరిపిన సమావేశంలో 2047నాటికి అభివృద్ధిచెందిన భారత్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చలుజరిపారు. మోడీ రెండోసారి

>>2

### నేడు, రేపు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన

**హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధానమంత్రిమోడి రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. దీనికి

>>2



## బ్యారేజిల డామేజిపై కమిటీ
### చైర్మన్, మరో 5గురు సభ్యులు
### నాలుగు నెలల్లో నివేదిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి3:** మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి,అధ్యయనం చేయడంతో పాటు పగుళ్లకు కారణాలు విశ్లేషించి,తగిన సిఫార్సులు చేసేందుకు జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ)

>>2

# సీట్లకోసం పాట్లు!
### 9,10 స్థానాల్లో కొలిక్కి వచ్చినట్లు సమాచారం
### షెడ్యూల్‌కు ముందే కాంగ్రెస్ ఖరారు చేసే అవకాశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక దాదాపుగా కొలికి వచ్చినట్లేనని తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకంటే ముందే జాబితాను ప్రకటించేందుకు సన్నద్ధమైంది. స్క్రీనింగ్ కమిటీలో పేర్లు తొలి జాబితాకు సంబంధించి ఫైనల్ అయినట్లేనని అంటున్నారు. 9 లేదా 10పేర్లతో వారంలోనే తొలిజాబితాను ప్రకటించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సన్నద్ధమైందని సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్స్ రాలేదని అసంతృప్తిగా ఉన్ననేతలకు అప్పట్లో రకరకాల తాయిలాలు ప్రకటించిన కాంగ్రెస్ అధినాయకత్వం లోక్‌సభ సీట్లు ఇస్తామని కొందర్ని, కార్పొరేషన్ పదవులు ఇస్తామని మరికొందర్ని బుజ్జగించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో అప్పుడు హామీలు పొందిన వారంతా ఇప్పుడు పెద్దలను అడుగుతున్నారు. కాగా, ఫలానా సీటును ఫలానా లీడర్ అంటూ ప్రచారం కూడా మొదలైంది. ఇదే సమయంలో అభ్యర్థుల జాబితా కొలిక్కి తెచ్చేందుకు కాంగ్రెస్ అధినాయకత్వం తీవ్ర కసరత్తును ప్రారంభించింది. ఆ క్రమంలోనే కొన్ని లీకులు బయటికి వస్తున్నాయి. టిక్కెట్స్ దాదాపు ఖరారేనంటూ కొన్నిపేర్లు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యపేట టికెట్ ఆశించిన పటేల్‌రమేశ్‌రెడ్డికి అప్పట్లో కాంగ్రెస్ నాయకత్వం పార్లమెంట్ టిక్కెట్ ఆఫర్ చేసింది. నల్లగొండ నీదేనని నాడు చెప్పారు. ఇప్పుడిక టైం వచ్చింది కాబట్టి అదే చర్చ మొదలైంది. కాకుంటే మారిన పరిస్థితులకు అనుగుణంగా పటేల్ రమేశ్‌రెడ్డికి బదులు మరోపేరు తెర మీదికి వచ్చింది. అందుకే రమేశ్‌రెడ్డికి కేబినెట్ హోదాతో కార్పొరేషన్ పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక నల్లగొండ ఎంపీ సీటును జానారెడ్డి లేదంటే ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డికి ఇవ్వవచ్చున్నది తాజా సమాచారం. కరీంనగర్‌పార్లమెంట్ సీటుకు అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ టిక్కెట్ ఆశించిన ప్రవీణ్‌రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అదే సీటు కోసం వెలిచాల రాజేందర్‌రావు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ ముఖ్యనాయకులను ఒప్పించే పనిలో ఆయన బిజీగా ఉన్నట్లు సమాచారం. ఇటు గ్రేటర్‌హైదరాబాద్‌లో సికింద్రాబాద్ సీటుకు మాజీ మేయర్, ఇటీవలే బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన బొంతు రామ్మోహన్‌పేరు

>>2



## 15 నుంచి బడులు ఒంటిపూట
### ఏప్రిల్ 23 దాకా..

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను నిర్వహించాలని పాఠశాల విద్య శాఖ భావిస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఒకటి, రెండు రోజుల్లో జారీ చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట బడులు ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి. ఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు

>>2

# కొత్త ఊపుతో జనంలోకి
### 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ
### అసెంబ్లీ ఫలితాలు మరచి వినూత్న ఉత్సాహంతో రండి: లోక్‌సభ ఎన్నికలకు దిశానిర్దేశం చేసిన కెసిఆర్
### ఇద్దరు బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థులు ఖరారు



తెలంగాణ భవన్‌లో పార్టీ నాయకుల సమావేశంలో కెసిఆర్, కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** భారత్ రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఎన్నికల నేపథ్యంలో ఈనెల 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కాలేజీ మైదానంలో బిఆర్‌ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారం సమావేశం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన ఆయన చాలా గ్యాప్ తర్వాత... తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. అ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలపై కెసిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గెలుపు,ఓటములు కొత్త కాదని, ఈ ఓటమితో కుంగిపోయేది,పొంగిపోయేది ఏమీ లేదని కెసిఆర్ అన్నారు. ఓడిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత తగ్గలేదన్నారు. ప్రజలంతా ఎమ్మెల్యే ఓడిపోవాలని,కెసిఆర్ మాత్రం గెలవాలని అనుకున్నారని, అందుకే మనకు మొదటికే మోసం వచ్చిందని చెప్పారు. 15 రోజుల ముందు ఈ విషయం తెలిసినా టిక్కెట్లు మార్చలేకపోయామని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలు నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయించారు. ఇందులో తానే స్వయంగా పాల్గొననున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్,బిజెపి మధ్యే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 12న కరీంనగర్‌లో బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పార్టీ సమావేశాలు నిర్వహించాలని నాయకులకు సూచించారు. బస్సు యాత్రలు చేద్దామని నేతలకు కెసిఆర్ పిలుపునిచ్చారు. కెసిఆర్ కరీంనగర్,పెద్దపల్లి నియోజకవర్గాల నేతలతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఇద్దరు ఎంపీ అభ్యర్థుల పేర్లు కూడా ఖరారు

>>2



మధిర నియోజకవర్గంలోని భీమవరంలో మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి

## మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాల భర్తీ
### మిగిలిన అన్ని ఖాళీలనూ నింపుతాం
### ఒకటో తేదీనే ఆరున్నర లక్షల మందికి జీతాలు
### విద్యార్థుల కోసం అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలు
### మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రతినిధి, మార్చి3:** రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి మార్చి ఒకటవ తేదిన 6,50,262 మందికి వేతనాలు అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న 3,65,262 మంది రెగ్యులర్ ఉద్యోగులకు 2లక్షల 85వేల మంది పెన్షన్ దారులకు మార్చి ఒకటో తేది నాడు వేతనాలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలోని ఆయా గ్రామాల్లో బీటి రోడ్లకు శంకుస్థాపన చేసిన

>>2

రాజకీయాలనుంచి తప్పుకొంటున్నా: కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ 5లో



## రెండు రోజులు పల్స్ పోలియో

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్ల చిన్నారులందరికీ పోలీ చుక్కలు వేశారు. రాష్ట్రంలో 40,57,320 మంది ఆ వయసు చిన్నారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారందరి కోసం 50.30 లక్షల పోలియో డోసులను అధికారులు వినియోగించారు. కాగా, పల్స్ పోలియో కోసం రాష్ట్రవ్యాప్తంగా 22,445 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడంతో పాటు 910 మొబైల్ బృందాలను కూడా అందుబాటులో ఉంచింది. అలాగే, 8754 మంది ఏఎన్ఎంలు, 28160 మంది

>>2

## గొర్రెల స్కాంలో జెడి, మరికొందరు అధికారులు?
### విచారణ జరుపుతున్న ఎసిబి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్థక శాఖలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన నిధుల గోల్‌మాల్‌లో కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. ఈ స్కాంలో ఇప్పటి వరకు వెలుగుచూసిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కాకుండా ఇదే పథకం అమలులో మరిన్ని అక్రమాల ను ఎసిబి గుర్తించినట్లు సమాచారం. దీని వెనుక ఒక జాయింట్ డైరక్టర్ స్థాయి అధికారితో పాటు మరికొందరు అధికారుల పాత్ర వుందని కూడా ఎసిబి గుర్తించినట్లు సమాచారం. వీరి పాత్రపై ఎసిబి విచారణ మొదలు పెట్టిందని, త్వరలోనే వీరిని నేరుగా విచారించే వీలుందని తెలిసింది.

రాష్ట్రంలో గత ఏడాది నవంబర్‌లో వెలుగు చూసిన గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో మరికొన్ని అక్రమాలు రట్టయ్యే వీలుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు కేవలం 2.10 కోట్ల రూపాయల నిధుల గల్లంతు వరకే ఎసిబి విచారిస్తుండగా ఈ విచారణ క్రమంలో మరికొన్ని అక్రమాలను గుర్తించినట్లు తెలిసింది. 2.10కోట్ల నిధుల గోల్‌మాల్ కేసులో కామారెడ్డి పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ రవి, మేడ్చల్ జిల్లా పశు వైద్య శాఖ సమాయ సంచాలకుడు డాక్టర్ ఎం.ఆదిత్య కేశవసాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పసుల రఘుపతి రెడ్డి, వయోజన విద్యా శాఖ ఉపసంచాలకుడు సంగు గణేష్‌లను ఎసిబి అధికారులు అరెస్టు చేసి, మూడు రోజులపాటు కస్టడీలోకి తీసుకుని విచారించడం తెలిసిందే. ఈ నలుగురు అధికారుల కస్టడీ విచారణ శనివారం నాడు ముగియడంతో వారిని తిరిగి చంచల్‌గూడ

>>2





## నకిలీ మందులతో ఒళ్లు గుల్ల..
### మార్కెట్లో ప్రముఖ బ్రాండ్ల పేరుతో విచ్చలవిడిగా నకిలీ ఔషధాలు
### యుపి, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో తయారీ
### అక్కడి నుంచి హైదరాబాద్‌కు రవాణా
### వాట్సాప్‌లోనే ఆర్డర్లు, నేరుగా ఫార్మా కంపెనీలకే సరఫరా
### డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలో బాగోతం బట్టబయలు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ ఔషధాలవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలోని తయారీ సంస్థల నుంచి నేరుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కొన్ని ఫార్మా కంపెనీలకు సరఫరా అవుతున్నాయి. సాధారణ జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి మందులతో పాటు ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్లు వంటి మందులను ఆ రాష్ట్రాలలోని ఫార్మా కంపెనీల నుంచి వాట్సాప్‌లోనే ఆర్డర్ చేసి రాష్ట్రంలోని మెడికల్ షాపులకు సరఫరా చేస్తున్నాయి. ఇటీవల డ్రగ్

>>2

4-3pg2fHMNWJQE:4-3pg2fHMNWJQE.qxd 04-03-2024 00:11 Page 1





ఆదివారం లక్నోలో గవర్నర్ ఆనందిబేన్‌తో భేటీ అయిన ఎంపి సిఎం మోహన్ యాదవ్ తదితరులు

## 'వికసిత్‌భారత్' లక్ష్యంగా కొత్త కార్యాచరణ

>>ప్రభుత్వంలో చిట్టచివరి కేబినెట్ సమావేశంగానే పేర్కొంటున్న ఈ భేటీలో ప్రధాని పలు అంశాలపై కేబినెట్ సహచరులతో సమగ్ర చర్చలు జరిపారు. వికసిత్‌భారత్2047 అనేది ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మోదీ సూచించారు. ఈ ప్రణాళికలో పౌరులను స్వయంసమృద్ధి సాధికారత దిశగా తీర్చిదిద్దేందుకు అనువైన సుస్థిర ఆర్థికవ్యవస్థను నెలకొల్పాలని ఆయన అన్నారు. సాంకేతిక, కొత్తకొత్త సృజనాత్మక కృషితో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించేదిశగా తీర్చిదిద్దేప్రణాళికను అమలుచేయాల్సిన అవసరాన్ని మోదీ చెప్పారు.

విజన్ డాక్యుమెంట్‌గా పేర్కొంటున్న ఈ పత్రాన్ని రూపొందించేముందు 2700 సార్లు సమావేశాలు జరిగాయని, వివిధ మంత్రిత్వశాఖలపరంగా 2021 డిసెంబరునుంచి 2024 జనవరివరకూ కూడా సమావేశాలు జరిగినట్లు మోదీ తెలిపారు. ప్రముఖుల 4508కుపైగా వచ్చిన సిఫారసులను సమీక్షించిందని, 15 విభిన్నరంగాలప్రతినిధులతోకూడా సమావేశాలునిర్వహించి వారిఅభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. సుమారు గంటకుపైగా ప్రసంగించిన ప్రధాని సమావేశంలో కేబినెట్‌మంత్రులు,జూనియర్ మంత్రులతోసహా వివిధప్రభుత్వశాఖల అధికారులందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా భావితరం టెక్నాలజీ అభివృద్ధిచేసేందుకుగాను లక్షకోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త సృజనాత్మక అన్వేషణకు భారత్‌ను వేదికచేసే లక్ష్యంతోపనిచేయాలని అందుకోసమే భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.

అలాగే భారత్‌లో రానున్న కాలంలో వృద్ధతరం జనాభా సమస్యలపై ఫోకస్‌పెంచాలన్నారు. ఈ సవాళ్లను అధిగమించే ఆలోచనలు ముందుకు తీసుకురావాలన్నారు. వికసిత్‌భారత్ సెమినార్లను ప్రతి ప్రభుత్వశాఖ అజెండాల్లో చేర్చాలని, కార్యాచరణప్రణాళికలు రూపొందించాలనికోరారు. కార్పోరేట్ బిజినెస్ సంఘాలు సిఐఐ, ఫిక్కీ వంటి వాటిని కూడా సమావేశాల్లో భాగస్వాములనుచేసి వారి ఆలోచనలు, కార్యాచరణలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని పేర్కొన్నారు. గడచిన 25 ఏళ్లలో తీసుకున్న నిర్ణయాలు, అలాగే పాతికేళ్లగా మారుతూ వస్తున్న ఆలోచనలను కూడా పరిశీలించాలని మంత్రులు అధికారులకు సూచించారు. ప్రగతిశీల ప్రభుత్వంలో మరుసైన సుపరిపాలన దిశగా ఫోకస్‌పెంచాలని మంత్రులు, అధికారులకు ప్రధానిమోదీ ఉద్బోధించారు.

## నేడు, రేపు రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటన

>> సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. సోమవారం, మంగళవారం రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో పలు ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఆ తరువాత బహిరంగ సభలో పాల్గొని, చెన్నై వెళ్లనున్నారు. అదేవిధంగా మంగళవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని బహిరంగ సభలో పాల్గొననున్నారు. అయితే ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## పల్స్ పోలియో

>> ఆశా కార్యకర్తలు, 35700 మంది అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మహిళా శిశు సంక్షేమం, పురపాలక శాఖ, పంచాయతీరాజ్, ఆర్టీసీ విభాగాలు సైతం వైద్యారోగ్య శాఖ భాగస్వామ్యం చేసింది. కాగా, ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి వారందరికీ సోమ, మంగళవారాల్లో తమ సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు.

## బడులు ఒంటిపూట

>> కొనసాగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ఈ నెల 18 నుంచి ఎస్‌ఎస్‌సీ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూల్స్‌లో మధ్యాహ్నం నుంచి తరగతులను నిర్వహించనున్నారు. మిగిలిన వాటిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్కూల్స్ కొనసాగుతాయి.

## మరికొందరు అధికారులు?

>> జై లుకు తరలించారు. కాగా నలుగురు అధికారులను విచారించిన ఏసిబి పలు కొత్త విషయాలను వారి నుంచి రాబట్టినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ లో కేవలం 2.10 కోట్ల రూపాయల గోల్‌మాల్ కాకుండా మరిన్ని అక్రమాలు జరిగినట్లు ఏసిబి గుర్తించినట్లు తెలిసింది. ఈ అక్రమాలలో ఎన్ని కోట్ల రూపాయలు చేతు లు మారాయనేది తెలియ రావడం లేదు. మొదటగా 2.10 కోట్ల రూపాయల స్కాంలో నలుగురు అధికారులతో పాటు ఒక జెడి స్థాయి అధికారి పాత్ర వుం దని ఏసిబి అధికారులు గుర్తించారు. ఈసమ పాత్ర 2.10 కోట్ల రూపాయల స్కాం వరకే పరిమితమా...? లేదా తాజాగా వెలుగుచూసిన అక్రమాలలోనూ వాటా వుం దా...? అనేదానిపై ఏసిబి అధికారులు విచారించసాగారు. కాగా తాజాగా వెలుగుచూసిన అక్రమాలలో మరికొందరు అధికారుల పాత్రను కూడా ఏసిబి గుర్తించింది. వీ రిని త్వరలోనే విచారించే వీలుంది.

## నకిలీ మందులతో ఒళ్లు గుల్ల..

>> కంట్రోల్ అధికారులు హైదరాబాద్ శివార్లలోని ఓ ఫార్మా కంపెనీలో చేసిన తనిఖీలలో నకిలీ మందుల బాగోతం బట్టబయలైంది. దీంతో పోలీసుల సహకారంతో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి కంపెనీని సీజ్ చేయడం రాష్ట్రంలో కలకలం రేపింది. హైదరాబాద్‌లో తనిఖీలు నిర్వహించిన సమయంలో ఫార్మా కంపెనీ నిర్వాహకులు ఇచ్చిన సమాచారం ఆధారంగా పది మంది నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారిచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు నకిలీ మందులు సరఫరా అయ్యాయి అనే వివరాలను పోలీసులతో కలిసి డ్రగ్ కంట్రోల్ అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. దీంతో పాటు మెడికల్ షాపులలోనూ నకిలీ మందుల విక్రయంపై ఆరా తీస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రజలు సాధారణ జ్వరం, తలనొప్పి, జలుబు వంటి ఇబ్బందులతో నేరుగా మెడికల్ షాపులనే ఆశ్రయిస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ యాక్ట్ ప్రకారం క్వాలిఫైడ్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ చూసిన తరువాతనే మెడికల్ షాపులో మందులు విక్రయించాల్సి ఉంటుంది. ప్రిస్క్రిప్షన్‌పై ఎన్ని రోజులకు రాస్తే కోర్సు ప్రకారం అన్ని రోజులకే విక్రయించాల్సి ఉంటుంది. అయితే, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మెడికల్ షాపుల నిర్వాహకులు ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే నకిలీ మందులను ఇష్టం వచ్చినట్లు ఇచ్చేస్తున్నారు. కొన్ని ఫార్మా కంపెనీలు సైతం ఆన్‌లైన్‌లోనే బల్క్ ఆర్డర్ తీసుకుని మెడికల్ షాపులకు ఔషధాలు సరఫరా చేస్తుండటం విశేషం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిస్టర్డ్ ఫార్మాసిస్టు ఉండాలి. బీఫార్మసీ, ఎంఫార్మసీ లేదా కనీసం డీఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్న వారు మాత్రమే దుకాణాలు నిర్వహించాల్సి ఉంటుంది. మెడికల్ షాపులకు అనుమతి ఇచ్చే సమయంలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సంబంధిత షాపులో రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ ఉన్నట్లు ధృవీకరించుకుని ఆ తరువాతనే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను రాష్ట్రంలోని అధికశాతం మెడికల్ షాపులు పాటించడం లేదు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోని మెడికల్ షాపులలో రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులు అతి తక్కువ సంఖ్యలోనే కనిపిస్తారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్ నగర శివార్లలోని కొన్ని ఫార్మా కంపెనీల యజమానులు తక్కువ ధరకు ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో ఔషధాలను తెప్పించి ప్రజలకు విక్రయిస్తున్నారు. మరికొందరైతే మెడికల్ షాపులకు సైతం రాకుండానే తమకు తెలిసిన మెడికల్ షాపుల నిర్వాహకులకు వాట్సాప్‌లోనే మందులను ఆర్డర్ చేసి వినియోగించడం ద్వారా ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఈ మందులకు కొన్ని బ్రాండెడ్ కంపెనీల పేర్లలో కొంత మార్పు చేయడం ద్వారా ప్రజలకు అసలైన మందులని చెప్పి యధేచ్ఛగా మెడికల్ షాపుల యజమానులు మందులను విక్రయిస్తున్నారు. తాజాగా ఆదివారం డ్రగ్ కంట్రోల్ అధికారులు హైదరాబాద్, నల్గొండలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నకిలీ మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులను సీజ్ చేయడం గమనార్హం. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులకు సంబంధించి బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ లేబుల్స్ అంటించి విక్రయిస్తున్న మెడికల్ షాపులపై కేసులు నమోదు చేయడం తెలంగాణలో విచ్చలవిడిగా జరుగుతున్న నకిలీ మందుల విక్రయం వ్యవహారానికి నిదర్శనం. హైదరాబాద్ నగరంలోని శాలిబండలో తనిఖీల సందర్భంగా నకిలీ లేబుల్స్ అంటించి మందులు విక్రయిస్తున్న కొన్ని మెడికల్ షాపులను ఇంకా ఏయే మెడికల్ షాపులలో వీటిని విక్రయిస్తున్నారనే విషయంపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కూపీ లాగుతున్నారు.

## కొత్త ఊపుతో జనంలోకి

>> చేశారు. కరీంనగర్,పెద్దపల్లి ఎంపీ అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్,పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్‌లను అభ్యర్థులుఉగా కెసిఆర్ ప్రకటించారు. సోమవారం మరో నలుగురు లేదా ఐదుగురు అభ్యర్థులను బిఆర్‌ఎస్ అధిష్ఠానం ప్రకటించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ గెలువబోతున్నదని కెసిఆర్ స్పష్టం చేశారు. అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందన్నారు. రైతులు రోడెక్కే పరిస్థితి వచ్చిందన్న ఆయన... బిఆర్‌ఎస్‌తో మేలు జరుగుతుందనే చర్చ మొదలైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పట్టించుకోవద్దని, నేతలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచారు. నేతలు,కార్యకర్తలు అధైర్యపడొద్దని సూచించారు. నేతలంతా కలిసి పని చేయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో గతంలో బిఆర్‌ఎస్‌ను కాంగ్రెస్ విమర్శించిందని గుర్తు చేసిన కెసిఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని మాట ఇచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నీళ్లు,కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజమని... మిడ్‌మానేరులో సమస్యలు వస్తే వెంటనే మరమ్మతులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సమస్య వస్తే ప్రభుత్వాలు వెంటనే పూనుకొని పరిష్కరించాలని, ఒక పన్ను పాడైతే... చికిత్స చేసుకుంటాం తప్ప, మొత్తం పళ్లన్నీ పీకి వేసుకోలేం కదా? అన్నారు. కాంగ్రెస్‌లో నేతల మధ్య గొడవలు ఉన్నాయని... వాళ్ల కుంపటి వాళ్లు సర్దుకోవడానికి టైం సరిపోతుందని చెప్పారు. ప్రజలకు కొద్దిరోజుల్లోనే మనం కచ్చితంగా యాదికొస్తామని కెసిఆర్ పేర్కొన్నారు.



ఆదివారం పాట్నాలో జరిగిన 'జన్ విశ్వాస్' ర్యాలీలో పాల్గొన్న రాహుల్, అఖిలేశ్, తేజస్వీ

## 25 వేల ఉద్యోగాల భర్తీ

>> తర్వాత భీమవరం గ్రామంలో మీడియాతో డిప్యూటి సిఎం మాట్లాడారు. 2019 ఆగస్టు ఒకటో తేది నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఒకటవ తేదిన ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు అందుకోలేదని 2019 ఆగస్టు ఒకటో తేది నాటి నుంచి ఉండే ఈఎంఐ చెల్లింపులు, ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ఆర్థికంగా ఎంత కష్టమైనప్పటికి ఒకటో తేదిన వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని బాగుచేసి ఒకటో తేది నాడు ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఈ ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను, ఆరు గ్యారెంటీల హామీల అమలులో ఆలసత్వం లేకుండా ఉద్యోగులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ నియామకాలను చేపట్టడానికి టిఎస్పిఎస్సిని ప్రక్షాళన చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని చెప్పి మూడు నెలల్లోనే 25వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. గ్రూప్-1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వేశామని వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతి యువకులు హైదరబాద్ వచ్చి లక్షల రూపాయలు వెచ్చించే ఆర్థిక స్తోమత లేనందున వారికి వెసులుబాటు కల్పించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గాల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. 119 నియోజక వర్గాల్లో డాక్టర బి.ఆర్.అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని,కొద్ది రోజుల్లోనే శంకుస్థాపన చేయనున్నామని ప్రకటించారు. నిరుద్యోగ యువతి యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు ఆశలను ఆకాంక్షలను నేరవేర్చాలన్నారు.

## సీట్లకోసం పాట్లు!

>> గట్టిగా వినిపిస్తోంది. బీసీ ఓటు బ్యాంకు మీద ఆశతో బొంతు బరిలో దిగాలనుకుంటున్నట్లు సమాచారం. అయితే పార్టీ సీనియర్ నేత కోదండరెడ్డి కూడా సికింద్రాబాద్ స్థానాన్ని ఆశిస్తున్నారు. జహీరాబాద్ టిక్కెట్ సురేష్ షెట్కార్‌కు దాదాపు ఖరారైంది. మహబూబ్‌నగర్ కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే వంశీ చందర్‌రెడ్డి పేరు ప్రకటించారు. పెద్దపల్లి సీటు విషయంలో చాలా మంది రేసులో ఉన్నారని ప్రచారం. వారిలో ఎమ్మెల్యే వివేక్ కుమారుడు గడ్డం వంశీ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. స్థానిక నేతలు... రాధిక,పెరికె శ్యామ్‌లాంటి వాళ్లు కూడా పోటీ పడుతున్నారు. అయితే వివేక్ కుమారుడికి టిక్కెట్ ఇవ్వడంపై మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం చెబుతున్నట్లు సమాచారం. ఇక చేవెళ్ల నుంచి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టిక్కెట్ ఖరారైనట్లు సమాచారం. నిజామాబాద్ ఎంపీ సీటుకు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ వర్గాలు మాత్రం ఆయనకే దాదాపు ఖరారైందంటున్నాయి. అయితే ఇదే సీటు కోసం బాల్కొండ నుంచి అసెంబ్లీ బరిలో నిలిచిన సునీల్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి కూడా పోటీ పడుతున్నారు. భువనగిరి సీటు విషయంలో పెద్ద చర్చ జరుగుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్ సీటు నాదే అంటున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా మా కుటుంబంలోని వాళ్లకేనని చెబుతున్నారు. కోమటిరెడ్డి సూర్యపవన రెడ్డితో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి పేరు కూడా చర్చలో పెట్టారు. ఇక నాగర్‌కర్నూల్‌పైఇంకా క్లారిటీ లేదు. ఇక్కడి నుంచి మల్లు రవి పోటీ చేసేందుకు యత్నాలు చేస్తున్నారు. ఇటీవల ఆయన ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి కూడా రాజీనామా చేశారు.

## వారం - వర్జ్యం

తేది: 04-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అష్టమి ఉ 8:50 , జ్యేష్ట సా 4:21
వ,రా 12:14 -1:48,
దు:ము 12:52 - 01:39,ము 3:14-4:01
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:పాత బాకీలు తీరుస్తారు సంగీతం ఆకర్షిస్తుంది. రాజకీయాలు అనుకూలం .

**వృషభ**:భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు . రాజకీయాలు అనుకూలం .

**మిథునం**:చేపట్టిన కారిక్రమాలు సాధిస్తారు . ధన లాభం.

**కర్కాటకం**: :రాజకీయాలపై దృష్టి సాధిస్తారు . క్రయవిక్రయాలో లాభాలు పొందుతారు.

**సింహం**: సూటిగా నడుచుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి .

**కన్య**: కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది. పోటీ పరీక్షలో విజయం .

**తుల** : పెళ్లికి ఘనంగా చేయగలుగుతారు . ఓర్పు అవసరం ధన లాభం .

**వృశ్చికం**:కాంట్రాక్టులు లభిస్తాయి. వాహనం కొనుగోలు.

**ధనుస్సు**: విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి . వీసా లాభం.

**మకరం** :మీ ఉన్నతిని చూడలేని అధికారులు బదిలీ అవుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కుంభం**:కుటుంబం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం.

**మీనం** :మంచి సంబంధం కుదురుతుంది రాజకీయంపై దృష్టి సాధిస్తారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## డామేజిపై కమిటీ

>> కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ ఎన్‌డిఎస్‌ఏ ఆదేశాలు జారీ చేసింది. కమిటీలో మరో ఐదుగురిని సభ్యులుగా నియమించారు. సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యూసీ విద్యార్థి,సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ పాటిల్,కేంద్ర జల సంఘం డైరెక్టర్లు శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ ఉన్నారు. ఎన్‌డిఎస్‌ఏ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ్ మీనా కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టులోని మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలు నిపుణుల ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్‌ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. మూడు ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు,నిర్మాణంపై సమగ్ర అధ్యయనం, తనిఖీల కోసం రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎన్‌డిఎస్‌ఏ కమిటీని ఏర్పాటు చేసింది. మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ఆనకట్టలను సందర్శించి స్టేక్ హోల్డర్స్‌తో చర్చించి నిర్మాణం ప్రాంత అంశాలు, హైడ్రాలిక్, స్ట్రక్చరల్,జియో టెక్నికల్ అంశాలను పరిశీలించాలని కమిటీకి ఎన్‌డిఎస్‌ఏ సూచించింది. బ్యారేజీలను పరిశీలించి,కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫార్సు చేయాలని ఈ కమిటీకి సూచించింది. ప్రాజెక్టు డేటా,డ్రాయింగ్స్, డిజైన్ మెమొరాండా,సైట్ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్స్, బ్యారేజ్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్స్,మెటీరియల్, నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్ తదితర అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని తెలిపింది. ఇన్వెస్టిగేషన్,డిజైన్,నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్,ఆపరేషన్ నిర్వహణలో భాగస్వాములైన ప్రభుత్వ,సంస్థలు,ప్రైవేట్ ఏజెన్సీలు,స్టేక్ హోల్డర్స్‌తో చర్చించాలని కమిటీకి సూచించింది. మూడు ఆనకట్టల డిజైన్లకు సంబంధించిన ఫిజికల్,మేథమెటికల్ మోడల్ స్టడీస్‌ను పరిశీలించాలని పేర్కొంది.మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటుతో ఇతర అంశాలకు కారణాలను కమిటీ పరిశీలించాలని ఎన్‌డిఎస్ఏ తెలిపింది. ఎగువన ఉన్న రెండు ఆనకట్టల్లో గమనించిన లోపాలకు గల కారణాలను కూడా పరిశీలించాలి. మూడు ఆనకట్టల విషయంలో తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణ, తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయాల్సి ఉంటుంది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటీ నాలుగు నెలలలోపు నివేదిక ఇవ్వాలని ఎన్‌డిఎస్‌ఏ గడువు నిర్దేశించింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768785
2nd Prize Rs.7000/- 89924
3rd Prize Rs.3500/-
12881 20063 23119 38236 40249
54179 68295 90365 95669 97457
4th Prize Rs.200/-
0267 1490 1493 1983 2948 3908 7254
9288 9654 9693
5th Prize Rs.100/-
0342 1841 2184 2862 3258 3906 5057
5286 8293 8935
6th Prize Rs.50/-
0090 1796 3245 5084 6425 8122 9065
0099 2008 3265 5162 6461 8146 9124
0339 2262 3700 5285 6529 8245 9172
0346 2285 3981 5352 6583 8258 9509
0396 2344 4028 5373 6638 8334 9533
0498 2395 4043 5629 6694 8493 9592
0607 2591 4385 5662 6705 8556 9726
0762 2660 4450 5665 7277 8726 9740
1064 2761 4451 5675 7358 8732 9896
1066 2765 4537 5745 7614 8743 9903
1153 2833 4556 5965 7672 8778
1296 2873 4597 5997 7694 8794
1533 2966 4762 6151 7842 8881
1545 2995 4851 6190 7892 8928
1666 3073 4948 6357 7960 9022

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 659924
2nd Prize Rs.7000/- 35307
3rd Prize Rs.3500/-
11001 28049 42288 45189 45288
48517 51676 82380 85500 94386
4th Prize Rs.200/-
0702 0747 3009 4243 5202 6065 7506
8005 8380 8750
5th Prize Rs.100/-
0219 0367 0661 1811 3029 3707 4157
7694 7750 7880
6th Prize Rs.50/-
0091 1935 3285 4201 5776 7350 8803
0361 2071 3371 4299 5828 7456 9149
0382 2101 3385 4454 5908 7507 9150
0403 2103 3391 4611 6403 7667 9198
0477 2325 3467 4815 6494 7685 9278
0604 2356 3622 4859 6752 7837 9556
1140 2442 3713 4898 6881 7844 9642
1197 2537 3732 4949 6884 7962 9851
1275 2728 3793 4989 7023 8083 9953
1302 2830 3803 5380 7089 8263 9971
1318 2844 3878 5553 7239 8362
1396 2892 3893 5556 7260 8385
1523 3001 4012 5562 7296 8487
1860 3003 4021 5567 7299 8551
1865 3251 4112 5660 7323 8553

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 246442
2nd Prize Rs.7000/- 51620
3rd Prize Rs.3500/-
06598 36208 41151 52495 59318
68160 81977 88320 96670 99013
4th Prize Rs.200/-
0183 1328 2433 6181 6685 6996 7089
8429 9735 9952
5th Prize Rs.100/-
0195 0301 3343 4613 5317 5390 7920
9533 9798 9881
6th Prize Rs.50/-
0084 0938 2605 4544 6160 7423 8851
0108 0947 2703 4599 6175 7436 9129
0198 1015 2729 4756 6248 7532 9232
0239 1179 2912 4764 6290 7645 9306
0395 1242 2967 4888 6347 7834 9329
0405 1282 2997 5103 6522 7866 9520
0426 1788 3197 5292 6807 8056 9851
0437 1845 3228 5426 6826 8200 9949
0514 1911 3443 5439 6896 8276 9950
0590 2135 3596 5548 7014 8308 9998
0634 2247 3846 5623 7101 8339
0649 2267 3899 5688 7152 8436
0746 2300 4000 5983 7219 8589
0780 2416 4331 5989 7253 8701
0932 2476 4396 6139 7361 8825

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 174583
2nd Prize Rs.7000/- 38849
3rd Prize Rs.3500/-
05156 14856 25569 26308 29115
50860 64316 70860 85826 93212
4th Prize Rs.200/-
0202 0378 1129 4736 5093 6694 9214
9705 9725 9861
5th Prize Rs.100/-
0315 1289 4022 6580 7147 7613 8042
8416 9209 9735
6th Prize Rs.50/-
0024 1383 3636 5685 6984 8063 9500
0084 1463 3746 5760 7042 8171 9595
0110 1555 3757 5899 7099 8186 9643
0361 1742 3856 6026 7140 8290 9652
0475 1797 3996 6083 7177 8308 9670
0551 2064 4025 6292 7223 8336 9687
0579 2201 4027 6297 7338 8893 9692
0584 2206 4230 6345 7451 8894 9716
0587 2842 4301 6524 7581 8909 9842
0626 2860 4452 6549 7690 9069 9965
0704 3128 4481 6556 7778 9138
0744 3188 4522 6616 7802 9194
0944 3251 4814 6852 7913 9287
1039 3383 5081 6953 7933 9356
1257 3618 5508 6960 7980 9384

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 534626
2nd Prize Rs.7000/- 64994
3rd Prize Rs.3500/-
03052 13128 45032 53726 56348
68541 76138 90404 96307 96454
4th Prize Rs.200/-
0296 0485 2277 2863 3402 4518 4549
5277 7621 9535
5th Prize Rs.100/-
1395 2633 3086 3821 6265 7930 8064
8577 8769 9745
6th Prize Rs.50/-
0210 1779 3219 4993 6455 7821 9123
0227 1861 3309 5095 6568 7922 9138
0232 2056 3403 5257 6612 8112 9290
0344 2159 3455 5349 6675 8255 9344
0400 2161 3484 5563 6782 8287 9381
0549 2163 3496 5750 6785 8363 9457
0705 2263 3797 5754 6800 8466 9597
0710 2326 3816 5767 6860 8470 9700
0906 2330 3884 5881 6876 8507 9883
1006 2670 3959 5995 6965 8562 9892
1033 2685 3970 6095 7151 8604
1046 2758 4015 6166 7345 8703
1216 2779 4425 6179 7461 8779
1601 2968 4495 6255 7696 8807
1678 3036 4520 6295 7744 8914

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 859839
2nd Prize Rs.7000/- 14538
3rd Prize Rs.3500/-
03203 32178 33625 39019 42153
43255 46636 48500 59799 62111
4th Prize Rs.200/-
0128 0143 1461 3213 5207 5510 6218
6238 7057 8995
5th Prize Rs.100/-
1779 2762 2948 6072 6807 7386 7965
9129 9365 9924
6th Prize Rs.50/-
0024 1783 3107 4120 5663 6914 8143
0027 1845 3142 4152 5736 6952 8788
0057 1888 3158 4188 5795 6976 8803
0587 1985 3180 4398 5866 7039 9082
0685 1993 3238 4553 6029 7262 9134
0687 2207 3241 4562 6124 7785 9292
0755 2357 3430 4692 6145 7836 9328
0772 2476 3488 4705 6168 7890 9482
0866 2529 3503 4805 6264 7954 9547
0979 2538 3663 4874 6518 7962 9834
1421 2614 3715 4933 6524 7969
1454 2709 3885 5073 6662 7987
1510 2716 3944 5367 6836 7999
1663 2743 4031 5480 6887 8064
1714 2840 4117 5601 6913 8095

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 485261
2nd Prize Rs.7000/- 82253
3rd Prize Rs.3500/-
08047 15128 20579 46705 57411
65100 67993 76207 78588 85655
4th Prize Rs.200/-
0569 0945 1105 1975 2615 2903 3977
4621 6827 8081
5th Prize Rs.100/-
0749 1586 3153 3552 3953 4894 5477
7780 9299 9844
6th Prize Rs.50/-
0024 2118 3215 4382 5723 7061 8868
0384 2135 3323 4402 6124 7393 9011
0524 2168 3458 4600 6128 7648 9409
0571 2461 3530 4630 6140 7712 9433
0659 2513 3603 4631 6183 7779 9473
0694 2684 3658 4663 6205 7969 9504
0737 2688 3732 4987 6221 8098 9673
0909 2689 3773 5213 6541 8197 9680
0996 2728 4009 5254 6582 8273 9703
1229 2772 4132 5271 6585 8301 9996
1259 2807 4215 5307 6616 8304
1366 2943 4266 5321 6667 8469
1503 2947 4333 5351 6692 8513
1930 2952 4349 5434 6718 8518
1983 3101 4356 5512 6778 8524

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 315158
2nd Prize Rs.7000/- 10285
3rd Prize Rs.3500/-
00632 05804 06455 10593 11886
28968 42494 60654 62327 86300
4th Prize Rs.200/-
1367 3230 3698 4386 4845 4846 4984
8460 9552 9576
5th Prize Rs.100/-
0422 2781 3069 3929 4003 4364 5315
6753 8246 9017
6th Prize Rs.50/-
0102 1634 2890 3638 5424 7037 8972
0181 1698 2897 3647 5541 7129 9106
0274 1762 2904 3825 5628 7247 9189
0384 1797 3033 3862 5720 7511 9245
0813 2068 3049 4131 5877 7889 9359
0851 2077 3086 4393 5878 7928 9493
0880 2091 3113 4409 5918 7999 9506
0995 2136 3187 4461 5973 8003 9711
1241 2184 3208 4539 6068 8147 9858
1305 2220 3250 4684 6098 8354 9961
1313 2341 3349 4736 6284 8455
1460 2445 3435 4999 6720 8597
1521 2532 3482 5029 6876 8600
1533 2590 3488 5248 6972 8705
1633 2680 3608 5345 6978 8853

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 925565
2nd Prize Rs.7000/- 57110
3rd Prize Rs.3500/-
17460 26793 47854 50537 67091
73624 92512 95896 96661 98036
4th Prize Rs.200/-
0707 2342 4064 5318 5463 6897 7243
8729 8919 9326
5th Prize Rs.100/-
0164 0533 2412 2425 2684 3384 4119
4169 6139 6152
6th Prize Rs.50/-
0368 1525 2730 4416 5655 7139 8726
0393 1631 3018 4446 5669 7141 9243
0434 1697 3040 4450 5747 7169 9369
0568 1770 3059 4567 5844 7329 9379
0759 1810 3116 4580 6074 7623 9393
0778 1861 3148 4620 6318 7630 9450
0891 2147 3455 4911 6340 7747 9453
0933 2252 3504 4957 6368 7801 9719
0962 2283 3757 4993 6431 7973 9832
1011 2479 3829 5043 6525 8040 9975
1021 2496 3931 5206 6595 8353
1259 2547 3950 5325 6610 8358
1277 2550 4015 5528 6790 8365
1428 2554 4317 5587 6844 8429
1500 2638 4362 5634 6859 8609

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 965627
2nd Prize Rs.7000/- 53449
3rd Prize Rs.3500/-
07753 26395 56977 79776 80208
82124 84432 89100 91592 93259
4th Prize Rs.200/-
0252 1352 1996 2733 5093 6141 6455
6854 8778 9635
5th Prize Rs.100/-
3364 3410 3581 4089 6553 7024 7129
7197 7634 9976
6th Prize Rs.50/-
0134 1770 2997 4448 6108 7834 8940
0355 1819 3022 4715 6314 7854 8957
0460 1841 3030 4785 6318 7972 9022
0463 1867 3094 4889 6790 8160 9124
0481 1873 3218 5010 6892 8176 9165
0770 2116 3657 5263 7025 8353 9188
0805 2143 3664 5301 7062 8369 9304
0991 2202 3701 5339 7154 8460 9851
1013 2351 3846 5427 7266 8468 9894
1100 2385 4055 5651 7349 8595 9998
1114 2507 4288 5733 7371 8636
1234 2547 4303 5774 7398 8675
1257 2630 4327 6018 7464 8696
1313 2831 4399 6106 7683 8704
1737 2922 4446 6107 7710 8823

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 449112
2nd Prize Rs.7000/- 62606
3rd Prize Rs.3500/-
16481 27440 27691 38352 49600
62346 62925 73831 84461 95404
4th Prize Rs.200/-
0381 1465 1546 2797 4106 4748 7214
7405 8769 9178
5th Prize Rs.100/-
0857 1662 2547 3583 3662 4095 4692
5008 7224 8212
6th Prize Rs.50/-
0100 1945 4030 5300 6529 7579 9022
0344 2161 4080 5325 6553 7646 9148
0425 2206 4186 5422 6655 7766 9376
0664 2336 4321 5569 6680 7814 9513
0799 2698 4388 5683 6711 7891 9604
0892 2701 4395 5784 6780 8008 9608
0943 2737 4407 5803 6846 8071 9642
1310 2853 4511 5987 6994 8205 9784
1363 3302 4513 5992 7018 8397 9922
1444 3480 4537 5995 7185 8620 9968
1488 3648 4653 5998 7286 8659
1556 3652 4682 6207 7374 8684
1675 3653 4864 6316 7392 8702
1760 3833 4908 6329 7396 8704
1919 3838 5108 6370 7519 8849

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 237956
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
15419 26470 37436 48455 59425
61408 72781 83998 94477 94711
4th Prize Rs.200/-
0177 3164 4364 4530 4673 5298 6611
7131 8691 9771
5th Prize Rs.100/-
0924 1020 1167 4718 5027 5511 6050
6521 8474 9981
6th Prize Rs.50/-
0047 1276 3257 4034 5241 6562 8901
0082 1395 3264 4039 5249 6590 8917
0107 1453 3372 4200 5325 6655 8954
0285 1483 3387 4275 5378 6686 8993
0306 1497 3420 4330 5383 7039 9200
0435 1729 3525 4411 5423 7094 9251
0474 1859 3610 4492 5459 7440 9595
0490 2199 3687 4499 5671 8018 9653
0662 2269 3789 4536 5703 8161 9782
0668 2792 3809 4609 5976 8162 9993
0688 2891 3848 4666 6111 8245
0876 3017 3945 4771 6161 8321
0923 3087 3992 4950 6345 8359
0958 3145 3999 5170 6402 8378
1037 3218 4009 5204 6533 8668

## రామగుండం ఎరువుల యూనిట్‌కు నీటి ముప్పు!

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రధానమైన రామగుండం ఎరువుల కర్మాగారానికి నీటి ముప్పు పొంచి ఉంది. మేడిగడ్డ సాగు నీటి ప్రాజెక్టు ప్రభావం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీపై పడే అవకాశం ఉందనే ఆందోళన అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఎరువుల కార్మాగారానికి ప్రస్తుతం మేడిగడ్డ ప్రాజెక్టు ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే మరో రెండు నెలల్లో రామగుండం ఎరువుల కర్మాగారాని మేడిగడ్డ ప్రాజెక్టు నుండి సరఫరా అయ్యే నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని సమాచారం. ఇందుకు తగినట్లుగా మే నెల నుండి నీటి వినియోగానికి సంబంధించి ప్రత్యమ్నాయ ఏర్పాటున చేసుకోవాలని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ అధికారులకు సాగు నీటి శాఖ లేఖ రాసినట్లు తెలియవచ్చింది. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి ఏటా 0.55 టిఎంసిల నీరు రామగుండం ఎరువుల కర్మాగారానికి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. మేడిగడ్డ ప్రాజెక్టు నుండి ఎత్తిపోతలు నిలిచిపోవడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ తగ్గిపోతోంది. దీంతో ఇప్పటికే రామగుండం ఎరువుల కర్మాగారంలో బాయిలర్ ట్యూబల్ లీకేజీలతో యూరియా ఉత్పత్తికి అవరోధాలు వచ్చి పడుతున్నాయి. తాజాగా నీటి సరఫరా కొరత ఏర్పడినట్లయితే దాదాపు 3 లక్షల టన్నుల ఊరియా ఉత్పత్తికి అవరోధం ఏర్పడే ప్రమాదం ఉందని ఫ్యాక్టరీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

## ఇక వ్యవసాయ సంస్థల పదవులకు గుడ్‌బై

### ఎండిలు, జిఎంలను మార్చే పనిలో రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా పాలనాపరమైన వాటిల్లో మార్పులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నామినేట్ చేసిన పాలకవర్గాలను రద్దు చేసి వాటికి కొత్తగా నియామకాలను చేపడుతోంది. తాజాగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేషన్లకు ప్రస్తుతం ఉన్న మేనేజింగ్ డైరక్టర్లను తొలగించేందుకు కసరత్తు జరుగుతోంది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్ల జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ పావులు కదుపుతోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, , హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఏఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే కేసీఆర్ హయంలో మాత్రం ఐఏఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. ఈ విధంగానే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులను నియమించింది. అలాగే మార్క్‌ఫెడ్‌కు ఎండీగా సత్యనారాయణరెడ్డిని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా వీరిని మార్చాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి సమాచారాన్ని సేకరిస్తోంది. గత ప్రభుత్వంతో వీరికి ఉన్న సత్ సంబంధాలు తదితర వివరాలపై ఆరా తీస్తోంది. కొన్ని కార్పొరేషన్లలో ఎండీలు, చైర్మన్లు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వీరిలో కొందరికి స్థాన చలనం తప్పదని అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది.

## జాతీయ రాజకీయాల్లో తగ్గుతున్న 'తెలుగు'





ఆదివారం మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డిలో తమిళనాడు మాజీ గవర్నర్ పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కార్యక్రమానికి హాజరైన వారిని చిత్రంలో చూడవచ్చు.

### కేంద్ర కేబినెట్‌లో తెలుగువాళ్లు తక్కువ

### ఢిల్లీకి వెళ్తే ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లో తెలియడం లేదు

### జాతీయస్థాయిలో మనం రెండోస్థానంలో ఉండాలి

### 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోందన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్‌టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డీలో ఆదివారంనాడు తమిళినాడు మాజీ గవర్నర్, మాజీ డిజిపి పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోందని, ఇది అందరం నిశితంగా గమనించాల్సిన అంశం అని పేర్కొన్నారు. నాడు నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారని, ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్తే... ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరిస్థితి, మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడం లేదన్నారు. రాను రాను... ఇది మన గుర్తింపు, గౌరవానికి సంబంధించిన అంశంగా మారుతుందేమో, ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో... పార్ట్‌టైమ్ పాలిటిక్స్, ఫుల్‌టైమ్ బిజినెస్ చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదన్నారు. గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినప్పుడు తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారన్నారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదన్నారు. తమ ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుందని చెప్పారు. రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ రోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తింపునకు, దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు, ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనం కాదన్నారు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి ప్రయాణించాల్సిన అవసరముంది అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమీలో తెలుగువారి పాత్ర ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి అని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువవారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు. దేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంద మాట్లాడే భాష తెలుగు, జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలన్నారు. అధికారిక నిర్ణయాల్లో మనం భాగస్వాములుగా ఉండాలి. గతంలో రాష్ట్రపతి పదవి ఉత్తర భారత దేశానికి వస్తే... ప్రధానమంత్రి పదవి దక్షిణాదికి ఉండేదన్నారు. ఎప్పుడూ సమతూకం పాటించేవారని గుర్తు చేశారు. కీలకమైన మొదటి ఐదు శాఖల్లో మూడింటికి కచ్చితంగా దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించేవారని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు. దీనికి కారణం, పరిష్కారాలపై అనుభవజ్ఞులు ఆలోచన చేయాలల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 76 సంవత్సరాలలో అన్నింటిపై అవగాహన పొందిన పెద్దలందరినీ ఇక్కడ కలుసుకోవడం గొప్ప అనుభూతి అని పేర్కొన్నారు. అభివృద్ధిని ప్రజల చెంతకు చేరవేయడానికి మేం మా వంతు కృషి చేస్తామని, ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. పుస్తకావిష్కరణ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి పీవీ రంగయ్యనాయుడు, డిజిపి రవి గుప్తాతో పాటు పలువురు పోలీస్ అధికారులు, మాజీ డిజిపిలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## 11,062 పోస్టులకు నేటి నుంచి డిఎస్‌సి దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 3 తుది గడువు

### గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర సర్కార్ గత నెల 29న జారీ చేసిన మెగా డీఎస్‌సీకి దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తారు. ఇప్పటికే గత డీఎస్‌సీలో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని అధికారులు నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. మెగాడీఎస్‌సీ పేరుతో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత గురువారం జారీ చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ జారీ చేసిన 5089 ఉపాధ్యాయ పోస్టుల డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసి.. గురువారం కొత్తగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేశారు. గతంలో 5089 ఉపాధ్యాయ పోస్టులకు గత ఏడాది సెప్టెంబర్ 6న నోటిఫికేషన్ నంబర్ 20/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/ డీఎస్‌సీ /2023ని జారీ చేసింది. అదనంగా ఆర్థిక శాఖ అనుమతిం చిన పోస్టులను కలిపి 11,062 ఉపాధ్యాయ పోస్టులకు కొత్తగా గురువారం (ఫిబ్రవరి 29) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/డీఎస్‌సీ/2024ని జారీ చేసింది. ఇందుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 2 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అనుమతి ఇచ్చారు. గత డీఎస్‌సీకి దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

**46 యేళ్ల వరకు వయోపరిమితి..**

జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాల వయస్సు వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇడబ్ల్యుఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్‌కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును ఇచ్చారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతి పేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉం టుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 11,062 పోస్టుల్లో స్కూల్‌అసిస్టెంట్ 2,629 పోస్టులు ఉండగా.. 6,508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ్‌పండిట్ పోస్టులు 727, (పిఇటి) 182 పోస్టులు ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220 ఉండగా.. ఎస్‌టీజీ పోస్టులు 796 ఉన్నాయి. మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

**మెగా డిఎస్సీ వేసినందుకు సిఎంకు అభినందనలు..**

రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సీని జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నేతలు ఆదివారం సిఎం నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని కోరారు. అలాగే పాఠశాలల్లో స్కావెంజర్స్‌ను ఏర్పాటు చేయాలని, 317 జీవో ద్వారా వేసిన కమిటీ త్వరగా చర్యలు చేపట్టాలని మూడు డిఎలు, నూతన పిఆర్‌సి కమిటీని సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తపస్ నేతలు సిఎంను కోరారు.

## కిసాన్ సమ్మాన్‌లో పెరిగిన రైతులు

### కొత్తగా 90 లక్షల మంది చేరిక

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో కొత్తగా మరో 90 లక్షల మంది లబ్దిదారులు చేరారు. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో 90 లక్షల మంది లబ్దిదారులు కొత్తగా పీఎం కిసాన్ పథకంలో చేరారని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గత ఏడాది నవంబరు 15వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్రం ప్రారంభించింది. ఇందులో భాగంగానే 2.60 లక్షల గ్రామ పంచాయితీల పరిధిలో 90 లక్షల మంది రైతులు చేరారని వెల్లడించింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని 2019 ఫ్రిబవరి 2వ తేదీన కేంద్రం అమల్లోకి తీసుకొచ్చింది. ఏటా అర్హులైన ఒక్కో రైతుకు 6 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ విడత నిధులను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మొత్తంగా 11 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నగదును జమ చేశారు. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 3 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## స్కూళ్లలో మాదకద్రవ్యాల నిరోధానికి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు



డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్‌కు సంబంధించి రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేస్తున్న విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సహా టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

### కమిటీల ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తే యాజమాన్యాలపై చర్యలు

### విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** దేశంలో నేడు మాదకద్రవ్యాల అంశం అతి పెద్ద సమస్యగా మారిందని, విద్యార్థులను కూడా ఈ మహమ్మారి బలి తీసుకుంటుం డడం ఆందోళన కలిగించే అంశమని తెలంగాణ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. విద్యార్థులను మాదకద్రవ్యాలకు దూరంగా వుంచేందుకుగానూ అన్ని పాఠశాలల్లో డగ్స్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో ఏదైనా పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తా మని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్‌లో ఆదివారం జరిగిన డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ అనే అ వ గాహన సదస్సులో ఆయన బుర్రా వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. నగర వ్యాప్తంగా పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను డ్రగ్స్‌కు దూరంగా వుంచేందుకు సంబంధించి పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న డ్రగ్స్ కమిటీలకు సంబంధించిన వి ధి విధానాలను త్వరలో ఖరారు చేస్తామని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా వుండాలంటే వారికి చిన్నతనం నుంచే ఈ విషయంలో అవగాహన కల్పించాల ని, ఈ విషయంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా వుండాలని ఆయన కోరారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సర్కారు స ం కల్పం నెరవేరాలంటే అన్ని వర్గాల వారు చేయూతనందించాలని ఆయన కోరారు. డ్రగ్స్ భరతం పట్టేందుకు పోలీసు శాఖతో పాటు టి.నాబ్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. పాఠశాలల్లో డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూ డాలని ఆయన కోరారు.

ఈ విషయంలో విద్యా శాఖ తరపున త్వరలోనే కా ర్యాచరణను ప్రకటిస్తామని, దీనిపై ఏ పాఠశాల అయినా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ సందీప్ శాండిల్యా మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత తల్లిద ండ్రులపై ఎక్కువగా వుందని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు అన్ని వర్గాలకు ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. దీని బారి నుంచి అన్ని వర్గాల వారు దూ రంగా వుండాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. చిన్న పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఒత్తిడి తేవద్దని, వారిని ఒంటరితనానికి గురిచేయవద్దని ఆయన కోరారు. ఒత్తిడి వల్ల అనేక మంది విద్యార్థులు మాద కద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, ఇదే సమయంలో ఒంటరితనం అను భవించే వారు కూడా డ్ర గ్స్‌కు అలవాటుపడుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా చూసే బాధ్యత తల్లి దండ్రులతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పే టీచర్లపైనా వుందని సందీప్ శాండిల్యా తెలిపారు. మొదట సరదాగా మొదలయ్యే మాదకద్రవ్యాల అలవాటు ఆ తరువాత వ్యసనంగా మారి విద్యార్థుల జీవితాలను బలిగొంటోందని ఆయన ఆవేదన చెందారు.

సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాటశాలలో డ్రగ్స్ విక్రయాలు ఆందోళన కలిగించే అంశమని అన్నారు. డ్రగ్స్ స్మగ్లర్లు అనేక రూపా ల్లో మాదకద్రవ్యాలను విద్యార్థులకు చేరవేస్తూ వాటిద్వారా వచ్చే డబ్బులను ఉగ్రవాద కార్యకలాపాలకు వాడుతున్నారని ఆయన తెలిపారు. పాఠశాలలో డ్రగ్స్ మహమ్మారిని శాశ్వతంగా తరిమేసేందుకు డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఇవి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఆయన కోరారు. ఈ విషయంలో పోలీసు శాఖ సహకారం నిరంతరం వుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

అంతకుముందు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతో పాటు పోలీసు ఉన్నతాధికారులు డ్రగ్ ఫ్రీ హైదరాబాద్‌కు సంబంధించిన పుస్తకాన్ని విడుదల చేశారు.

## నేడు ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్ జారీ

### 6వ తేదీ నుంచి మే 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్‌న నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. ఇందకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 6 నుంచి స్వీకరించనున్నారు.

మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 06 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## 6న కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రాక: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** ఈనెల 6న కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రానున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నిపుణుల కమిటీ రాకను స్వాగతిస్తున్నామని, అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజ్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పరిశీలించి నీటిని ఖాళీ చేయాలని సూచించిందని. అనంతరం సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లను పరిశీలించిన ఎన్‌డిఎస్‌ఏ మేడిగడ్డలో ఉన్న సమస్యలు ఇక్కడా కూడా ఉన్నాయని ఈ రెండు బ్యారేజీలలో కూడా నీటిని ఖాళీ చేయాలని సూచించిందన్నారు. అథారిటీ సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఖాళీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ సూచనలను మాత్రమే పాటిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## 7న కరీంనగర్‌లో సిఎం రేవంత్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 7న సిరిసిల్ల, వేములవాడలో పర్యటించనున్నారు. సిరిసిల్లలో నూతన ఎస్పీ భవన్‌ను ప్రారంభించనున్నారు. దీంతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు భూమిపూజ చేయనున్నారు. వేములవాడ రాజన్ననను దర్శించుకోనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం గుడిచెరువు మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన తెల్లం వెంకట్రావు, గుండు సుధారాని, బంగారు శ్రుతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** గులాబీ నేతలు వరుసగా కాంగ్రెస్‌లో చేరేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. ఆదివారం ఉదయం భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వెంట ఉండగా సిఎం ంరేవంత్‌రెడ్డిని కుటుంబ సమేతంగా తెల్లం వెంకట్రావు కలిశారు. మర్యాదపూర్వకంగానే సిఎంను కలిసినట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యే చెఎప్పారు. అయిన త్వరలోనే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవుతారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన కుటుంబసభ్యులతో పాటు సిఎంను కలిశారని అంటున్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి పొంగులేటి వెంట ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో బిఆర్ఎస్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కలిశారు. అంతకు ముందు బిజెపి నాయకురాలు బంగారు శృతి సిఎం రేవంత్‌ను కలిశారు. ఆమె బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం.

## పిఎసిఎస్ అధ్యక్షుని తొలగింపు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** నిధుల దుర్వినియోగం అభియోగంపై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుని తొలగిస్తూ సహకార శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) అధ్యక్షుడు సిహెచ్ డి రెడ్డిని ఆ పదవి నుండి తొలగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకున్నట్లు సహకార శాఖ అధికారి స్పష్టం చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని బిజెపీ సినియర్ నేత, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవశైలిలో ఆధ్యాత్మికతో ఉండటం అలవాటు చేసుకోవాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంతో మానసిక ప్రశాంతత ఉండటం లేదన్నారు. మానసిక ప్రశాంతత అలసరం అన్నారు. ఇది దైవ చింతనలతోనే లభిస్తుందన్నారు. చేసే పనిమీద ఏకాగ్రత ఉండాలన్నారు. మానసిక ప్రశాంతత ఉండాలన్నారు. అందుకే ఈ కాలంలో అందరికి దైనం మీద నమ్మకం పెరిగిందన్నారు.

వార్త

విద్యను మించిన శక్తివంతమైనదేదీ లేదు,
అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కీ

# 'అణు' బూచిని చూపిస్తున్న పుతిన్

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి మూడో సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నా రష్యా యుద్ధకాండ ఎక్కడా తగ్గడంలేదు. నాటో ప్రమేయం ఉన్నంతవరకూ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందన్న పుతిన్ హెచ్చరికలను పాశ్చాత్యదేశాలు సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా పుతిన్ అణుయుద్ధం హెచ్చరికలు కూడా చేస్తుండటంతో ప్రపంచ దేశాలు ఇలాంటి పరిణామాలను తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. నాటోప్రమేయాన్ని సుతరాము ఇష్టపడని పుతిన్ ఇలాంటి పరిగణామాలు అణుయుద్ధానికి దారితీయవచ్చని, నాగరికతలు అంతమైపోవచ్చుని ఆ పరిస్థితిని మీరు తీసుకురావద్దని చేస్తున్న పుతిన్ హెచ్చరికలు అటు అమెరికా, ఇటు ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలను కూడా కలవరపెడుతున్నాయి. వీటికంతటికి ప్రధానకారణం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఉక్రెయిన్‌కు యుద్ధసాయంగా నాటో ఆయుధ సరఫరా కూడా చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని చేసిన హెచ్చరికలేనని అందరూ భావిస్తున్నారు. మరోవైపు ఉక్రెయిన్‌లో కూడా అమెరికా పంపించే సాయం నిలిచిపోవడంతో ఉక్రెయిన్ సతమతం అవుతోంది. 60 బిలియన్ డాలర్ల సైనిక ఆయుధసాయం బిల్లు అమెరికా చట్టసభల్లో ఆమోదం పొందకుండా నిలిచిపోవడంతో ఉక్రెయిన్‌కు సైనిక పటిమ తగ్గుతుండటం ఆపై రష్యా సేనలు కూడా దూసుకువస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకోవడంతో ఉక్రెయిన్ ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఈక్రమంలో పుతిన్ చేసిన అణుయుద్ధం హెచ్చరికలు ప్రపంచదేశాలనుమరింత ఆందోళనలోకి నెట్టివేసాయి. రష్యాసైన్యానికి ఇప్పటికే భారీ కంటెయినర్లలో ఉత్తరకొరియా నుంచి క్షిపణులు వార్‌హెడ్‌ల వంటి అత్యాధునిక ఆయుధాలు చేరుతున్నాయని దక్షిణకొరియా ఇప్పటికే ప్రకటించింది. వాస్తవానికి నాటో స్థావరాలు యూరోపియన్ దేశాల్లో మరింత విస్తరిస్తున్నాయి. ఇప్పుడు తూర్పువైపునకు విస్తరణ ప్రణాళికలు చేపడుతున్న నాటోకు రష్యానుంచి యుద్ధభయం ఉన్న చిన్నదేశాలు అన్నీ వచ్చి చేరుతున్నాయి. నాటో సభ్యత్వం తీసుకుంటే ఆదేశానికి కొంతవరకు అయిన భరోసా ఏర్పడుతుందన్న ధీమా ఉండటంవల్లనే చిన్నచిన్న దేశాలు నాటోసభ్యత్వం తీసుకుంటున్నాయి. ఇప్పుడు పుతిన్‌కు అదే నచ్చని విధంగాఉంది. నాటోలో చేరేందుకు ఉక్రెయిన్ దరఖాస్తు చేయడం, ఒకప్పటి రష్యాలోని అంతర్భాగంగా ఉన్న ఉక్రెయిన్ ఎప్పటికీ తమదేనని పుతిన్ చేస్తున్న వాదనలే ప్రపంచదేశాలు మరీముఖ్యంగా అగ్రరాజ్యాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్లనే నాటో సైనిక సాయం అనివార్యం అవుతుందని పేర్కొంటున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ అయితే మరో అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు నాటో దళాలను పంపే అవకాశాలు అన్నింటినీ పరిశీలిస్తామని ప్రకటించారు. అయితే అమెరికా, యుకె, జర్మనీ వంటి దేశాలు ఈ వ్యాఖ్యలను ఖండించాయి. ఉక్రెయిన్‌కు ప్రస్తుతం ఆయుధాల కొరత పట్టిపీడిస్తోంది. ఇప్పటివరకూ 31వేల మందికి పైగ సైనికులు మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయుధ సరఫరాను పెంచాలని పాశ్చాత్య దేశాలను కోరుతున్న జెలెన్‌స్కీకి నాటోనుంచి అంతంత మాత్రంగానే సరఫరా అందుతున్న సంగతి కూడా పాశ్చాత్యదేశాలకు తెలియందికాదు. అందువల్లనే ఫ్రాన్స్ అధ్యక్షుడు నర్మగర్భంగా అన్ని అవకాశాలు పరిశీలిస్తామని సంకేతాలిచ్చారు. యుద్ధతంత్రంలో ఆరితేరిన నిపుణుడు అయిన పుతిన్ వెంటనే పసిగట్టి అలా అయితే అణుయుద్ధప్రమాదాలు పొంచి ఉంటాయని, ఆ వాతావరణాన్ని నాటో కూటమి స్వయంగా కల్పిస్తోందని వెల్లడించారు. ఒకవేళ నాటో సైనికదళాలు అంటూ వస్తే ఇక రష్యా, నాటో కూటమి మధ్య ప్రత్యక్ష యుద్ధంగానే మారుతుందన్న పుతిన్ వ్యాఖ్యలు ప్రపంచానికి మరోసారి అణుముప్పును తెచ్చిపెడుతున్నాయన్న హెచ్చరికలు అందిస్తోంది. ఫ్రాన్స్‌నాటో ప్రకటన వచ్చిన తర్వాత చేసిన పుతిన్ తొలి వార్షికప్రసంగం రెండుగంటలకుపైగా కొనసాగింది. తన ప్రసంగంలో సింహభాగంనాటో ప్రకటనలకే కేటాయించారు. అంతేకాకుండా ఈనెల్లోనే మూడురోజులపాటు జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును పరిరక్షించుకునేందుకు సైతం ఈప్రసంగం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజ్యాంగ సవరణలద్వారా సుదీర్ఘకాలం పుతిన్‌అధ్యక్షపదవిలో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే 2036వరకూ అధ్య క్షుడుగా కొనసాగే వెసులుబాటు కూడా పుతిన్ చేసుకున్నారు. జోసెఫ్ స్టాలిన్ తర్వాత రష్యాను అత్యధిక కాలం పాలించిన నేతల్లో పుతిన్ రెండోనాయకుడిగా ఇప్పటికే రికార్డులకెక్కారు. పదవీ కాంక్ష, సామ్రాజ్య విస్తరణల్లో చైనాకు తీసిపోని పుతిన్ ఎన్నికలకోసం అణువణువూ ధారపోస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క నాటోసైనిక సాయం కట్టడి చేసేందుకు కూడా ఇప్పుడు ఈఅణుముప్పు వాదనను తెరపైకి తెచ్చారు. ఒపక్క ఇతర అగ్రరాజ్యాలు ఫ్రాన్స్ ప్రకటనను పట్టించుకోకపోయినా పుతిన్‌మాత్రం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఉక్రెయిన్‌లో ఆయుధ కొరత పరిస్థితులుపుతిన్‌కు స్పష్టంగా తెలుసు. నాటోసాయం నిరాఘాటంగా కొనసాగించాలన్న నిర్ణయానికివస్తే పుతిన్ అణ్వాయుధ ప్రయోగానికి కూడా వెనుకాడబోనని ఈ ప్రసంగం ద్వారాస్పష్టం చేసినట్లయింది. ఇలాంటి విపత్కర పరిస్థితులనుంచి ప్రపంచాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతకూడా ఇప్పుడు ప్రధానదేశాలదే. అగ్రరాజ్యాలు, పెద్దన్నపాత్రలో ఉన్నదేశాలు పుతిన్‌హెచ్చరికలపై స్పందన ఎలా ఉంటుందనేది కాలమే చెప్పాలి.

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

యుద్ధానికి సన్నద్ధులుగా ఉండటమే శాంతిని కాపాడగల ఉత్తమ మార్గం.



జార్జి వాషింగ్టన్

# ప్రజావాక్కు



## అధికార వ్యామోహం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలనే దృఢసంకల్పంతో పోరాటాలుచేశారు. చివరికి తాను అనుకున్నది సాధించారు. గాంధీలానే ఎంతో మంది సంఘసంస్కర్తలు, సమాజసేవకులు, సేవాగుణం గలవారు జాతి శ్రేయస్సుకోసం, పదిమందికి మంచి జరగాలనే సంకల్పంతో పనిచేసి విజయం సాధించారు. నిస్వార్థంగా పనిచేసినందువల్లనే వారు గతించి దశాబ్దాలు గడుస్తున్నా ప్రజలు వారిని గుర్తుపెట్టుకొని ఇప్పటికీ స్మరిస్తున్నారు. అయితే ఈ మధ్య కొందరు రాజకీయ నాయకులుఒక వ్యక్తికోసం అధికారంకోసం పనిచేస్తూ సంకల్పం అనేపదాన్ని ఉపయోగిస్తున్నారు. ఇదిచాలా తప్పు. సంకల్పంఅనే పదంపవిత్రమైనది. దానికిభంగం కలిగించరాదు.

-మిథునం,హైదరాబాద్

## జాగ్రత్తలు తీసుకోవాలి

కాసేపు విసిగించకుండా ఉంటారని కొంతమంది పిల్లల చేతికి ఫోన్‌ఇస్తున్నారు. సాంకేతికత అబ్బుతుందని, చదువు, పరిజ్ఞానంపెంచుకుంటారని పిల్లలు ఎంతసేపు ఫోన్ చూస్తున్నా మరి కొంతమంది ఏంపట్టించుకోకుండా ఊరుకుంటున్నారు. అతి ఏదైనా ప్రమాదమే అని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల చేతికి ఫోన్ ఇస్తే వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంది. చెడుప్రభావం కలిగిస్తుంది. కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు వస్తాయి. చుట్టూ ఉన్న వాళ్లతో గడపటానికి ఇష్టపడకుండా తయారవుతారు. ఆ సాంకేతికత ఒత్తిడి వల్ల ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలు కలుగుతాయి. సాంకేతికత నేర్చుకోవటం మంచిదే అయినా దానికి బానిస మాత్రం కాకూడదు. పిల్లలు ఏం చూస్తున్నారో గమనించాలి. అవసరమైన మేరకే వాడేలా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు,రాజులుపరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిననగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలున్నాయి. కొన్ని పేరుమోసిన దేవాలయాలు ఉన్నాయి. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి.

-ఎస్.రవిశంకర్, హైదరాబాద్

## గతమెంతో ఘనం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నోవిజయాలు సాధించాయి. ప్రజలకు ఎనలేని సేవలు అందించాయి. విజయాలతోపాటు ఈ పార్టీలు లెక్కలేనన్ని పరాజయాలను మూటగట్టుకున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు అధికారానికి దూరమై అజ్ఞాతవాసం గడిపాయి. అయితే దశాబ్దకాలం తరువాత తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. అదృష్టం ఉంటే కేంద్రంలోను అధికారంలోకి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ కూడా పుంజుకున్నట్టు అనిపిస్తోంది. 2024 శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీ గెలిచి అధికార పీఠాన్ని అధిష్ఠించే సూచనలు కనిపిస్తున్నాయి. మరి ఈ పార్టీలకు కాలంకలిసివస్తుందా? పూర్వవైభవం సాధిస్తుందా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సామాన్యులకు అందని రైల్వే సేవలు

వేల కోట్ల రూపాయలతో వందల రైల్వేస్టేషన్లు ఆధునీకరించి ప్రయాణీకులకు అద్వితీయ సేవలందించేందుకు పూనుకున్నట్లు రైల్వేశాఖ తెలియచేస్తుంది. ఇప్పటికే పలుస్టేషన్లు మూసివేశారు. మధ్యతరగతి ప్రయాణికులు పయనించే పలు ప్యాసింజర్ రైళ్లురద్దు చేశారు. ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలు కేవలం రెండు, లేదా మూడు మాత్రమే ఉండటంతో సుదూర ప్రాంతాలకు నిలబడి, వ్రేలాడుతూ ఉన్నారు. గంటల కొద్దీ ప్రయాణించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇలా అన్ని రకాలుగా ప్రయాణికులను దూరం చేస్తూ రైల్వేస్టేషన్లు ఆధునీకరించడం ఎవరికొరకు? సామాన్యులకు ఆమడదూరంలో ఉన్నాయనేదది వాస్తవం. పాసింజర్ రైళ్ల జనరల్ బోగీలు పెంపు, వృద్ధులకు రాయితీ పునరుద్ధరణ తదితర సేవలు పెంచితే ప్రయాణీకులు ఆకర్షితులవుతారు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## రైతుల డిమాండ్లు తీర్చాలి

ఢిల్లీలో రైతులు చేస్తున్నది న్యాయమైన పోరాటం. వాళ్లేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన 23 పంటలకు పెట్టుబడి కూలీల ఖర్చులు, కుటుంబ సభ్యుల కష్టం కూడా కలిపి దానికి యాభై శాతం పెంచి ఇవ్వాలి అంతే కాని రైతులను కాల్చి చంపడం ఏమిటి? దానితోపాటు రైతులు, వ్యాపారులకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా చూడాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భాషాభివృద్ధిపై ఇకనైనా శ్రద్ధ వహించాలి

**మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినేఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికికాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది.**



డా. గంటా జలంధర్‌రెడ్డి

తెలుగు భాషాభివృద్ధి కోసం, అధికార భాషగా చేయడం కోసంఅధికార భాషా సంఘం కృషి చేస్తుందని ఎవరైనా ఆశిస్తారు. అది అత్యాశ కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భాషాభివృద్ధి కోసం మరింత కృషి సాగుతుందని తెలంగాణ వాదులు, భాషాభిమానులు ఎంతగానో ఆశపడ్డారు. కానీ వారికి గత తొమ్మిదేళ్లలో నిరాశే మిగిలింది. తెలంగాణలో భాషాభివృద్ధికి కృషి సాగుతుందని, ఆ ప్రభావం తమ మీద కూడా ఉంటుందని ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు భాషాభిమానులు ఎంతో మంది సంతోషించారు. కానీ వారి సంతోషం ఎంతోకాలం నిలువలేదు. తెలంగాణ ఏర్పడటం వల్ల భాషకు వచ్చిన లోటేమి లేదని ఇంతకాలం ఉమ్మడి రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో సాగుతుందని తాము ఆశ పడుతున్నామని కొందరు ఆంధ్ర మిత్రులు అన్నారు. ఎపిలోని తెలుగు భాషాభిమానులు కూడా తెలంగాణపై ఇంతగా ఆశలు పెట్టుకోవడానికి కారణం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగిందనేది ప్రపంచం అంతటికీ తెలిసిందే. తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా అనేక ఉద్యమాలు అంతర్లీనంగా సాగాయి. అందులో ప్రధానమైనది భాషా సంస్కృతీ పరిరక్షణ. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణ భావనలు రాష్ట్ర సాధన ఉద్యమానికి జవజీవాలను అందించాయి. ఈ క్రమంలోఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని చాలా మంది భావించారు. తెలంగాణ భాషాభివృద్ధికి తీసుకునే చర్యల వల్ల అంతిమంగా తెలుగు భాషాభివృద్ధికే దోహదపడుతుందని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు సోదర భావనతో ఆలోచించారు. అది తమ పాలకులకు కూడా ప్రేరణ కలిగిస్తుందని అనుకున్నారు. తెలంగాణ వాడుక భాషలో ఉండే వైవిధ్యాన్ని తాము గౌరవిస్తున్నామనీ, వారు తమ భాషాభిమానాన్ని చాటుకోవడంలో తప్పులేదని భావించారు. రాష్ట్రాలుగా విడిపోదాం, ప్రజలుగా కలిసి ఉందాం అని నినదించిన వారి మనోగతమిది. ఎవరం ఎవరికి వ్యతిరేకం కాదని, తెలంగాణ వారి భాషాభిమానాన్ని తాము గౌరవిస్తున్నామనిచాలా మంది మిత్రులు స్పష్టం చేశారు. తెలంగాణలో భాషా సంస్కృతులకు మంచికాలం వచ్చిందనే అభిప్రాయం బలంగా ఏర్పడింది. పక్క రాష్ట్రంలోనే తెలంగాణ రాష్ట్రంపట్ల ఇంతగా ఆశలు నెలకొంటే, ఇక తెలంగాణ సాహితీలోకం సంగతి చెప్పనవసరం లేదు. తెలంగాణ వారిలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం పట్ల ఎన్నో ఆకాంక్షలు నెలకొన్నాయి. తమ భాషా సంస్కృతుల పరిరక్షణ కోసం ఎంతో కృషి జరుగుతుందని వారు భావించారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, రచయితలు పోషించిన పాత్ర ప్రశంసనీయమైనది. ఉద్యమకాలంలో భారీఎత్తున సాహిత్య సృష్టి జరిగింది. కవులు, కళాకారులు ఎన్నో పుస్తకాలను, సిడిలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ పాట నలుదిశలా మారుమోగింది. తెలంగాణ భాషా వధూటి గజ్జెకట్టి నాట్యం చేసింది. ఇంతటి సాహితీ, సాంస్కృతిక ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్న నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత కొంతలో కొంతయినా భాషా సంస్కృతులకు మేలు చేస్తారని భాషాభిమానులు భావించారు. కానీ ఏమాత్రం భాషా సాహిత్యాలతో సంబంధంలేని వారిని చైర్‌పర్సన్ పదవిలో నియమించడం, కవులు, రచయితలను, సాహిత్యాభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యావంతులు, మేధావులలో ఈ విషయం చర్చనీయాంశం అయింది. ఈ అవమానాలను జీర్ణించుకోలేక పోయారు. ఉమ్మడి రాష్ట్రంలో సి. నారాయణరెడ్డి, పాకాల





యశోదారెడ్డి వంటి నిష్ణాతులు అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. కానీ టిఆర్ఎస్ పాలనలో ఆ పదవి ప్రతిష్ఠ దిగజారిపోయింది. ఇదొక అవమానకర దశగా చరిత్రలో మిగిలిపోయింది. తమది పక్కా రాజకీయ పార్టీ అని ప్రకటించిన కెసిఆర్, ఆ తరువాత కాలంలో పార్టీ పేరులోని తెలంగాణను కూడా గాలికి వదిలి బిఆర్ఎస్‌గా మార్చుకున్నారు. అది వారి ఇష్టం. కానీ ప్రభుత్వ నిర్ణయాల ద్వారా తెలంగాణలో భాషాభిమానం ఉన్నవారిని కలత పరచడం ఆమోదనీయం కాదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా సాగింది. లాబీయిస్టులు ఏది కోరుకుంటే అదే సాగింది. ఈ లాబీయింగ్ సంస్కృతి చివరికి భాషా సాహిత్య రంగాలను కూడా వదిలిపెట్టలేదు. కొందరు వ్యక్తులు ఈ రంగాలను తమ జాగీరుగా మార్చుకున్నారు. నాటి ముఖ్యమంత్రి కూడా ఈకొందరు భజనపరులకు భాషా సంస్కృతులకు గుత్తకు అప్పగించారు. దీంతో అనామకులను అందలం ఎక్కించడం మొదలైంది. కవులు, రచయితలు చూస్తుండగానే అనామకులు అధికార భాషా సంఘంలో చక్రం తిప్పడం మొదలైంది. సౌజన్య శీలుడు, సాహితీవేత్త అయిన నందిని సిధారెడ్డిని సాహిత్య అకాడమీ చైర్మన్‌గా నియమించినప్పుడు సాహితీవేత్తలు ఎంతో సంబురపడ్డారు. సిధారెడ్డి ఏనుగు నరసింహారెడ్డి గార్లు తమ పరిధిలో చేయగలిగినంత చేశారు. కానీ గత ప్రభుత్వంలో లాబీయిస్టుల పెత్తనం బలంగా ఉంది. ఈ విషయం గమనించినప్పటికీ సిధారెడ్డి వంటి ఉత్తములు మౌనంగా తమవంతు పని తమ పరిధిలో చేయగలిగినది చేసుకుంటూపోయారు. ఆ తరువాత రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు చేపట్టడంపట్ల విముఖత ప్రదర్శించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మనది అనుకునే పరిస్థితులు లేవని సాహితీవేత్తలకు, భాషాభిమానులకు అర్థమైంది. కొందరు సిఎంఓలో పనిచేసినవారు, బిఆర్ఎస్ అధిష్ఠానానికి దగ్గరగా ఉన్నవారు సాహితీవేత్తలుగా, కళాకారులుగా చెలామణి అవుతూనే, కోట్ల రూపాయలు పోగు చేసుకోవడం ఏ రాష్ట్రంలోనూ దేశ చరిత్రలో జరిగి ఉండదు. భాషాభివృద్ధి జరగక పోగా, అంతకుమించి అవినీతి విలయతాండవం ఆడింది. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలుపడానికి ఎక్కువ కాలం పట్టలేదు. ముఖ్యమంత్రి భాషాభిమాని అయితే, అధికార భాషా సంఘం అధ్యక్షపదవిని అనామకులకు కట్టబెట్టడం ఏమిటి అనే ప్రశ్న తలెత్తింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు తీవ్ర అవమానాలకు గురయ్యారు. లాబీయిస్టులను మంచి చేసుకున్నవారు మాత్రం లబ్ధిపొందారు. అంతా ఉభయతారకంగా సాగింది. సాహిత్యం, భాష పేరుతో సాగిన అక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మేధావులు గమనించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కడికక్కడ జాగీరులు అప్పగించే సంప్రదాయం స్థానంలో మళ్లీ ప్రజాస్వామ్యం పాలన మొదలైంది. ప్రజాభిప్రాయం గౌరవించాలనే భావన మొదలైంది. దీంతో సాహితీవేత్తలు, భాషాభిమానులలో మళ్లీ కొత్తఆశలు మొలకెత్తుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర ప్రభుత్వ లోగో మొదలుకొని ప్రతి అంశాన్ని సమీక్షించడం గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలో భాషాసాహిత్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం విస్తృతస్థాయి చర్చ జరుపుతుందని భావించవచ్చు. పలు అంశాలపై నిర్ణయాలు తీసుకునే ముందు భాషావేత్తలు, సాహితీవేత్తలతో చర్చలు జరపాలి. మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినే ఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికి కాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది. సాహిత్యం, భాషా సంఘాలలో అనర్హులను లాబీయిస్టులు చెప్పిన వారిని నియమించుకుంటే వారు కోట్లాది రూపాయలను పోగు చేసుకోవడంపైనే దృష్టిపెడతారు తప్ప భాషాభివృద్ధిపై కాదు. అందువల్ల మొదటగా అర్హులైన వారిని ఆయా పదవులలో నియమించాలి. ఆ తరువాత వారి సామర్థ్యంలో సాహిత్యాభివృద్ధికి, భాషాభివృద్ధికి ఏయే చర్యలు తీసుకోవాలనేది చర్చజరపాలి. కవులు, రచయితలు మనోభావాలను ప్రభుత్వం గౌరవిస్తే తరతరాలుగా ఆ గొప్పదనం నిలిచి ఉంటుంది. సాహిత్యం, భాషా పరిరక్షణ, అభివృద్ధి దిశగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

**(రచయిత: అధ్యక్షులు తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి)**

# నిబంధనోల్లంఘనలతో పెరుగుతున్న ప్రమాదాలు

**చిలగాని జనార్ధన్**

ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి గల కారణాలపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. దీనిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం స్పందించి విఐపిల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహిస్తామని ప్రకటించారు కూడా. మంత్రి నిర్ణయం మంచిదైనా కేవలం వీఐపీ డ్రైవర్లకే ఫిట్‌నెస్ ఉండాలా, మిగతా డ్రైవర్లకు పెద్దగా అక్కర్లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. సంవత్సరం క్రితం వరకే తెలంగాణలో కోటిన్నర వాహనాలున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20 లక్షల వరకు సొంత కార్లు, మరోలక్షన్నర వరకు క్యాబ్‌లు ఉన్నాయి. వీటి ద్వారా దూర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటూ ఉంటారు. వీరందరికీ దశల వారీగా ఫిట్‌నెస్ టెస్టులు పెట్టి నిర్ధారించాల్సి ఉంది. పెరుగుతున్న వాహనాలు, స్పీడ్ లిమిట్, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవేమీ రాష్ట్రంలో ఎక్కడా జరగడంలేదు. టీఎస్ ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నామ మాత్రంగా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ కొంత ఫలితాల్ని ఇస్తున్నాయి. ఆర్టీసీ డ్రైవర్లలో ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ, మిగతా ప్రైవేటు, ఇతర వాహన దారులు, డ్రైవర్లకు భద్రతా పరమైన అంశాలపై ఎలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఆర్‌టీఏ ఆఫీసుల్లో సామర్థ్యం పరీక్ష చేయకుండానే కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీన్నివల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పెరుగుతున్న వాహనాల వినియోగం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలూ తలెత్తుతున్నాయి. ఏమరుపాటుగా డ్రైవింగ్ సరిగా రాని పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరగుతున్నట్లు స్పష్టమౌతుంది. జాతీయ రహదారులపై అతివేగాన్ని నిరోధించేందుకు




స్పీడ్‌గన్, ఫైన్లు లేకపోవడం కూడా మితిమీరిన వేగాన్ని నిరోధించని పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణవ్యాప్తంగా లక్షా పదివేలకు పైగా కిలోమీటర్ల మేర జాతీయ రహదారులున్నాయి. హైదరాబాద్ చుట్టూ 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్ ఉంది. నేషనల్ హైవేల పైనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు క్రైమ్ రిపోర్ట్ చెబుతుంది. జాతీయ, రాష్ట్ర రహదారులపై మొత్తం గత సంవత్సరంలో 2,312 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు పోలీసుశాఖ లెక్కలు చెబుతున్నాయి. 2022 కంటే 2023లో 14.5 శాతం రోడ్డు ప్రమాదాలు పెరిగాయట, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న దాఖలాలు కనబడడం లేదు. నేషనల్ హైవే పై వాహనాలకు పన్నులు వసూలు చేస్తున్న ఏజెన్సీ నిబంధనల మేరకు వాహన దారులకు సేవలు అందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. ఇందులో ప్రధానంగా అంబులెన్స్‌సౌకర్యం, ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌లు కనబడటం లేదు. టాక్స్ వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనలో ఏజెన్సీ చూపించడం లేదనే విమర్శలున్నాయి. రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు సంబంధిత అధికారులు ఏజెన్సీలతో సమీక్షలు కూడా జరగడం లేదు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆదర్శంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వీఐపీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. దీంతో అనేక సార్లు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి ప్రధాన కారణం సీటు బెల్ట్ పెట్టుకోకపోవడమే ప్రధాన కారణమని తేలింది. ఎమ్మెల్యే, ఎంపి మంత్రులు ఎవరైనా సరే నిబంధనలు అందరూ పాటించాల్సిఉంది. వీఐపీలు నిబంధనలు పాటిస్తూ ప్రజలు పాటించేలా సందేశాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాల నివారణలో ప్రభుత్వ యంత్రాంగం, వాహనదారులు, ఏజెన్సీలు ఇలా అన్ని వర్గాలూ సమన్వయంతో చిత్తశుద్ధిగా బాధ్యతాయుతంగా కృషి చేస్తే ఫలితాలు ఉండే ఛాన్స్ ఉంది. ఆ దిశగా కృషి జరగాల్సిన అవసరం ఉంది. ●

# డబ్ల్యు.టి.ఓ నుండి భారత్ వైదొలగాలి!

**జె.జె.సి.పి.బాబూరావు**

నేడు ఐరోపాలో అనేక దేశాల రైతులు విభిన్న రూపాలలో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) ధనిక దేశాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ల వాణిజ్యప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ముఖ్యంగా భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రైతాంగం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమిస్తూనే ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలను హరించే విధంగా ఉండడం గమనార్హం. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008లో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేటికీ కొనసాగుతుండడం గమనార్హం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ముఖ్యంగామరోసారి గత రెండువారాలుగా పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని రైతులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. పంట ధరల గ్యారెంటీలపై పరిమితులు విధించడం తద్వారా రైతుల సంక్షేమం, పురోగతికి అడ్డుగా ఉన్న ' ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ) ఒప్పందాల నుంచి భారతదేశం వైదొలగాలి. క్విట్ డబ్ల్యూటిఒ అని రైతులు ప్రధానంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ 13వ మంత్రిత్వస్థాయి సమావేశాలు అబుదాబి (యు.ఎ.ఇ)లో కొనసాగాయి. ఈ సమావేశాలు ప్రారంభమైన ఫిబ్రవరి 26వ తేదీని క్విట్ డబ్ల్యూటిఒ డేగాను సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించడం గమనార్హం. ఈ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతులు ఆరోజు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు నిర్వహించి డబ్ల్యూటిఒ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ముఖ్యంగా పంజాబ్ సరిహద్దుల్లోని గ్రామాలలో, శంభు, ఖనౌరి వద్ద రైతులు తమ ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించారు. డబ్ల్యూటిఒ దిష్టి బొమ్మతోపాటు కేంద్ర, హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలకు శవయాత్రని నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దహనం చేసి క్విట్ డబ్ల్యూటిఒ డిమాండ్‌తో పెద్దఎత్తున నిరసనలు చేయడం చారిత్రక పోరాటంగా నిలిచింది. ప్రభుత్వం ఒకపక్క వ్యవసాయరంగంలో బడా కంపెనీలను ప్రోత్సహిస్తూనే మరో





పక్క రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ధనిక దోపిడీదారుల లాభార్జన కోసం కపట నాటకాలు ఆడదాన్ని రైతాంగం ఏమాత్రం క్షమించదు. వ్యవసాయరంగాన్ని బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెడుతూ దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుటీల పన్నాగాలకు పాల్పడడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అర్థరహితం. దేశంలో వ్యవసాయ రంగానికి, ప్రజాపంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించడం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం మొదలైన విషమ షరతులు వ్యవసాయ రంగాన్ని తిరోగమన దిశలో పయనింపచేస్తాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. భారతదేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తులు పండించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. సంపన్న దేశాలు 'అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలి అని గగ్గోలు పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి వ్యవసాయరంగంలో సబ్సిడీలు తగ్గించడం మూలంగా ఆయా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితులలోకి నెట్టివేయబడటం విచారకరం. కేంద్ర బడ్జెట్‌లోను ప్రజాపంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించడం మూలంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యూటిఒ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించకపోవడమే మంచిది. కాని భారత ప్రభుత్వం సంపన్నదేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధపడడం విచారకరం. ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్నదేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారత దేశం తలొగ్గకుండా డబ్ల్యూటిఒ ఒప్పందాల నుండి వ్యవసాయరంగాన్ని బయటకు తీసుకువచ్చే విధంగావ్యవహరించాల్సిన అవసరం ఉంది. దేశంలోని సంపన్న దేశాల అధినేతలు, కార్పొరేట్ శక్తులు కలిసి అంతిమంగా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ రంగాలను సర్వనాశనం చేయనుండడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. అలా ప్రతిఘటించని పక్షంలో వాణిజ్య సంస్థతో భారతదేశం చేసుకోనున్న ఒప్పందాలవల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడడం ఖాయం అని చెప్పవచ్చు. అందువల్ల ఆయా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యుటిఒ విషమ షరతులను ఐక్యంగా తిప్పికొట్టాలి. అంతిమంగా రైతాంగాన్ని దెబ్బతీసే ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి భారతదేశం వైదొలగి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# 33 మంది సిట్టింగ్‌లను పక్కనపెట్టిన బిజెపి

## విద్వేష వ్యాఖ్యలుచేసిన వారికి టిక్కెట్లు నో!

### ప్రగ్యాఠాకూర్, రమేష్‌బిధురి,పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలు ఔట్



**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రంలో మరోసారి అధికారమే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతోంది. సుదీర్ఘ తర్జనభర్జనల అనంతరం 195 మందితో తొలిజాబితాను ప్రకటించిన బిజెపి వాటిలో ప్రధాని మోడీ మంత్రివర్గంలోని 34 మందికి మరోసారి ఛాన్స్ ఇచ్చింది. అయితే మొదటి జాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరించింది. వారిలో మాజీమంత్రి హర్షవర్ధన్‌తో పాటు ఎప్పుడూ వివాదాల్లో ఉండే సాధ్వి ప్రగ్యాఠాకూర్, ప్రస్తుత మంత్రులు మీనాక్షి లేఖి, జాన్ బర్లాకూడా ఉన్నారు. ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాల్లో నలుగురు సిట్టింగ్‌లకు ఛాన్స్ ఇవ్వలేదు. అదేవిధంగా అస్సాంలో 11 సీట్లకు అభ్యర్థులనుప్రకటించగా ఐదుగురు కొత్తవారున్నారు. ఇక ఛత్తీస్‌ఘడ్‌లో నలుగురు, గుజరాత్‌లో ఐదుగురు, జార్ఖండ్‌లో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఏడుగురు పొస్సన టికెట్లు రానివారున్నారు. అంతేకాకుండా విద్వేషపూరిత ప్రసంగాలు చేసినవారిలో పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మ, రమేష్ బిధూరివంటి వారికికూడా టికెట్లు రాలేదు. ప్రగ్యాఠాకూర్ స్థానాన్ని అలోక్‌శర్మతో భర్తీచేసింది. గడచిన ఐదేళ్లుగా ప్రగ్యాఠాకూర్ అనేక వివాదాలతోనే నడిచింది. జైలుకు వెళ్లిన ఆమె ఆరోగ్యకారణాలపై బెయిల్‌మీద ఉన్నారు. కబడ్డా ఆడటం, గర్బాసెట్స్‌లో పాల్గొనడం వంటి వివాదాలు ఉన్నాయి. మహాత్మాగాంధీపై కాల్పులు జరిపిన నాథూరామ్ గాడ్సే కూడా దేశభక్తుడేనని చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. 2008 ముంబయి దాడుల్లో చనిపోయిన ముంబయి ఎటిఎస్‌ఛీఫ్ హేమంత్‌కర్కరేపైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. నాశాపాలవల్లనే ఆతడు చనిపోయాడని కూడా ప్రకటించి వివాదాలు కొనితెచ్చుకుంది. అంతేకాకుండా తన నియోజకవర్గంలో ఆమె చురుకుగా పనిచేయడంలేదన్న పార్టీ నివేదికలున్నాయి. ఇక పశ్చిమఢిల్లీ ఎంపి పర్వేష్‌సాహిబ్ సింగ్‌వర్మ రెండుసార్లు ఎంపి మాజీ సిఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. ఇటీవల ఆతడు చేసిన వ్యాఖ్యలపై పార్టీకి చేటుతెచ్చేవిధంగా మారాయి. అందువల్ల ఈసారి ఆతడిని పక్కనపెట్టారు. షహీన్‌బాగ్ నిరసనల్లో వర్మ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అలాగే దక్షిణ ఢిల్లీఎంపి రమేష్‌బిధూరి కూడా వివాదాస్పదంగా మారారు. ఆమ్రోహా ఎంపి డ్యానిష్ అలీపై ఆయన విద్వేష పూరిత వ్యాఖ్యలుచేసారని పార్టీ గుర్తించి పక్కన పెట్టింది. అలాగే మరో ప్రముఖ నాయకురాలు మీనాక్షి లేఖి, హర్షవర్ధన్‌లకు కూడా టికెట్లు ఇవ్వలేదు. ఢిల్లీ స్థానాల్లో సుష్మాస్వరాజ్ కుమార్తె న్యాయవాది బాన్సురి కూడా ఈసారి న్యూఢిల్లీ స్థానంనుంచి పోటీచేస్తోంది. గెలుపుగుర్రాలే ప్రధానంగా ఎంపికచేసినట్లు పార్టీ చెపుతోంది. ఇపుడున్న సిట్టింగ్ ఎంపిల్లో చాలామంది తమతమ నియోజక వర్గాల్లో పూర్తి వ్యతిరేకత ఎదుర్కొంటున్నందువల్లనే వీరిని పక్కనపెట్టినట్లు బిజెపి హైకమాండ్ చెపుతోంది. బిజెపి ప్రకటించిన తొలిజాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు నిరాశే ఎదురయింది. కేవలం మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలను మాత్రమే ఎంపికచేసింది.

## నమోయాప్‌తో బిజెపికి ప్రధానిమోడీ రెండువేలు విరాళం



**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతీయ జనతాపార్టీకి రెండువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. నమో యాప్‌ద్వారా ఈ విరాళాన్ని ప్రధాని బిజెపికి పార్టీ నిధిగా అందచేసారు. నమో యాప్‌ద్వారా డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈపేమెంట్‌కు సంబంధించిన స్లిప్‌ను జతచేసి షేర్‌చేసారు. బిజెపికి దోహదపడటం వికసిత్ భారత్ నిర్మాణంకోసం మన ప్రయత్నాలను బలోపేతంచేయడం సంతోషంగా ఉందని నమో యాప్‌ద్వారా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు. ఈనెల ఒకటవ తేదీనుంచి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈ విరాళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన కూడా రూ.1000 విరాళాన్ని పార్టీకి అందించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాలప్రకారం 2022-23లో బిజెపికి 719 కోట్లు సేకరించినట్లు తెలిపింది. అలాగే 2021-22తో పోలిస్తే 17శాతం అధికంగా వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ 2022-23లో ఏడాదికి 79 కోట్లు, 2021-22లో 95.4కోట్లు విరాళాలు సేకరించినట్లు వెల్లడించింది.



### సంపన్నులకు అనుకూలంగా

## రైల్వే విధానాలు

### -కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 3:** ధనవంతులను దృష్టిలో ఉంచుకొనే భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర సర్కారు రూపొందిస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరిట టిక్కెట్ల ధరలను పెంచడమే కాకుండా, ఎసి బోగీలను గణనీయంగా పెంచుతూ సాధారణ ప్రయాణికులకు రైల్వేలను దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ చార్జీల పేరిట దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరల పెంపు, ఇతర పేర్లతో టికెట్లపై యేటా 10 శాతం పెంచుతున్నారు. పేదలు అడుగుపెట్టలేని ఉన్నత వర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ. 3,700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఎసి కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం సంపన్నులను దృష్టిలో పెట్టుకునే రైల్వే విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. ఇలా చేయడం రైల్వేపై ఆధారపడే కోట్ల మంది ప్రజలను మోసగించడమేనని ఆయన దుయ్యబట్టారు.

## అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 3:** రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూసుకుపోతున్నారు. తాజాగా జరిగిన మిస్సోరి, మిచిగన్, ఐదహో ప్రైమరీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. దీనితో అధ్యక్ష అభ్యర్థిత్వంకోసం జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ట్రంప్ అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారయినట్లే. మంగళవారం జరిగే సూపర్‌ట్యూస్‌డేలో డెమొక్రటిక్, రిపబ్లికన్ మద్దతుదారులు అధ్యక్షఅభ్యర్థిని ఎన్నుకోనున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలతరపున పోటీచేసే అభ్యర్థిని ఎన్నుకునేందుకు నిర్వహించే ఓటింగ్ ప్రక్రియ. ఈరోజు అన్ని రాష్ట్రాల్లోని పార్టీలప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొంటారు. రిపబ్లికన్ పార్టీకి మొత్తం 2429 మందిప్రతినిధులు ఉండగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి 1215 మంది మద్దతు అవసరం ఇక డెమొక్రటిక్ పార్టీకి 3979 మంది ఉన్నారు. వీరిలో 1439 మంది మద్దతును అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి లభించాలి. ఇప్పటివరకూ జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్‌నకు 244 మందిప్రతినిధుల మద్దతు లభించగా మరో పోటీదారు నిక్కీ హేలికి కేవలం 24 మంది మాత్రమే మద్దతు తెలిపారు. మంగళవారం జరిగే ఓటింగ్‌లో ట్రంప్‌నకు 874 ఓట్లు అవసరం, మరోవైపు డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బైడెన్ దక్షిణ కొరోలినాలో 95శాతం, మిచిగాన్‌లో 80శాతంఓట్లు గెలుపొందినట్లు స్థానికంగా వెల్లడయింది. మంగళవారం మరో 15 రాష్ట్రాల్లో ఎన్నికలు ఇదేవిధంగా జరుగుతాయి. వీటిలో మెజార్టీ స్థానాలు గెలిచినట్లయితే వచ్చే జులైలో ఆయనను రిపబ్లికన్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా ప్రకటిస్తారు. దీనితో ఈఏడాది నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ప్రెసిడెంట్‌జోబైడెన్‌లమధ్య తీవ్రస్థాయిలో పోటీ ఉంటుందని తెలుస్తోంది.



## డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపే!

### కోల్‌కతా హైకోర్టు వెల్లడి



**కోల్‌కత్తా, మార్చి 3:** పరిచయం లేని మహిళలను డార్లింగ్ అని పిలవడం కూడా లైంగిక వేధింపేనని కలకత్తా హైకోర్టు వెల్లడించింది. డార్లింగ్ అనేపదం లైంగిక అర్థాన్ని కలిగి ఉందని, పరిచయం లేని మహిళను అలా పిలవడంకూడా వేధింపుల కిందకే వస్తుందని తెలిపింది. జనక్‌రామ్ అనే వ్యక్తి దాఖలుచేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణజరిపిన కలకత్తా హైకోర్టు ఈ వ్యాఖ్యలుచేసింది. సెక్షన్354ఎ(1)(4)ప్రకారం డార్లింగ్‌అని పిలవడం అభ్యంతరకరమని జస్టిస్ జైసేన్‌గుప్తా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. అసలు సంగతిలోకి వస్తే 2015 అక్టోబరు 21న అండమాన్‌లోని మాయాబందర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో పోలీసు సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈ సందర్భంగా జనక్‌రామ్ అనేవ్యక్తి ఒక లేడీ కానిస్టేబుల్‌ను ఉద్దేశించి డార్లింగ్ అని పిలిచాడు. డార్లింగ్ చలానాలు ఇవ్వడానికి వచ్చావా అంటూ వ్యాఖ్యలుచేసాడు. దీనిపై మండిపడిన లేడీకానిస్టేబుల్ ఆతడిపై కేసు పెట్టింది. ఈకేసును విచారించిన కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నైట్ డ్యూటీలో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను పట్టుకుని తాగిన మత్తులో ఇలాంటి వ్యాఖ్యలుచేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. అనంతరం జనక్‌రామ్‌కు మూడునెలలు జైలుశిక్ష విధిస్తున్నట్లు ప్రకటించింది. కోర్టు విధించిన జైలుశిక్షను సవాల్‌చేస్తూ జనక్‌రామ్ హైకోర్టును ఆశ్రయించాడు. 2023 ఏప్రిల్‌లో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ 2023 నవంబరులో అదనపు జిల్లాజడ్జికూడా జనక్‌రామ్‌ను దోషిగా తేల్చారు. దీనితో జనక్‌రామ్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా జనక్‌రామ్‌పై దిగువకోర్టులు ఇచ్చిన తీర్పుతో కలకత్తా హైకోర్టు ఏకీభవించింది. అయితే మూడునెలల జైలుశిక్షను నెలకు తగ్గిస్తూ తీర్పు చెప్పింది. అయితే హైకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. హెచ్చరించి వదిలేస్తే సరిపోయేదని కొందరు పోస్టులు పెట్టారు. విధుల్లో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను అలా అమర్యాదగా పిలవడం తప్పేనని కానీ వార్నింగ్‌ఇస్తే సరిపోయేదని అంటున్నారు. అయితే జనక్‌రామ్ ఆపరిస్థితుల్లో ఆపదాన్ని వాడటం తప్పని, నైట్‌డ్యూటీలో ఉన్న లేడీకానిస్టేబుల్‌ను తాగిన మత్తులో డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపేనని చెపుతున్నారు.

## న్యూఢిల్లీలో అక్రమ ఫామ్‌హౌస్ కూల్చివేత

### దీని విలువ రూ. 400 కోట్లు!

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఉత్తరప్రదేశ్ లిక్కర్ కింగ్‌కు చెందిన వందల కోట్ల రూపాయల విలువైన అక్రమ ఫామ్‌హౌస్‌ను అధికారులు కూల్చేశారు. ఈ ఘటన ఢిల్లీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఛత్రపూర్ ప్రాంతంలోని లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా కుటుంబానికి చెందిన ఓ ఫామ్ హౌస్ ఉంది. దీని విలువ రూ. 400 కోట్లపైమాటే. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ సిబ్బంది శుక్రవారం, శనివారం సామాగ్రితో తరలివచ్చి దీనిని పూర్తిగా నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఇది చద్దా కుమారుడు మన్‌ప్రీత్ అలియాస్ మాంటీ కబ్జాలో ఉంది. పాంటీ, అతడి చిన్న తమ్ముడు హర్దీప్ మధ్య ఇదే ఫామ్‌హౌస్‌లో గొడవ జరిగింది. ఆ సమయంలో హర్దీప్ తుపాకీతో కాల్చి అతడిని చంపాడు. తర్వాత చద్దా అంగరక్షకుడు హర్దీప్‌ను కాల్చేశాడు.
'ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేత కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రముఖ లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా అలియాస్ గురుదీప్ సింగ్ నిర్మించిన ఫామ్‌హౌస్‌ను కూల్చివేశాం.
ఇది దాదాపు ఛత్రపూర్‌లో 10 ఎకరాలకుపైగా భూమిలో విస్తరించి ఉంది. దీని విలువ రూ. 400 కోట్లు' అని డిడిఎ అధికారులు వెల్లడించారు. శుక్రవారంనాడు ఐదు ఎకరాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం ప్రధాన భవనాన్ని కూల్చివేసి మిగిలిన భూమిని ఆధీనంలోకి తీసుకొన్నట్లు తెలిపారు దీనిలో గార్డెన్, ఔట్‌హౌస్, ప్రధాన భవనం ఉన్నాయి. మరోవైపు ఈ చర్యలపై చద్దాకు చెందిన వేవ్ గ్రూప్ స్పందించలేదు. ఈ సంస్థ ఉత్తరప్రదేశ్‌లో లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో ఉంది.

## కాశీ తర్వాత గోరఖ్‌పూర్ స్థానమే కీలకం

### బిజెపి ఎంపి రవికిషన్



**గోరఖ్‌పూర్, మార్చి 3:** సినీనటుడు, బిజెపి ఎంపి రవికిషన్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో గోరఖ్‌పూర్ నుంచి పోటీ చేయడానికి తనకు పార్టీ మరోసారి అవకాశమిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ 'నేను అగ్ర నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. కాశీ తర్వాత అత్యంత కీలకమైన స్థానం గోరఖ్‌పూర్ నుంచి నాకు రెండోసారి పోటీ చేయడానికి అవకాశమిచ్చింది. ఈ నమ్మకాన్ని నేను నిలబెట్టు కుంటాను. బిజెపి 400 సీట్లు గెలుస్తుంది. గోరఖ్‌పూర్ సీటు చరిత్ర సృష్టిస్తుంది.' అని తెలిపారు.

కాగా, బిజెపి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే 195 అభ్యర్థులతో మొదటి జాబితాను శనివారం విడుదల చేసింది. వారణాసి నుంచి ప్రధాని మోడీ పోటీ చేయనుండగా, గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి అమిత్‌షా బరిలోకి దిగనున్నారు. ప్రముఖ భోజ్‌పురి నటుడు రవికిషన్, యోగి ఆదిత్యనాథ్ కంచుకోట గోరఖ్‌పూర్ నుంచి రెండోసారి పోటీ చేయనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన 3 లక్షల ఓట్ల ఆధిక్యంతో ఎస్పీ అభ్యర్థి రాంభూల్ నిషాద్‌పై గెలుపొందారు.
బిజెపి తొలి జాబితాలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఈశాన్య ఢిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడు మనోజ్‌తివారీని పోటీలో నిలబెట్టింది. కేంద్రమంత్రి మీనాక్షిలేఖి స్థానంలో దివంగత బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ కుమార్తె బసురి స్వరాజ్‌ను న్యూఢిల్లీ అభ్యర్థిగా ప్రకటించారు. మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి పోటీ చేయనున్నారు. సర్భానంద సోనోవాల్ డిబ్రూగడ్ నుంచి పోటీ చేయనుండగా, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోటా నుంచి బరిలోకి దిగనున్నారు. రాజస్థాన్‌లోని అల్వార్ నుంచి భూపేందర్ యాదవ్, పోర్‌బందర్ నుంచి మన్‌సుఖ్ మాండవీయ, రాజ్‌కోట్ (గుజరాత్) నుంచి పురుషోత్తమ్ రూపాలా, తిరువనంతపురం నుంచి రాజీవ్ చంద్రశేఖర్‌లను పోటీకి దింపింది. జోధ్‌పూర్‌లో గజేంద్ర షెకావత్, అమేథీలో స్మృతిఇరానీ, ఆగ్రాలో ఎస్పీ సింగ్ బఘేల్, ముజఫర్‌నగర్‌లో సంజీవ్‌బల్యాన్, ఖేరీలో అజయ్‌మిశ్రా తేని, బికనేర్‌లో అర్జున్‌రామ్‌మేఘ్వాల్, ఫతేహ్‌పూర్‌లో సాధ్వి నిరంజన్ జ్యోతి, సిట్టింగ్ స్థానాల నుంచి కేంద్రమంత్రులుగా బరిలోకి దిగుతున్నారు.

**ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ**

జయంత్ చౌదరికి చెందిన రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌ఎస్) శనివారం ఎన్డీఏ కూటమిలో అధికారికంగా చేరింది. ఆయన ఢిల్లీలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. అనంతరం ఎక్స్ ఖాతాలో ఎన్డీఎలో చేరినట్టుగా ప్రకటించారు. ఆర్‌ఎల్‌ఎస్ పార్టీ ఇండియా కూటమిలో భాగం. చౌదరి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ప్రతిపక్ష ఇండియా కూటమి ఐక్యతకు మరో ఎదురుదెబ్బ తగిలింది.

## రాజకీయాలనుంచి తప్పుకుంటున్నా..

### కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్



**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రమాజీ మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు హర్షవర్ధన్ తానుక్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. బిజెపి తొలిజాబితాలోనే ఆయనకు టికెట్ నిరాకరించింది. ఆయన నియోజకవర్గం ఢిల్లీలోని చాందినిచౌక్‌నుంచి గతంలో పోటీచేసి కేంద్ర మంత్రిగా కొనసాగారు. తొలిజాబితాలోనే తనకు టికెట్‌భంగంకలిగించిందని హైకమాండ్‌పై ఆయన గుర్రుగా ఉన్నారు. 30 ఏళ్లపాటు ఎన్నికల రంగంలోను, ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పనిచేసిన తాను ఇకపై రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఒక వైద్యవిద్యార్థిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తర్వాత ప్రముఖ రాజకీయ వేత్తగా ఎదిగారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగాను, రెండుపర్యాయాలు ఎంపిగాను ఇదే నియోజకవర్గంనుంచి హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. కేంద్ర ఆరోగ్య శాఖమంత్రిగాను, పర్యావరణశాఖ మంత్రిగా కూడా పనిచేసారు. రాజకీయాలనుంచి వైదొలిగి తాను ఇఎన్టీ సర్జన్‌గానే మళ్లీ తన పాత వృత్తిని చేపట్టనున్నట్లు తెలిపారు. తూర్పుఢిల్లీలోని కృష్ణనగర్‌లో ఉన్న తన క్లినిక్‌లో యధావిధిగాప్రాక్టీసు చేస్తానన్నారు. అవసరార్థులకు, నిరుపేదలకు సేవలుచేయడమే తన లక్ష్యమని, కాన్పూర్‌లోని జిఎస్‌విఎం మెడికల్‌కళాశాలలో ఉన్నప్పటినుంచి అదే లక్ష్యంతో కొనసాగానన్నారు. ఆనాటి ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వం మద్దతుతో తాను క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇప్పటికే బిజెపి నుంచి క్రికెటర్ గౌతమ్ గంభీర్, మాజీ మంత్రి యశ్వంత్‌సిన్హాలు తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఆ జాబితాలో హర్షవర్ధన్‌కూడా చేరారు.

## రెండోసారి పాక్ ప్రధానిగా షెహబాజ్‌షరీఫ్



**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్ పార్టీ అధ్యక్షుడు షెహబాజ్‌షరీఫ్ వరుసగా రెండోసారి పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. 72 ఏళ్ల షరీఫ్ పాకిస్థాన్ పార్లమెంటులో నిర్వహించిన బలపరీక్షలో 201 మంది సభ్యుల మద్దతు లభించింది. ప్రధాని అయ్యేందుకు 169మంది సభ్యుల మద్దతు అవసరం కాగా ఆయనకు అంతకంటే ఎక్కువ మంది మద్దతుపలికారు. అనేక వివాదాల మధ్య పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలునిర్వహించారు. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ పాక్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిఎంఎల్‌ఎన్ పిపిపి కూటమి విజయం సాధించింది. ప్రధాని నియామకం కోసం ఇవాళ పాక్ పార్లమెంటులో ఓటింగ్ జరిగింది. అందులో అత్యధికులు షెహబాజ్ షరీఫ్ నాయకత్వాన్ని బలపరిచారు. ఈ ఓటింగ్‌లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థి ఉమర్ ఆయూబ్‌ఖాన్‌కు కేవలం 92 మంది సభ్యుల మద్దతు లభించింది.
పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 336. ఇటీవలి ఎన్నికల్లో షెహబాజ్ సోదరుడు పాక్ మాజీప్రధాని నవాజ్‌షరీఫ్‌కూడా గెలిచినప్పటికీ కూటమి మాత్రం ప్రధానిగా షెహబాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది. సోమవారం అధ్యక్షభవనంలో దేశ 33వ ప్రధానమంత్రిగా షెహబాజ్ ప్రమాణస్వీకారంచేస్తారు. 2022 ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్ పదవీచ్యుతుడైన అనంతరం మొదటిసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన షరీఫ్ గత ఏడాది ఆగస్టువరకూ సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 8న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు.

## మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది పాక్‌లో అనుమానాస్పద మృతి

**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్‌లోని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడయిన షేక్ జమీల్ ఉర్ రెహ్మాన్ ఖైబర్ ప్రావిన్స్‌లోని ఆబొట్టాబాద్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మరణించాడు. యునైటెడ్ జీహాద్ కౌన్సిల్‌కు ఆతడు స్వయం ప్రకటిత ప్రధాన కార్యదర్శి. పాక్‌లోని ఉగ్రగ్రూప్‌లను ఇది సమన్వయంచేసుకుని కాశ్మీర్‌లో దాడులు నిర్వహిస్తుంది. 1990ల్లో ప్రారంభించిన తెహ్రీక్ ఉల్ ముజాహిద్దీన్ అనే సంస్థకు ఛీఫ్‌గా కూడా ఉన్నాడు. 2019లో దీనిపై కేంద్రం నిషేధం విధించింది. హిజ్బుల్, లష్కరేసంస్థలకు ఇది సహకరిస్తోందని ప్రభుత్వం తెలిపింది. 2022లో భారత హోంశాఖ రహ్మాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది. ఆతడి స్వస్థలం కాశ్మీర్‌లోని పుల్వామా. కొన్నేళ్లక్రితం సరిహద్దులు దాటి పాక్‌కు పరారయ్యాడు. ఆదేశ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్‌ఐ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాడు. తాజాగా ఇతడి మరణంతో కాశ్మీర్‌లోని ఉగ్రకార్యకలాపాలు మందగిస్తాయని భద్రతారంగనిపుణులు అంచనా వేస్తున్నారు. ముంబయి పేలుళ్ల సూత్రధారి లష్కరే తాయిబా సీనియర్ కమాండర్ అజామ్ మృతి తర్వాత ఈ అనుమానాస్పద మృతి జరిగింది. మల్కాన్‌వాలాలో అజామ్‌కు అంత్యక్రియలు నిర్వహించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. 26/11 పేలుళ్లతోపాటు 2006లో ముంబయి రైలు పేలుళ్ల వెనక కూడా ఆతడి హస్తంఉంది. ఈఘటనలో 188 మందిప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. 2008 ముంబయి తాజ్ హోటల్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడనే కారణంగా అమెరికా అతడిని మోస్ట్ వాంటెడ్ టెర్రిస్టు జాబితాలో చేర్చింది. 2023 డిసెంబరులో లష్కరే కమాండర్ అద్నాన్ అహ్మద్ అకా అబూ హంజాను కరాచిలో కాల్చిచంపారు. నవంబరులో అదే గ్రూప్‌నకు చెందిన అక్రమ్ ఘాజీని ఖైబర్ ప్రావిన్స్‌లో హత్యచేసారు. సంజ్వాన్‌దాడి సూత్రధారి ఖ్వాజా షహీద్ ఇదేవిధంగాప్రాణాలు కోల్పోయాడు.



## హైతీ జైలు బద్దలుకొట్టి మూడువేలమంది పరార్

### ఉద్రిక్తంగా మారిన రాజధాని పోర్టావుప్రిన్స్

**పోర్టావుప్రిన్స్, మార్చి 3:** హైతీ రాజధాని పోర్ట్‌ఆవు ప్రిన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. తీవ్రమైన నేరాలుచేసినవారిని బంధించే జైలును బద్దలు కొట్టుకుని వందలమంది ఖైదీలు తప్పించుకున్నారు. ఆదేశ పోలీస్ యూనియన్లు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టుచేసాయి. రాజధానిలో ఉన్న అందరు అధికారులు తక్షణమే కార్లు, ఆయుధాలు తీసుకుని జైలును అదుపుచేయడానికి రావాలని అభ్యర్థించింది. దాడిచేసేవారు పూర్తిగా విజయం సాధిస్తే సుమారు మూడు వేలమంది నేరగాళ్లు పట్టణంలోకి వస్తారు. ఎవరినీ వదిలిపెట్టరు అని పోలీస్‌శాఖ వెల్లడించింది. కెన్యాతో ఒక రక్షణ ఒప్పందంచేసుకోడానికి ప్రధాని ఏరియల్ హెన్రీ ఇటీవల కెన్యా పర్యటనకు వెళ్లిన సమయంలోదేశ రాజధానిలో నేరగాళ్ల ముఠాలు ఒక్కసారిగా రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, జైళ్లను వీరు లక్ష్యంగాచేసుకుని దాడులు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో అమెరికా విమానయానసంస్థలు సర్వీసులను రద్దుచేసాయి. ఇదేసమయంలో దేశంలోనే అత్యంత తీవ్రమైన నేరగాళ్లను ఉంచే పోర్ట్ అప్రిన్స్ జైలుపై దాడులు మొదలయ్యాయి. ఆజైలులోనే దేశాధ్యక్షుడి హంతకులతోపాటు 18 మంది కొలంబియా వాసులు కూడా ఉన్నారు. దీని సామర్థ్యం 3900 కాగా ఇప్పటికే 11,778 మంది ఖైదీలున్నారు. ఈనేపథ్యంలో జైలుపై శనివారం దుండగులు దాడినిర్వహించారు. దీనితో బాజ్-5 ముఠా హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు.
జైలుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కెన్యాతో ఒప్పందం అమలులోకి వస్తే ఆదేశ దళాలు హైతీ రక్షణకు సాయం చేస్తాయి. దీనిపై ఓ నేరగాళ్లముఠా నాయకుడు జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూప్రధాని హెన్రీని పదవి నుంచి దిగిపోయేటట్లుచేస్తామన్నారు. పోలీసులు సైన్యమే ప్రధానిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశాడు. జిమ్మీ గతంలోపోలీస్ అధికారిగాపని చేసాడు. ఆతర్వాత గ్యాంగులతో సంబంధాలు పెట్టుకుని నేరగాడిగా మారాడు. ఆతడిపై అమెరికా, ఐక్యరాజ్యసమితి ఆంక్షలున్నాయి.

## టికెట్ ఇచ్చినా పోటీచేయలేనన్న అసన్‌సోల్ బిజెపి అభ్యర్థి

**కోల్‌కత్తా, మార్చి 3:** భారతీయజనతాపార్టీ విడుదలచేసిన 195 మంది అభ్యర్థుల తొలి జాబితాపరంగా హైకమాండ్‌కు నిరసనలు, ఆగ్రహావేశాలు ఎదురవుతున్నాయి. బిజెపికి మరుసటిరోజే ఊహించని షాక్ తగులుతోంది. భోజ్‌పురి గాయకుడు, నటుడు పవన్‌సింగ్ వెనకడుగు వేసారు. తాను పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ లోక్‌సభస్థానంనుంచి ఎన్నికల్లో పోటీ చేయలేనని ఎక్స్‌వేదికగా ప్రకటించాడు. తనపై ఎంతో నమ్మకంతో అసన్‌సోల్ అభ్యర్థిగా ప్రకటించినందుకు బిజెపి హైకమాండ్‌కు ధననయవాదాలని అయితే కొన్ని కారణాలవల్ల తాను ఈ ఎన్నికల్లో పోటీచేయలేనని ఆయన వెల్లడించారు. ఇందుకుబలమైన కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. ఆయనకు టికెట్ వచ్చిందన్న సమాచారంతో వెంటనే బెంగాలీలనుంచి తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. పవన్ డిస్కోగ్రఫీలో బెంగాలీ మహిళలన్ని కించపరిచే పాటలు ఎన్నో ఉన్నాయని ఆయన పాటల్లో మహిళల్ని ఎంతో అసభ్యంగా చూపిస్తారని, అలాంటి వ్యక్తికి ఎంపి సీటు ఎలా ఇస్తారని విమర్శలు వచ్చాయి. పవన్‌పై ఉన్న వ్యతిరేకత పార్టీపైనే ప్రభావం చూపించవచ్చని బిజెపి తెలిపింది.

# జాతికే గర్వకారణం బహుముఖ ప్రజ్ఞాశీలి పివి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### పివికి భారతరత్న పురస్కారం సందర్భంగా అభినందన సభ



సభలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, పి.వి.ప్రభాకర్, జీవన్‌రెడ్డి, దైవజ్ఞశర్మ, వేణుగోపాల్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 3, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు యావత్ భారతజాతికే గర్వకారణమైన ముద్దుబిడ్డ, అరుదైన బహుముఖ ప్రజ్ఞాశీలి, ప్రపంచవ్యాప్తంగా కీర్తిని సాధించారని, ఆయనకు భారతరత్న రావడం చాలా గొప్ప విషయమని, మనందరం మమైక్య సంతోషపడాలని తెలంగాణ రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ఆయన భారతరత్న ఇచ్చినందుకు కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడం తమ బాధ్యతన్నారు. పి.వి ఎంతోమందికి రాజకీయ గురువని, ఆయన ఆశయాలు, ఆలోచనలను, బాటను అనుసరించడంవల్లే ఎంతోమంది రాజకీయాల్లో వెలుగొందు తున్నారని చెప్పారు. పి.వి. బహుముఖ ప్రజ్ఞాశాలి, ఎవ్వరూ అందుకోలేని గొప్పవ్యక్తిత్వం ఆయనదని, అందుకుంటామంటే మూర్ఖత్వమే అవుతుందన్నారు. 1992లో నర్సింహారావు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ పార్క్‌కు శంఖుస్థాపన చేయకుండ ఉంటే సాంకేతికరంగం ఇలా దినదినాభివృద్ధి చెందేది కాదని, రెండున్నరలక్షల కోట్ల డాలర్ల ఎగుమతులు జరుగక పోయుండేదని, ఆయన దూర దృష్టే వేలాదిమంది మధ్య కింది తరగతి వారికి ఉపాధికి కారణమైందన్నారు. ఆయన మొదలుపెట్టిన దాన్ని పెద్దయెత్తున తీసుకెళ్లేందుకు స్ఫూర్తి, మార్గదర్శకత్వంలో తమ ప్రభుత్వం పదింతలు ముందుకు తీసుకువెళ్తుందని స్పష్టం చేశారు. పి.వి ఆర్థిక సంస్కరణలతోపాటు విద్యామంత్రిగా విద్యకు ప్రాముఖ్యతనిస్తూ నవోదయ పాఠశాలలు, గురుకులాలను స్థాపించడం, వారు దేశవిదేశాలకు వెళ్లి అత్యున్నతస్థాయి, హోదాల్లో ఉండేందుకు కారణభూతులయ్యారని, ప్రగతిబాటలో నడిపారని గుర్తుచేశారు. ఇక జిల్లా పునర్వ్యవస్థీకరణలో ఒక జిల్లాకు పి.వి.నరసింహారావు పేరుపెట్టేందుకు, బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని భరోసానిచ్చారు.

తెలంగాణ బ్రాహ్మణ సంఘాల తరఫున భారత మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావుకు భారతరత్న పురస్కారం వచ్చిన సందర్భంగా ఆదివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జమలాపురపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఐటి, పరిశ్రమలశాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, పి.వి కుమారుడు పి.వి.ప్రభాకర్‌రావు, కుమార్తె శారద, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చకిలం అనీల్, రాజ్‌ఠాకూర్ తదితర బ్రాహ్మణ పెద్దలతో కలిసి పి.వి.నర్సింహారావు చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలితో ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.వి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పి.వి.నర్సింహారావు మైనార్టీ ప్రభుత్వాని 5సంవత్సరాలు నిరాటంకంగా నడిపారని, ప్రభుత్వాన్ని నడపడానికి పార్లమెంటులో మెజార్టీ చాలని, కానీ దేశాన్ని నడిపేందుకు ప్రతిఒక్కరి సహకారం అవసరమని చెప్పేవారని గుర్తుచేశారు.

ఈనాటి దేశాభివృదిధకి మూలం పి.వి. ఆర్థిక సంస్కరణలే కారణమని, సాంకేతికి విప్లవానికి మూలపురుషుడని, దేశం అన్నిరకాలుగా, రంగాలలో అభ్యున్నతికి మూలస్థంబం పివినే అన్నారు. పి.వి. భారతరత్న ఇవ్వడం చాలా గొప్పవిషయమని, కానీ ఆయనో సముద్రం.. ఆయన్ను శోధిస్తే ఎన్నోరకాల రత్నాలు వెలికివస్తాయని, బహుముఖ ప్రజ్ఞకలిగిన విశ్వమానవుడని, ప్రతీ ప్రజ్ఞతకు ఒక భారతరత్న ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. అనంతరం ఇతర ప్రముఖులు ప్రసంగించారు.

# నేటి నుంచి ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం

## 16 నుంచి సబ్జెక్టులు, లాంగ్వేజెస్ కూడా..

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. నాలుగవ రోజైన శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్–2 పరీక్ష జరిగింది. నేడు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సబ్జెక్టుల పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం నేటి (సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఎఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో నేడు సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో సుమారు 7.50 లక్షల వరకు ఉంటాయి. వాటికి సంబంధించిన మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి వాటి మూల్యాంకనాన్ని ప్రతి ఏడాది ముందుగానే ప్రారంభిస్తారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం నేడు ప్రారంభం కానుంది. ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు. 16 నుంచి ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. మార్చి 20 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాలు, మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫంక్షన్‌హాళ్లకు కంటోన్మెంట్ బోర్డు నోటీసులు జారీ

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 3, ప్రభాతవార్త:** మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కంటోన్మెంట్ బోర్డుకు చెందిన జి.ఎల్.ఆర్.సర్వే నెం: 537లోని 7.80 ఎకరాల్లో విస్తరించిన ఒజిబి స్థలంలో మల్లారెడ్డి గార్డెన్, చందనా గార్డెన్, సిఎంఆర్ హైస్కూల్, సిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూళ్లు కొనసాగుతున్నాయి. ఆ బంగ్లా స్థలాల్లో కంటోన్మెంట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి కమర్షియల్‌గా మార్చుకున్నారు. ఈ స్థలాలపై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో కూల్చివేతలకు కంటోన్మెంట్ బోర్డు రంగం సిద్ధంచేసి మల్లారెడ్డి గార్డెన్ నిర్వాహకులకు నోటీస్‌లు జారీ చేశారు. అదేవిధంగా నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా 2007 లో బోర్డు అధికారులు 42 బంగ్లాలకు నోటీస్‌లు జారీ చేశారు. దీనిపై కోర్టు స్టే ఇచ్చింది. అయి తే 2013, 2017 సంవత్సరాల్లో 20కిపైగా బంగ్లా స్థలాల్లో అక్రమ నిర్మాణాలను బోర్డు అధికారులు కూల్చివేశారు. అప్పట్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి మంత్రిగా ఉన్నందువల్ల వివిధ కారణాలతో కూల్చివేతలు నిలిచిపోయాయి. తాజాగా హైకోర్టు స్టే ఎత్తి వేయడంతో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు కంటోన్మెంట్ బోర్డు నోటీస్‌లు జారీ చేసింది.

# వన్యప్రాణి దుప్పి మాంసం స్వాధీనం

## ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహదేవ్‌పూర్ మండలంలోని సూరారం గ్రామంలో వన్యప్రాణి దుప్పి మాంసాన్ని అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు..అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రధాన రహదారిపై సాయంత్రం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, మాదోట సురేశ్ వద్ద వన్యప్రాణి దుప్పి మాసం ఉన్నట్లు తెలిసింది. దీంతో అతని ఇంటికి వెళ్లి తనిఖీ చేసిన అధికారులకు దుప్పి మాంసం దొరకడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన కుంభం రమేశ్ వద్ద నుంచి సురేశ్ దుప్పి మాంసం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలడంతో ఇద్దరిపై వైల్డ్ లైఫ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఎఫ్‌ఆర్‌వో కమల తెలిపారు. కాగా కుంభం రమేశ్ పరారీలో ఉన్నాడనీ, స్వాధీనం చేసుకున్న దుప్పి మాంసాన్ని హైదరాబాద్‌లోని సీసీఎంబీకి తరలించనున్నట్లు ఆమె వెల్లడించారు.

# రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు జరిగేనా?

> **తర్జన భర్జనలో కాంగ్రెస్ సర్కార్**
> **విద్యా కమిషన్ ఏర్పాటయ్యాక నిర్ణయం వెలువడే అవకాశం!**
> **జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్న ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు**

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2020లో దేశంలో నూతన విద్యా విధానాన్ని రూపొందించింది. జాతీయ విద్యా విధానం–2020 పేరుతో ఈ కొత్త విద్యా విధానాన్ని రూపొందించింది. 2020లో రూపొందించిన అనంతరం దేశంలోని రాష్ట్రాలు అమలు చేయాలని పేర్కొంటూ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర విద్యా శాఖ లేఖలు రాసింది. అయితే దేశంలోని చాలా రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం–2020ని అమలు చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే జాతీయ విద్యా విధానం అమలు జరుగుతోంది. బీజేపీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో కూడా దీనిని అమలు చేయడం లేదు. గత ఏడాదిలో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. తమ రాష్ట్రంలో బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని.. కొత్తగా రాష్ట్ర పరిస్థితులు, అవసరాల మేరకు సిలబస్‌ను రూపొందించుకొని వాటిని మాత్రమే అమలు చేస్తామని.. అదీ కూడా 2024–25 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. దేశంలోని పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లోనూ జాతీయ విద్యా విధానం అమలు జరగడం లేదు. 2023 నవంబర్ 30న తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలు చేస్తుందా? లేదా? అనేది స్పష్టత లేదు. అయితే ఇప్పటికే 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జాతీయ విద్యా విధానంను 2024–25లో అమలు చేస్తారా? లేదా అనేది రానున్న రోజుల్లో విద్యాశాఖ అధికారులుతోపాటు విద్యావంతులు, మేధావులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రత్యేకంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ప్రాథమికంగా చర్చించడానికి రెండు రోజుల క్రితం కొందరు ప్రొఫెసర్లు, మేధావులతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. భవిష్యత్‌లో జరగబోయే సమావేశాల అనంతరం విద్యా కమిషన్ ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్ ఏర్పాటు అనంతరమే రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం–2020 అమలుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**ఎన్ఇపిని వ్యతిరేకిస్తున్న ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం–2020ని కొన్ని విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘంగా ఉన్న ఎన్ఎస్‌యూఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. జాతీయ విద్యా విధానంలో .. విద్యా ప్రైవేటీ కరణను తామే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వార్త ప్రతినిధికి చెప్పారు. విద్య అనేది వ్యాపార వస్తువు కాదని.. కానీ విద్యను వ్యాపారమయం చేస్తూ.. ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు లేకుండా పేద, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. భారత విద్యార్థి ఫెడరేషన్ కూడా జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తుంది. 7వ తరగతి నుంచి డిటెన్షన్ విధానం అమలు జరపాలని ఎన్ఈపీలో ఉందని.. డిటెన్షన్‌ను అమలు జరిపితే 7వ తరగతి నుంచే డ్రాపౌట్స్ పెరుగుతాయని రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని.. ఉన్నత విద్య నుంచి పూర్తిగా తప్పుకునేలాగా ఎన్ఈపీ ఉందని మండిపడ్డారు.

# సాంకేతిక అభివృద్ధిని వన్యప్రాణుల రక్షణకు వినియోగించాలి

## మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణకు వినియోగించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మనతో పాటు భావి తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాశుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ఆమె ప్రజలకు విడుదల చేసిన సందేశంలో జీవ వైవిధ్యం, వన్య ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో తీవ్రమైన మర్పులు వస్తున్నాయనీ, దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జంతువులు, పక్షులు, వృక్ష జాతులతో కూడిన పర్యావరణ రక్షణ అందరి సంకల్పం కావాలనీ, మనుషులు జంతువుల మధ్య సంఘర్షణ జరుగుతోందనీ, జంతు ఆవాసాల్లో మనుష/ల చొరబాట్ల వల్లే ఈ సమస్య వస్తోందని అభిప్రాయపడ్డారు. దీనిని వీలైనంతగా తగ్గించడం మనందరి బాధ్యత అనీ, అలాగే మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్ని ప్రమాదాలను నివారించాలన్నారు. అటవీ మార్గాల్లో ప్రతీ ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలనీ, ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి , అటవీ నేరాల అదుపునకు, వన్య ప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కొండా విజ్ఞప్తి చేశారు.

# మాదన్నపేటలో శిశువు అపహరణ

## గంటల వ్యవధిలోనే కిడ్నాపర్ అరెస్టు

### చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైదాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 8 నెలల చిన్నారి కిడ్నాప్‌నకు గురికావడం కలకలం రేపింది. అయితే ఆ చిన్నారిని గంటల వ్యవధి లోనే పోలీసులు గుర్తించి కిడ్నాపర్‌ను అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాంపల్లి ఆగాపురాకు చెందిన ఫైజన్ అహ్మద్‌సిద్దిఖీ(31) తన భార్యను మెడికల్ చెకప్ కోసం విజయ్‌నగర్‌కాలనీ నుంచి చంచల్‌గూడ నర్సింగ్‌హోంకు తీసుకువచ్చారు. తమ కూతురు అమయ్‌రా సిద్దిఖీ(8 నెలలు), పనిమనిషి షహనాజ్‌ను కూడా తమ వెంట తీసుకుచ్చారు. తన భార్యను అహ్మద్ సిద్దిఖీ వైద్యులకు చూపిస్తున్నప్పుడు పనిమనిషి షహనాజ్ చిన్నారిని తీసుకుని బయటకువచ్చింది. కాసేపటి తర్వాత సిద్దిఖీ అసుపత్రి బయటకువచ్చి చూడగా షహనాజ్‌తోపాటు చిన్నారి కనిపించలేదు. వెతికినా వారిజాడ కనిపించకపోవడంతో మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని కిడ్నాపర్ చిన్నారిని తీసుకుని ఎక్కడకు వెళ్లిందో సిసిటివిల ద్వారా గుర్తించారు. ఎంజిబిఎస్‌లో జహీరాబాద్‌కు వెళ్లే బస్సులో షహనాజ్‌ఖాన్ ఎక్కినట్లుగా పోలీసులు సిసిటివి దృశ్యాల ద్వారా గుర్తించి జహీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బస్సు జహీరాబాద్‌కు చేరుకోగానే అక్కడి పోలీసులు షాజహానాను అదుపులోకి తీసుకుని చిన్నారిని తమ సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారిని మాదన్నపేట పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా చిన్నారిని విక్రయించడం కోసమే కిడ్నాప్ చేసినట్లుగా విచారణలో షహనాజ్ అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు.

# అప్పుల కుప్పగా మిగులు రాష్ట్రం

> **గ్యారంటీలు తప్పక అమలు చేస్తాం**
> **ఈ నెలలోనే ఇందిరిమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తాం**
> **మహబూబ్‌నగర్ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో**
> **మంత్రులు మంత్రి పొన్నం, జూపల్లి కృష్ణారావు**



మంత్రులు పొన్నం, జూపల్లి, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త:** మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8లక్షల కోట్ల అప్పులపాలు చేసింది కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కాదా అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాలేదని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. అయినా కూడా ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. పేదలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశామన్నారు. ఇదే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు కొల్లగొట్టి కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుడ్డదని చెప్పారు. బడుగు బలహీన వర్గాల గొంతు పార్ల మెంట్‌లో వినిపించాలంటే మహ బూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధు సూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, అనిరుధ్‌రెడ్డి, గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన పొన్నం

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహబూబ్‌నగర్ గౌడ సమ్మేళనం కార్యక్రమాని హాజరయ్యేందుకు వస్తున్న క్రమంలో నందిగామ స్టేజీ వద్ద నారాయణపేట ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. ఫ్రీ బస్సు ఎలా ఉంది..అందరికి ఉపయోగంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మరో మూడువేల కొత్త బస్సులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం రాయికల్ వద్ద టోల్‌గేట్ వద్ద బస్సు దిగిపోయారు. మంత్రి వెంట ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

# విప్లవ పార్టీలు ఏకం కావాలి

## కారు చీకట్లో కాంతిరేఖ ప్రజాపంథా మాస్‌లైన్

## మోడీ చేతుల్లోంచి దేశాన్ని రక్షించుకోవాలి

## మాస్‌లైన్ బహిరంగసభలో వక్తలు

**ఖమ్మం, మార్చి 3, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** దేశంలోని వామపక్ష విప్లవ పార్టీలు ఏకం కావాలని సిపిఐయంయల్ ప్రజాపంథా మాస్‌లైన్ బహిరంగ సభ వేదికగా 3 విప్లవ పార్టీల అగ్ర నాయకులు ఆకాంక్షించారు.సిపిఐయంయల్ ప్రజాపంథా, పిసిసి,సిపిఐయంయల్ఆర్‌బి పార్టీలు రాజకీయ సైద్దాంతిక చర్చల తర్వాత సిపిఐయంఎల్ మాస్‌లైన్ పార్టీ పేరుతో ఒకే వేదిక మీదకు వచ్చాయని వారు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో ఆయా పార్టీల ఆవిర్భావ సభ రవన్న,సంతోష్‌రాణా మైదానంలో కెచ్చల రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రతిప్‌సింగ్,పోటు రంగారావు,సుభాష్‌దేవ్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ పరిపాలన నియంత పరిపాలనను కల్పిస్తుందని మోడీ చేతుల్లోంచి ఈ దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. సిపిఐయంయల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు ప్రాధాన్యం తగ్గుతుంది అనుకుంటున్న తరుణంలో అనేక రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాలు నడుపుతున్న మూడు కమ్యూనిస్టు పార్టీలు ఏకమై మాస్‌లైన్ పేరుతో ముందుకు రావడం కారు చీకటిలో కాంతిరేఖ వంటిదని అన్నారు. విప్లవోద్యమాల నిర్మాణం కోసమే ఈ పార్టీ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.రామరాజ్యం అంటే రైతుల్ని హింసించేది కాదని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలన్ని ఏకంకాక తప్పదని ఆయన పేర్కొన్నారు.బహిరంగ సభలో మాస్‌లైన్ నేత ప్రతిప్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఐక్యతకు ముందు గతంలో జరిగిన ఓ పెద్ద తప్పిదాన్ని విప్లవ పార్టీలు గుర్తించాయని దాన్ని సరిచేసేందుకు భవిష్యత్తులో బలమైన విప్లవోద్యమ నిర్మాణం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఖమ్మంలో విప్లవ పార్టీల ఐక్యత మహాసభ జరగడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ ప్రాంతం ప్రజా పోరాటాలకు వేదికగా నిలిచిందని ఠాగూర్ అన్నారు. సిపిఐ, ఆ తర్వాత సిపియం ఏర్పడిందని సిపియం నుంచి నాగిరెడ్డి, కొల్ల వెంకయ్య, సంద్ర పుల్లారెడ్డి వచ్చిన తర్వాత రానురాను విప్లవ పార్టీలు బలహీన పడ్డాయని అన్నారు. మొదటి సారి విప్లవ పార్టీలు కలిసి అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీగా అవతరించాలనే లక్ష్యంతో సభలు నిర్వహిస్తున్నామన్నారు. బిజెపికి ప్రత్యామ్నాయంగా ఇండియా వేదిక వస్తుందని ఇది అధికారానికి ప్రత్యామ్నాయంకానే కాంగ్రెస్ బిజెపి సిద్దాంతాలకు ప్రత్యామ్నాయం కాదన్నారు. బహిరంగ సభకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. సభలో సంజయ్‌సింఘీ సిపిఐయంయల్ నుంచి సుభాష్‌దేవ్ ఆర్ఐ నుంచి దినేష్‌గుహాయ్, పిసిసి నుంచి కెజి రామచంద్రన్,ప్రజాపంథా కె.రమ,గుమ్మడి నర్సయ్య, ఆర్.చంద్రశేఖర్, పూజారి, జీవన్‌కుమార్ తమిళనాడు రవిబాబు,కేరళ ప్రవీణ్‌నదీన్ తదితరులు పాల్గొన్నారు.

### నా భర్త బెట్టింగ్‌లు మానాలి ..

### మా అక్క కుమారుడికి ఐఐటి సీటు రావాలి

### మేడారం హుండీలో ప్రత్యక్షమైన ఓ భక్తురాలి చీటీ

#### ఆశ్చర్యపోయిన అధికారులు, పూజారులు

**మేడారం, ప్రభాతవార్త :** మేడారం హుండీల లెక్కింపులో మరొక కలకలం రేపింది. కోట్లాది మంది భక్తులు తాము కోరిన కోరికలను తీర్చాలని దేవతలను కోరి హుండీల్లో మొక్కుల రూపంలో కానుకలు, బంగారం, బియ్యం, పసుపు, కుంకుమలు, ఇంకా ఇతర వస్తువులు వదులుతారని విన్నాం. కానీ లక్షలాది మంది భక్తుల్లో ఓ మహిళా భక్తురాలు దేవతలను ఓ విచిత్ర కోరిక కోరింది. భక్తుల రద్దీలో ఓ చీటిపై రాసి హుండీలో వదిలింది. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో నాలుగు రోజులుగా హుండీలలో కానుకల లెక్కింపు జరుగుతుంది. ఎరుపురంగు కాగితంపై ఈ విధంగా రాసింది. నా భర్త బెట్టింగ్ మాని వేయాలి, మా అక్క కుమారుడు ఐఐటీలో ర్యాంకు సాధించాలి సీటు రావాలని కోరింది. ఈ రెండు కోరికలను మన్నించి దీవిస్తే మా కుటుంబాలు సమస్యలు లేకుండా చల్లంగా ఉంటాం. వచ్చే మహాజాతరకు ఈ మొక్కును చెల్లిస్తాం. అని లేఖలో రాయడం హుండీల లెక్కింపులో బయట పడడం సంచలనం కలిగించింది. అధికారులు, పూజారులు ఆశ్చర్యపోయారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఎన్నో కుటుంబాలలో కలకలం కలిగించింది. రెండవ దఫాగా కానుకల లెక్కింపులో దొంగ నోట్లు బయట పడి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా చీటీలో ఓ మహిళ భక్తురాలు కోరిన కోరికను దేవతలు తీర్చాలని కలకలం రేపింది. నాలుగవ దఫాగా హుండీలో ఏమీ రానుందో అనే విధంగా అందరు ఎదురుచూస్తున్నారు.

# 20నుండి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

## పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,మార్చి 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు మార్చి 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు మార్చి 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చినెలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.



# కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ

### ప్రజాహిత యాత్రలో నిప్పులు చెరిగిన బండి సంజయ్

### కండిషన్ల పేరుతో ఆరు గ్యారంటీలలో కోత పెడుతున్నారు..

### వెయ్యి మందిని పెళ్లికి పిలిచి.. 10 మందికి అన్నం పెడుతానంటే ఎలా?

### ఎన్నికల హామీలన్నీ అమలు కావాలంటే 5 లక్షల కోట్లు కావాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బండి సంజయ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రధాని మోడి పరిపాలన లేని భారతదేశాన్ని ఊహించుకోలేం.. మోడి పాలన 140 కోట్ల ప్రజానికానికి అవసరం.. బిజెపి ప్రధాని అభ్యర్థి నరేంద్రమోడి.. కాంగ్రెస్ ప్రధాని ఎవరో.. చెప్పాలని బిజెపి జాతీయ కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ ఆదివారం ప్రజాహిత యాత్ర-2లో భాగంగా హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు ఉచిత గ్యారెంటీలను అమలు చేస్తామని, ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. వాటికి కోతలు పెడుతూ ప్రజలను మోసం చేస్తుందని, కా ం గ్రెస్ పార్టీ దోఖాబాజీ పార్టీ అని అన్నారు. లక్షలాది కుటుంబాలు గత 10ఏండ్లు ఇండ్లకోసం అల్లాడుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500ఇండ్లు ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని, కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూస్తుంటే.. వెయ్యి మందిని పెళ్లికి పిలిచి.. అందులో 10మందికి మాత్రమే అరిటాకులో అన్నం పెట్టినట్లు ఉందని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితి ఉందని, అప్పుల్లో ఉన్న తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటే 5లక్షల కోట్ల రూపాయలు అవసరమని, ఆ నిధులు ఎక్కడి నుండి తెస్తారో.. రాష్ట్ర ప్రభుత్వ సమాధానం చెప్పాలని, బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేసారు. నరేంద్రమోది లేని భారత్‌ను ప్రజలు ఊహించుకోలేదన్నారు. మోదిని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రధానమంత్రి మోది, హోమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా ఆశీస్సులతో నాకు రెండోవసారి అవకాశం కల్పించినందుకు బండి సంజయ్‌కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై విశ్వాసంతో.. టికెట్ ఇచ్చిన పార్టీ నేతలకు ధన్యావాదాలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం మర్చిపోలేనని, నా జీవితం ప్రజలకే అంకితమని బండి సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి 12వేల కోట్ల నిధులు తెచ్చింది.. జాతీయ కార్యదర్శిని చేసింది.. తొలి జాబితాలోని సీటు ఇప్పించింది.. ఇది అంతా కరీంనగర్ నియోజకవర్గ ప్రజల చలువ అని సంజయ్‌కుమార్ అన్నారు. మళ్లి తిరిగి ఎంపిగా గెలిపిస్తే.. ప్రధానిని ఒప్పించి మరిన్ని అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో కరీంనగర్‌ను ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తానని బండి అన్నారు. దేశమంతా మోది గాలివీస్తుందని ప్రజాహిత యాత్రలో వేములవాడ, సిరిసిల్ల, హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాలలో పర్యటించానన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలయ్యేంత వరకు పొరాటం చేస్తామని ప్రకటించారు.

మహిళలకు ప్రతినెల 2500, ఆసరా కింద 4000 పెన్షన్, 2లక్షల రైతుల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు 15000, వ్యవసాయకూలీలకు 12000, ఇస్తానని మాట ఇచ్చిన ప్రభుత్వం ఆ మాటను నిలుపుకోవాలని బండి డిమాండ్ చేసారు. ఇప్పటికే రాష్ట్రంలో అర్హులైన 10లక్షల పేద కుటుంబాలకు ఇంతవరకు కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైన తక్షణమే తెల్లరేషన్ కార్డులో పేదలకు అందించి, అన్ని పథకాలలో వాళ్లు అర్హులుగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బండి సంజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సీనియర్ బిజెపి నేతలు గంగిశెట్టి రాజు, ప్రభాకర్, వొడ్నాల విజయ్, సంపత్, సబ్బని రమేష్, చంద్రిక, కవిత, గీతలతో పాటు పలువురు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రైతులకు రూ.20 లక్షల కోట్ల రుణాలు పంపిణీ

### నెలాఖరుకు మరో రూ.2 లక్షల కోట్లు

### బడ్జెట్ లక్ష్యాన్ని ఇప్పటికే అధిగమించిన బ్యాంకులు

### స్వల్పకాలిక అప్పుల రాయితీలోనూ కేంద్రం ముందడుగు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతాంగానికి 10 నెలల కాలానికి గాను 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాలు పంపిణీ చేసింది. ఈ నెలాఖరుతో ముగియనున్న ఆర్థిక సంవత్సరం అంతానికి మరో 2 లక్షల కోట్ల రూపాయల వరకూ విడుదల చేయనుంది. ఇందుకు గాను సంస్థాగత రుణాలను కేంద్రం భారీగా పెంచింది. ఈ నేపథ్యంలో ఈ ఆర్థికంలో ఈ నెల తొలి వారం నాటికే బడ్జెట్‌లో పేర్కొన్న వ్యవసాయ రుణాల కేటాయింపు లక్ష్యాన్ని బ్యాంకులు అధిగమించాయి. స్వల్పకాలిక పంట రుణాల కోసం అమలు చేస్తున్న వడ్డీ రాయితీ పథకంలోనూ ముందడుగు వేసింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ వ్యవసాయ రంగానికి మొత్తంగా 20.39 లక్షల కోట్ల రూపాయలను బ్యాంకులు పంపిణీ చేశాయి. అయితే 2023-24 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ రుణ లక్ష్యాన్ని 20 లక్షల కోట్ల రూపాయలుగా నిర్ణయించగా, గత నెల చివరి నాటికే 100 శాతం లక్ష్యాలను అధిగమించాయి. ఈ నేపథ్యంలో మార్చి నెలాఖరుతో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవవసాయ రుణాలు 22 లక్షల కోట్ల రూపాయలకు దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. వ్యవసాయ రంగంలో 2013-14 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగంలో సంస్థాగత రుణాలు కేవలం 7.3 లక్షల కోట్ల రూపాయలు గా ఉన్నాయి. ఇదే సమయంలో రైతులకు మద్దతు ఇచ్చేందుకు సంవత్సరానికి 7 శాతం వడ్డీ రాయితీతో వ్యవసాయ రుణాలను అందిస్తోంది. స్వల్పకాలిక పంట రుణాల నిమిత్తం 3 లక్షల రూపాయల వరకూ వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో బ్యాంకులు తమ వనరుల వినియోగంపై సంవత్సరానికి 2 శాతం వడ్డీ రాయితీని అందిస్తుంది.

అంతేకాకుండా రుణాన్ని సత్వరమే తిరిగి చెల్లించడం కోసం రైతులకు అదనంగా మరో 3 శాతం ప్రోత్సాహకం ఇవ్వబడుతోంది. తద్వారా వడ్డీ రేటు 4 శాతానికి తగ్గుతోంది. వ్యవసాయ రంగానికి సంస్థాగత రుణం 2013-14లో 7.3 లక్షల కోట్ల రూపాయల నుండి 2023-24లో 1,268.51 లక్షల ఖాతాలకు 20.39 లక్షల కోట్లకు పెరిగిందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యవసాయ రుణ పంపిణీ 21.55 లక్షల కోట్ల రూపాయల ఉండగా, అదే కాలానికి 18.50 లక్షల కోట్ల లక్ష్యాన్ని అధిగమించింది.

మరోపక్క సంవత్సరానికి 4 శాతం వడ్డీతో కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రాయితీ ప్రయోజనం పశుసంవర్ధక, మత్స్య రైతులకు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి కూడా విస్తరించబడింది. ఇందులో భాగంగా గత మార్చి నాటికి 7,34,70,282 కిసాన్ క్రెడిట్ కార్డ్ ఖాతాల ద్వారా 8.85.463 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా 2018 నుండి అమల్లోకి తీసుకొచ్చిన పిఎం కిసాన్ సమ్మానిధి కింద ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా 11 కోట్లకు పైగా రైతులకు 2.81 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసింది. ఇక వరి, గోధుమ, నూనె గింజలు, పప్పు ధాన్యాల సేకరణకు గాను 18.39 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** వ్యవసాయం కలిసి రాక, చేసిన అప్పులు తీరే మార్గం లేక రాష్ట్రంలో వేర్వేరు జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట్ గ్రామానికి చెందిన మందపురి భిక్షపతి (49) తనకు ఉన్న రెండు ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయం కలిసి రాకపోవడంతో పాటు, పంటలకు చేసిన అప్పులకు తోడు, కుటుంబ సభ్యులు అనారోగ్యాలకు మరింత అప్పులు చేయడంతో అవి తీరే మార్గం లేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సేవ్యా తండాలో మరో రైతు ఆంగోతు అమ్రు (50) అప్పుల బాధ తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. అమ్రు తనకున్న రెండు ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశాడు. ఇందుకు అవసరమైన పెట్టుబడి కోసం 2 లక్షల రూపాయల వరకూ అప్పులు చేశారు. ఇదే సమయంలో ఇంట్లో వైద్య ఖర్చుల కోసం మరి కొంత అప్పులు చేశారు. అయితే వీటిని తీర్చే పరిస్థితి లేక ఇంట్లో గొడవ పడి మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నారు.

# ఎపిఎస్ఆర్టీసీకి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డు

**విజయవాడ,మార్చి3, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ఆర్టీసీకి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డు లభించింది. యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు, బస్సుల్లోనే డిజిటల్ టిక్కెట్లు జారీ, బస్సులకు ట్రాకింగ్ విధానం తదితరంశాలను ఏపీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. వీటికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

ప్రయాణీకులకు అత్యంత సౌకర్యవంతంగా సేవలందిస్తున్నందుకు దిజిటలక్ష టెక్నాలజీ సభ అవార్డు లభించింది. ఈ అవార్డు రావడం వరుసగా ఆరో పర్యాయం అని ఏపీ ఎస్ఆర్టీసీ అధికారులు స్పష్టం చేసారు. కొల్‌కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు దిజిటల్ టెక్నాలజీ సభ అవార్డు అందుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఐటి విభాగం చీఫ్ ఇంజినీర్ సుధాకర్, డిప్యూటీ సీఈ శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. సాంకేతికంగా ఏపీఎస్ఆర్టీసీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది.



ఆదివారం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసిన ఆరణి శ్రీనివాసులు

### చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి

# జనసేనలోకి జంప్

### శ్రీనివాసులపై సస్పెన్షన్ వేటు వేసిన వైఎస్సార్సీ

**చిత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైఎస్సార్సీకి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గట్టి షాక్ ఇచ్చారు. రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఆయన స్వగృహంలో ఆదివారం చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి తాను జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. తాను ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా జనసేన పార్టీలోకి చేరుతానని జనసేనాని పవన్ కల్యాణ్‌కు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆరణి శ్రీనివాసులు జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలవడం, ఆయన ఆరణి శ్రీనివాసులను పార్టీలోకి సాదారంగా ఆహ్వానించడంతో వైఎస్సార్సీ అధిష్టానం సీరియస్ అయ్యింది. చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై వైఎస్సార్సీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ తరపున పోటీ చేసి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా వున్న ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు నుండి 2024 ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. అయితే వైఎస్సార్సీ అధిష్టానం ఆరణి శ్రీనివాసు లుకు అభ్యర్థిత్వం కేటాయించకుండా రాష్ట్ర వైఎస్సార్సీ నాయకుడు ఎంసి విజయానందరెడ్డిని చిత్తూరు వైఎస్సార్సీ నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించింది. ఈ మేరకు ఎంసి విజయానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించి దూసుకువెళ్తున్నారు. వైఎస్సార్సీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు వైఎస్సార్సీ అభ్యర్థిత్వంకు ప్రత్యామ్నాయంగా రాజ్యసభకు నామినేట్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయకుండా పార్టీ అధిష్టానం తనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తానని హామీ ఇవ్వడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతృప్తి చెందారు. ఈ మేరకు వైఎస్సార్సీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన ఎంసి విజయానందరెడ్డితో కలిసి కొన్ని రోజుల పాటు ప్రచారంలో సైతం పాల్గొన్నారు. అయితే అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఝలక్ ఇచ్చింది. రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు చోటు లేకుండా చేసింది. ఈ మేరకు తనకు హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యత్వంపై వైఎస్సార్సీ అధిష్టానం మాట తప్పడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గత కొన్ని రోజులుగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదివారం జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసి తనను వైఎస్సార్సీ అధిష్టానం మోసం చేసిందని, జనసేనలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అయితే ఒకటి రెండు రోజుల్లో తాను అట్టహాసంగా పార్టీలో చేరుతానని జనసేనాని పవన్‌కల్యాణ్‌కు చెప్పి వెనుతిరిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతోపాటు పవన్‌ను కలిసిన వారిలో యాదమరి మండల సింగిల్‌విండో ఛైర్మన్ శివకుమార్ వున్నారు.

# మోటార్లకు కాదు ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు

### అనధికారిక విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ చెక్.. డిస్కంల పరిధిలో 6 లక్షల ట్రాన్స్‌ఫార్మర్లు

### మీటర్లకు అంచనా వ్యయం రూ.125 కోట్లు.. ఇప్పటికే పలుమార్లు పంపిణీ సంస్థల వాయిదా

### డిస్కంల తీరుతో టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్ అసంతృప్తి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పంటలు సాగు చేసే బోర్ల వద్ద మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిస్తున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (టిఎస్ డిస్కంలు) వాటికి ప్రత్యమ్నాయంగా వ్యవసాయ ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద ఏర్పాటు చేయనున్నాయి. రైతు సంఘాల నుండి విమర్శలు రాకుండా ఉండేందుకు డిస్కంలు ట్రాన్స్‌ఫర్మర్ల స్థాయిలో విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. విద్యుత్ డిమాండ్, సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్వహించేందుకు ఈ ప్రతిపాదనను అమలు చేసేందుకు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నాయి. దీనిపై పలుమార్లు వాయిదా వేసుకొస్తున్న పంపిణీ సంస్థల వైఖరి పట్ల ఇప్పటికే తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ ఈఆర్సీ) తీవ్ర అసంతృప్తితో ఉంది. ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద మీటర్లు బిగించాలని కమిషన్ వత్తిడి తెస్తున్నా దాన్ని డిస్కంలు ఖాతరు చేయడం లేదు. దీంతో మీటర్ల ఏర్పాటు పలుమార్లు వాయిదా వడుతూ వస్తోంది. కాగా ఉత్తరాది, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల (ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్) పరిధిలో దాదాపు 30 లక్షల వరకూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పంటల సాగుకు వినియోగించే విద్యుత్‌కు సంబంధించి ప్రస్తుతం డిమాండ్, సరఫరాలో కేటగిరీల వారీగా ఖచ్చితమైన డేటా పంపిణీ సంస్థల వద్ద లేదు. డిస్కంలు దేశీయ, వాణిజ్య రంగాల నుండి విద్యుత్ డిమాండ్, సరఫరాపై నిర్దిష్ట సమాచారం ఉన్నా, వ్యవసాయ రంగంలో 24 గంటల విద్యుత్ సరఫరా, వినియోగం విషయంలో మాత్రం డిస్కంల వద్ద సరైన డేటా అందుబాటులో లేదు. వ్యవసాయానికి విద్యుత్ వినియోగంపై కేవలం అంచనాలతోనే సరిపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వినియోగం అవుతున్న మొత్తం విద్యుత్‌లో 36 శాతం వ్యవసాయ రంగానికి ఉపయోగిస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయం పేరుతో దాదాపు 10 లక్షల అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో మొత్తం 27.50 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, వీటిలో 36 శాతం మేర అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు లెక్కకడుతోంది. ఈ కనెక్షన్ల ద్వారా అనధికారికంగా కరెంటును ట్యాపింగ్ చేస్తున్నట్లు చెబుతోంది.

ఇందువల్ల విద్యుత్ సరఫరాలో తరచు కరెంటు ట్రిప్ అవుతుండటంతో పాటు, దాని ప్రభావం మౌలిక సదుపాయాలపై భారం పడుతుందని భావిస్తోంది. అంతేకాకుండా కరెంటు సరఫరా నిమిత్తం విద్యుత్ సబ్సిడీ రూపంలో పంపిణీ సంస్థలతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై భారం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా సరఫరా చేస్తున్న కరెంటు నిమిత్తం సంవత్సరానికి దాదాపు 9 వేల కోట్ల రూపాయల నుండి 10 వేల కోట్ల రూపాయల వరకూ డిస్కంలపై భారం పడుతోంది. ఇందులో అక్రమ కనెక్షన్ల ద్వారా జరుగుతున్న అనధికారిక విద్యుత్ వినియోగం వల్ల దాదాపు 3 వేల కోట్ల రూపాయల వరకూ తెలంగాణ పంపిణీ సంస్థలపై భారం పడుతోందని అంచనా. వ్యవసాయ కనెక్షన్ల వద్ద మీటర్లు అమర్చినట్లయితే పంపిణీ నష్టాలు, విద్యుత్ చౌర్యాన్ని గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్పీడీసీఎల్ అధికారులు భావిస్తున్నా అందుకు ముందుకు రాలేదు.

ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగాన్ని నిర్ధారించడానికి ట్రాన్స్‌ఫర్మర్ స్థాయిలో మీటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రెండేళ్ల క్రితమే ఈఆర్సీ ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌కు సూచించింది. కానీ వివిధ కారణాల వల్ల ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద మీటర్ల ఏర్పాటు విషయంలో ఎటువంటి పురోగతి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6 లక్షల వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ల ఉండగా, మీటర్ల నిమిత్తం దాదాపు 125 కోట్ల రూపాయల వరకూ వ్యయం చేయాల్సి ఉంటుందని అంచనా. దీంతో ఈఆర్సీ డిస్కంలపై అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో చివరకు ట్రాన్స్‌ఫర్మర్ల వద్ద మీటర్లను ఏర్పాటు చేసేందుకు డిస్కంలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### స్వచ్ఛందంగా వచ్చే నాయకులను చేర్చుకుంటాం

### చిన్నారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు అంతా ఏకమై నిద్రహారాలు మాని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చారని, కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆ దిశగా పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్న నాయకులను, కార్యకర్తలను చేర్చుకుంటే తప్పేంటని, పార్టీలోకి వచ్చే ప్రతి నాయకుడు, కార్యకర్తల వల్ల పార్టీకి బలం పెరుగుతుందని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు చిన్నారెడ్డి ముందుకు సాగుతున్నారని జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరిది కాదని కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్త, నాయకులది సముద్రంలాంటి పార్టీలోకి చేరికలు జరుగుతాయని, రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి లు భూస్థాపితం చేయాలన్నదే లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు జరుగుతున్నాయని, ఆ కోవలోనే చిన్నారెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అక్కడ లేని తప్పు ఇక్కడ తప్పు ఎలా అవుతుందని ఆయన ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గాన్ని ప్రశ్నించారు. శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గానికి చెందిన నాయకులు విలేకరుల సమావేశం పెట్టి ఇష్టానుసారంగా మాట్లాడారని, వారి మాటలను వింటుంటే ఒకవైపు భాధ అనిపిస్తుందని, ఇంకొకవైపు వారి అవగాహనకు నవ్వు వస్తుందని, మీరు ఏ పార్టిల నుండి ఎన్ని రోజుల ముందు పార్టిలోకి వచ్చారో అందరికి తెలుసునని, ఏనాడైనా మిమ్మల్ని వ్యతిరేకించామా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మంచి నాయకుడు అని మేము అనుకుంటున్నామని ఎన్నికల సమయంలో చిన్నన్న పెద్ద మనస్సు ఉన్న నాయకుడు అని, పార్టి అధికారంలోకి వస్తే మంచి స్థాయిలో ఉంటారని పలుమార్లు చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

**గ్రూపు రాజకీయాలు మొదలుపెట్టింది మీరు.. మేము కాదు: మాజీ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టికి బలం పెరగడానికి ఎవ్వరికి నచ్చిన వారితో నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేరుతున్నారని , వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టిలో గ్రూపు రాజకీయం మొదలు పెట్టింది మీరని అందరం కలిసి పని చేద్దామని చెప్పేది మేము అని మాజి పట్టణ అధ్యక్షులు కిరణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులతో కలిసి చిన్నారెడ్డికి టిక్కెట్ వద్దని గ్రూపు రాజకీయానికి తెరలేపింది మీరని, అధిష్టానం నుండి టికెట్ చిన్నారెడ్డి వచ్చిన సమయంలో కొంతమంది నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం పెట్టుకుని టిక్కెట్ వస్తే హస్తం గుర్తు టిక్కెట్ రాకుంటే స్వతంత్ర్య అభ్యర్థి కింద సింహం గుర్తు మీద ఫోటీ చేస్తామని చెప్పింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు చిన్నారెడ్డిపై శనివారం విలేకరుల సమావేశం పెట్టి ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గానికి చెందిన కొంతమంది నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడారని వారందరు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని లేనియెడల తప్పకుండా బుద్ధి చెబుతామని మత్స్యకార జిల్లా అధ్యక్షులు యాదయ్య ఘాటుగా హెచ్చరించారు. పార్టిలోకి ఎంతోమంది నాయకులు వస్తుంటారు పోతుంటారు నిజమైన కార్యకర్తలు అలాగే ఉన్నారని సుదీర్ఘకాలంగా ప్రజలకు, పార్టికి సేవ చేస్తున్న చిన్నారెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని, ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేదిలేదన్నారు.

# 'షరతులు వర్తిస్తాయి' ట్రైలర్ రిలీజ్


చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి.. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా , డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈసినిమా ఈనెల 15న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ఆదివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో నటుడు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, తాను ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు దాటిందని, ఇన్నేళ్లకెరీర్‌లో ఈచిత్రంతో నాకొక మంచి అవకాశం లభించిందన్నారు. ఇందులో శంకరన్న అనే పాత్రలో నటించినట్టు తెలిపారు. చిత్ర నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు మాట్లాడుతూ, ఒక మంచిసినిమాతో మా సంస్థ లాంచ్ అవ్వటం హ్యాపీగా ఉందన్నారు.. మా ప్రొడక్షన్‌కు ఒక లాంగ్ రన్ ఉండాలని ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ, సినిమా



అనేది ఆర్ట్ బిజినెస్ అని, ఇందులో మంచి పాయింట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయని తెలిపారు. ఇది ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా అని అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ భూమి శెట్టి, హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నామన్నారు. అందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు.మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వాళ్ల జీవితాల్లో ఉండే సంతోషాలు, బాధలు, అన్ని ఎమోషన్స్ ఈ కథలో ఉంటాయని, మన మధ్య జరుగుతున్న కథలా ఉంటుందన్నారు.


# విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' టీజర్ డేట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేశారు.. ఈసినిమా టీజర్‌ను మార్చి 4న సోమవారం సాయంత్రం విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఫ్యామిలీ స్టార్ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా పోస్టర్‌ను విడుదల





చేశారు.. విజయ్ దేవరకొండ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది... ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. హోల్‌సమ్ ఎంటర్‌టైనింగ్ డైరెక్టర్ పరశు రామ్ పెట్ల రూపొందిస్తు న్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూ సర్‌గా వాసు వర్మ వ్యవహరి స్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నామని తెలిపారు.. మరో నెలరోజుల టైమ్‌మాత్రమే ఉండటంతో ప్రమోషన్ యాక్టి విటీస్‌ను వేగవంతం చేశారు.. ఇప్పటికే ఈసినిమా టైటిల గ్లింప్స్, పోస్టర్లు, లిరికల్ సాంగ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. ఇవన్నీ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఫ్యామిటీ స్టార్ సినిమా సూపర్ హిట్ కానుందనే సంకేతాలు ఇస్తున్నాయి.

# విక్రమ్2 లోకి జాతీయ అవార్డు గ్రహీత



కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ వరుస చిత్రాలతో అలరిస్తున్న సంగతి తెలిసిందే.. తన తదుపరి చిత్రంగా తంగలాల్ మూవీలోనటిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ పా .రంజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈక్రేజీ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. .ఇదిలా ఉండగా, విక్రమ్ తన 62వ చిత్రాన్ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే., చిన్నా చిత్రానికి దర్శకత్వం వహించిన ఎస్‌యూ అరుణ్ కుమార్ ఈసినిమాకు దర్వకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రంలో నేషనల్ అవార్డు గ్రహీత సూరజ్ వెంజరమూడు కీలకపాత్రలో కన్పించనున్నారు.. ఇదే విషయాన్ని పోస్టర్‌ద్వారా వెల్లడించారు. ఎస్‌జె సూర్య ఈచిత్రంలో మరో కీలకపాత్రలో కన్పించ నున్నారు. హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# అందాల వేదిక



నందమూరి కళ్యాణ్‌రామ్ మూవీ విజయదశమిలో హీరోయిన్‌గా పరిచయమైన అందాల ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతోంది.. ఇప్పటికీ అమ్మడు జోరు కొనసాగుతూనే ఉంది అందాల ఆరబోతలో ఏ మాత్రం తగ్గేది లేదంటూ నిరూపిస్తోంది.. ఇటీవల కన్నడ, మలయాళ భాషల్లో బిజీ అయ్యింది.. అయితే సోషల్ మీడియా ద్వారా అంతకు మించి. .అన్నట్టుగా ఫోటోలను షేర్ చేసింది.. తాజాగా షేర్ చేసిన ఫొటోలు అభిమానులను చూపుతిప్పు కోవనివ్వటం లేదు.. అందాల సోయగాల వేదిక..అన్నట్టు ఫొటోలకు ఫోజులిచ్చింది.. అందంతో పాటు మతిపోగొట్టే ఫిజిక్‌తో ఫ్యాన్స్ ఫిదా అయ్యేలా చేసింది.




# అలా ఉంటే వదులుకోను

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. యానిమల్ చిత్రం విడుదల తర్వాత సూపర్‌హిట్ అయిన తర్వాత బాలీవుడ్‌లో కూడ మోస్ట్‌వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది.. ప్రస్తుతం చేతి నిండా సినిమాలు ఉన్న ఈ భామ బాలీవుడ్‌కుచెందిన మీడియా సంస్థతో మాట్లాడింది... పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది.. పుష్ప2లో తన పాత్ర బాధ్యత మరింత పెరిగిందని పేర్కొంది.. సినిమా ఎంపికకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది. సినిమాల ఎంపికలో రష్మిక తీసుకునే జాగ్రత్తలపై స్పందిస్తూ.. మొదట నేను స్క్రిప్టు పూర్తిగా వింటానని, స్క్రిప్టు నచ్చిన తర్వాత నాపాత్ర కచ్చితంగా ప్రాముఖ్యత ఉండాలని పేర్కొంది. స్టార్ హీరోల సినిమాల్లోఫుల్ ప్రయారిటీ కష్టమని, అయితే కథలోనా పాత్ర కచ్చితంగా ప్రాముఖ్యతను కలిగి ఉండాలని కోరుకుం టానని తెలిపింది. స్క్రిప్టు బాగుండి, నాపాత్రకు ప్రాముఖ్యత ఉండటం ద్వారా సినిమాకు ఒకే చెబుతానని పేర్కొంది కొన్ని సార్లు అయినా నేను చేసే సినిమాల ద్వారా సోషల్ మెసేజ్ ఇచ్చే విధంగా ఉండాలని కోరుకుంటానని తెలిపింది.. ఒక వేళ మూడ్ కూడ నాకు అనుకూలంగా ఉంటే కచ్చితంగా ఆసినిమాను వదులుకోను అన్నట్టు పేర్కొంది.


# జపాన్‌లో రిలీజ్ ప్లాన్‌కు సన్నాహాలు

ఈ ఏడాదిలో విడుదలకానున్న పాన్ ఇండియా మూవీల్లో పుష్ప 2 ది రూల్.. ఒకటి.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప పాత్రలో పవర్‌ప్యాక్డ్ నటనకు జాతీయ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే.. దేశం మొత్తం ఈ క్రేజీ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తోంది.. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం క్రంచీ రోల్ అనిమే అవార్డుల కోసం టోక్యోలో ఉన్నారు.. ఒక బాలీవుడ్ మీడియా పోర్టల్‌తో మాట్లాడుతూ,నటి పుష్ప2 జపనీస్ విడుదల గురించి అప్‌డేట్ ఇచ్చింది.. జపాన్ నుంచి అభిమానులకు నేను ఒక విషయం చెప్పాలను కుంటున్నానని ,వానస్తవానికి మేం పుష్ప2 ను జపాన్‌లో విడుదల చేయవచ్చని తెలి పింది.. దాని ఒరిజినల్ వెర్షన్ విడుదలైన అదే రోజున ఆగస్టు 15న అందుకు సం బంధించి చర్చలు జరుపుతున్నామని తెలిపింది.. ఇది భారీగా ఉంటుందని పేర్కొం ది.. కాగా ఈచిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.



# వచ్చేస్తోంది.. వచ్చేస్తోంది...

ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సోషల్‌మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్‌ను షేర్ చేసింది.. వచ్చేత్తాంది.. వచ్చేత్తాంది.. సోమవారం ఉదయం 11 గంటలకు సంథింగ్ ఎగ్జైటింగ్ అంటూ పేర్కొంది.. అస్సలు మిస్ అవ్వద్దు అని పేర్కొంది. అసలు కొత్త చిత్రం అనౌన్స్‌మెంట్ లేదా



తండేల్‌మూవీ అప్‌డేట్ అయ్యేఅకాశాలున్నాయని తెలిసింది. అక్కినేని నాగచైతన్య ప్రధాన పాత్రలో చందూ మొం డేటి దర్శకత్వంలో తెర కెక్కుతున్నచిత్రం తండేల్ ..రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ప్రచార చిత్రాలు రిలీజై ప్రేక్షకులను, అభి మానులను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. ఈచిత్రా నికి సంబంధించి ఫస్ట్ సింగిల్ లేదా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌పై అప్‌డేట్ ఉండేఅవకాశం ఉందని తెలుస్తోంది. సోమవారం పూర్తి క్లారిటీ రానుంది.. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ఖాన్‌లతో రామ్‌చరణ్ డ్యాన్స్

గుజరాత్ జామ్‌నగర్‌లో అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఒకింత మ్యాజిక్ చేస్తున్నాయి.. ఆ వేదిక వద్ద చాలా మ్యూజికల్ మూమెంట్స్‌ను స్టార్ల అభిమానులు ఆస్వాదిస్తున్నారు. ఖాన్‌ల త్రయంలో సల్మాన్, షారూక్, అమీర్ కలసి ఆర్‌ఆర్‌ఆర్ లోని నాటు..నాటు పాటకు స్టెప్పులేసిన వీడియోలు, ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఒక సౌత్ సినిమా పాటకు వీరంతా అంబానీ పెళ్లిఓల



ప్రాధాన్యత నివ్వటం చర్చనీయాంశమైంది. తాజాగా నాటు నాటు.. దరువులకు నృత్యంచేయటానికి బాలీవుడ్ దిగ్గజాలు షారూక్, సల్మాన్, అమీర్‌ఖాన్‌లతో కలిసి వేదికపైకి వచ్చిన రామ్‌చరణ్ ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.. వీరంతా కలిసి నాటు నాటు.. పాటకు హుక్‌స్టెప్ వేసి అదరగొట్టారు. ఆహుతుల్లో జోష్ నింపారు..

# 'భీమా' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది: గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఈసినిమాకు ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న శివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యం




లో హన్మకొండ వరంగల్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో గోపీచంద్‌మాట్లాడుతూ, భీమా చిత్రం అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. నిర్మాత రాధామోహన్ గారికి ధన్యవాదాలు అనానననరు.. సినిమా ఇంత బాగా రావటానికి కారణం అయనే అని, చాలా గ్రాండ్‌గా నిర్మించారని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు ఏ.హర్ష, హీరోయిన్ మాళవిక శర్మ, డైలాగ్ రైటర్ అజ్జు మహంకాళి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నిర్మాత కెకె రాధామోహన్ తదితరులు మాట్లాడారు.

# మలయాళం 'ప్రేమలు' తెలుగు ట్రైలర్

2024లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ప్రేక్షకులతోపాటు విమర్శకుల ప్రశంసలు పొందింది.. హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథాంశంతో తెరకెక్కింది.. సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులుఅద్భుతమని మెచ్చుకుంటున్నారు.. తెలుగు ప్రేక్షకులు సైతం ప్రేమలు..చిత్రం చూసి చాలా బావుందని అభినందిస్తున్నారు. ఈనేపథ్యంలో పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి తనయుడు ఎస్‌ఎస్



కార్తికేయ డిస్ట్రిబ్యూషన్ రంగంలోని అడుగుపెట్టటమే కాకుండా ప్రేమలు..చిత్రాన్ని తెలుగులోవిడుదల చేస్తున్నారు. మార్చి 8న ఈచిత్రం తెలుగులోరిలీజ్ కానుంది.. ఈక్రమంలో మేకర్స్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. ఫన్ రైడర్‌గా అన్పిస్తున్న ప్రేమలు. ట్రైలర్ చూస్తుంటే సినిమా మరింత వినోదా త్మకంగా మార్చిన 8న అలరిస్తోందని అన్పిస్తోంది. భావన స్టూడియోస్‌తోపాటు పహాద్ ఫాజిల్, దిలీష్ పోతన్ , శ్యామ్ పుష్కరణ్ వంటి వారుకూడా నిర్మాణంలో భాగమయ్యారు..

# రూ.50 కోట్ల క్లబ్‌లోకి...

యామి గౌతమ్, ప్రియమణి, రాజ్ అర్జున్ ప్రధాన పాత్రల్లో ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆర్టికల్ 370'.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ఈచిత్రం తాజా గా మరో 5.25 కోట్ల వసూళ్లు రాబట్టు కుంది...దీంతో ఇప్పటివరకూ 47.19 కోట్ల వసూళ్లు రాబట్టుకుంది.. తాజాగా ఆదవారంతో రూ.50 కోట్ల క్లబ్‌లోకి చేరింది... పూల్వామా దాడి జరిగిన అనంతరం జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్‌ను ల్పించే విధంగా ఆర్టికల్ 370ను రద్దుచేసే అంశంపై సినిమా తెర కెక్కింది.జియో స్టూడియోస్ , బి62 స్టూడియోస్ బ్యానర్లపై నిర్మితమైంది.. ఈచిత్రంలో స్కంద్ సంజీవ్ ఠాకూర్, వైభవ్ తత్వఆడి , అరుణ్ గోవిల్, కిరణ్ కర్మాకర్ కీలకపాత్రల్లో నటించారు.



## రామగుండం ఎరువుల యూనిట్‌కు నీటి ముప్పు!

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రధానమైన రామగుండం ఎరువుల కర్మాగారానికి నీటి ముప్పు పొంచి ఉంది. మేడిగడ్డ సాగు నీటి ప్రాజెక్టు ప్రభావం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీపై పడే అవకాశం ఉందనే ఆందోళన అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఎరువుల కార్మాగారానికి ప్రస్తుతం మేడిగడ్డ ప్రాజెక్టు ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే మరో రెండు నెలల్లో రామగుండం ఎరువుల కర్మాగారాని మేడిగడ్డ ప్రాజెక్టు నుండి సరఫరా అయ్యే నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని సమాచారం. ఇందుకు తగినట్లుగా మే నెల నుండి నీటి వినియోగానికి సంబంధించి ప్రత్యమ్నాయ ఏర్పాటున చేసుకోవాలని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ అధికారులకు సాగు నీటి శాఖ లేఖ రాసినట్లు తెలియవచ్చింది. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి ఏటా 0.55 టిఎంసిల నీరు రామగుండం ఎరువుల కర్మాగారానికి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. మేడిగడ్డ ప్రాజెక్టు నుండి ఎత్తిపోతలు నిలిచిపోవడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ తగ్గిపోతోంది. దీంతో ఇప్పటికే రామగుండం ఎరువుల కర్మాగారంలో బాయిలర్ ట్యూబల్ లీకేజీలతో యూరియా ఉత్పత్తికి అవరోధాలు వచ్చి పడుతున్నాయి. తాజాగా నీటి సరఫరా కొరత ఏర్పడినట్లయితే దాదాపు 3 లక్షల టన్నుల ఊరియా ఉత్పత్తికి అవరోధం ఏర్పడే ప్రమాదం ఉందని ఫ్యాక్టరీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

## ఇక వ్యవసాయ సంస్థల పదవులకు గుడ్‌బై

### ఎండిలు, జిఎంలను మార్చే పనిలో రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా పాలనాపరమైన వాటిల్లో మార్పులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నామినేట్ చేసిన పాలకవర్గాలను రద్దు చేసి వాటికి కొత్తగా నియామకాలను చేపడుతోంది. తాజాగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేషన్లకు ప్రస్తుతం ఉన్న మేనేజింగ్ డైరెక్టర్లను తొలగించేందుకు కసరత్తు జరుగుతోంది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్ల జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ పావులు కదుపుతోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, , హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఏఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే కేసీఆర్ హయంలో మాత్రం ఐఏఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. ఈ విధంగానే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులను నియమించింది. అలాగే మార్క్‌ఫెడ్‌కు ఎండీగా సత్యనారాయణరెడ్డిని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా వీరిని మార్చాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి సమాచారాన్ని సేకరిస్తోంది. గత ప్రభుత్వంతో వీరికి ఉన్న సత్ సంబంధాలు తదితర వివరాలపై ఆరా తీస్తోంది. కొన్ని కార్పొరేషన్లలో ఎండీలు, చైర్మన్లు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వీరిలో కొందరికి స్థాన చలనం తప్పదని అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది.

# జాతీయ రాజకీయాల్లో తగ్గుతున్న 'తెలుగు'





ఆదివారం మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్‌డిలో తమిళనాడు మాజీ గవర్నర్ పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కార్యక్రమానికి హాజరైన వారిని చిత్రంలో చూడవచ్చు.

### కేంద్ర కేబినెట్‌లో తెలుగువాళ్లు తక్కువ

### ఢిల్లీకి వెళ్తే ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లో తెలియడం లేదు

### జాతీయస్థాయిలో మనం రెండోస్థానంలో ఉండాలి

### 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోందన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్‌టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్‌డీలో ఆదివారంనాడు తమిళనాడు మాజీ గవర్నర్, మాజీ డిజిపి పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోందని, ఇది అందరం నిశితంగా గమనించాల్సిన అంశం అని పేర్కొన్నారు. నాడు నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారని, ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి, వెంకయ్యానాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్తే... ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరిస్థితి, మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడం లేదన్నారు. రాను రాను... ఇది మన గుర్తింపు, గౌరవానికి సంబంధించిన అంశంగా మారుతుందేమో, ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో... పార్ట్‌టైమ్ పాలిటిక్స్, ఫుల్‌టైమ్ బిజినెస్ చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదన్నారు. గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినప్పుడు తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారన్నారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదన్నారు. తమ ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుందని చెప్పారు. రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ రోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తింపునకు, దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు, ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనం కాదన్నారు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి ప్రయాణించాల్సిన అవసరముంది అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమీలో తెలుగువారి పాత్ర ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి అని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువవారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు. దేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంద మాట్లాడే భాష తెలుగు, జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలన్నారు. అధికారిక నిర్ణయాల్లో మనం భాగస్వాములుగా ఉండాలి. గతంలో రాష్ట్రపతి పదవి ఉత్తర భారత దేశానికి వస్తే... ప్రధానమంత్రి పదవి దక్షిణాదికి ఉండేదన్నారు. ఎప్పుడూ సమతూకం పాటించేవారని గుర్తు చేశారు. కీలకమైన మొదటి ఐదు శాఖల్లో మూడింటికి కచ్చితంగా దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించేవారని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు. దీనికి కారణం, పరిష్కారాలపై అనుభవజ్ఞులు ఆలోచన చేయాలల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 76 సంవత్సరాలలో అన్నింటిపై అవగాహన పొందిన పెద్దలందరినీ ఇక్కడ కలుసుకోవడం గొప్ప అనుభూతి అని పేర్కొన్నారు. అభివృద్ధిని ప్రజల చెంతకు చేరవేయడానికి మేం మా వంతు కృషి చేస్తామని, ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. పుస్తకావిష్కరణ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి పీవీ రంగయ్యనాయుడు, డిజిపి రవి గుప్తాతో పాటు పలువురు పోలీస్ అధికారులు, మాజీ డిజిపిలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# 11,062 పోస్టులకు నేటి నుంచి డిఎస్‌సి దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 3 తుది గడువు

### గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర సర్కార్ గత నెల 29న జారీ చేసిన మెగా డీఎస్సీకి దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తారు. ఇప్పటికే గత డీఎస్సీలో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని అధికారులు నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. మెగాడీఎస్సీ పేరుతో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత గురువారం జారీ చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ జారీ చేసిన 5089 ఉపాధ్యాయ పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసి.. గురువారం కొత్తగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేశారు. గతంలో 5089 ఉపాధ్యాయ పోస్టులకు గత ఏడాది సెప్టెంబర్ 6న నోటిఫికేషన్ నంబర్ 20/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/ డీఎస్‌సీ/2023ని జారీ చేసింది. అదనంగా ఆర్థిక శాఖ అనుమతిం చిన పోస్టులను కలిపి 11,062 ఉపాధ్యాయ పోస్టులకు కొత్తగా గురువారం (ఫిబ్రవరి 29) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/డీఎస్సీ/2024ని జారీ చేసింది. ఇందుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 2 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అనుమతి ఇచ్చారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

**46 యేళ్ల వరకు వయోపరిమితి..**

జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాల వయస్సు వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇడబ్ల్యుఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్‌కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును ఇచ్చారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతి పేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉం టుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 11,062 పోస్టుల్లో స్కూల్‌అసిస్టెంట్ 2,629 పోస్టులు ఉండగా.. 6,508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ్‌పండిట్ పోస్టులు 727, (పిఇటి) 182 పోస్టులు ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220 ఉండగా.. ఎస్‌టీజీ పోస్టులు 796 ఉన్నాయి. మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

**మెగా డీఎస్సీ వేసినందుకు సిఎంకు అభినందనలు..**

రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీని జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నేతలు ఆదివారం సిఎం నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను చేపట్టాలని కోరారు. అలాగే పాఠశాలల్లో స్కావెంజర్స్‌ను ఏర్పాటు చేయాలని, 317 జీవో ద్వారా వేసిన కమిటీ త్వరగా చర్యలు చేపట్టాలని మూడు డిఎలు, నూతన పిఆర్‌సి కమిటీని సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తపస్ నేతలు సిఎంను కోరారు.

## కిసాన్ సమ్మాన్‌లో పెరిగిన రైతులు

### కొత్తగా 90 లక్షల మంది చేరిక

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో కొత్తగా మరో 90 లక్షల మంది లబ్దిదారులు చేరారు. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో 90 లక్షల మంది లబ్దిదారులు కొత్తగా పీఎం కిసాన్ పథకంలో చేరారని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గత ఏడాది నవంబరు 15వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్రం ప్రారంభించింది. ఇందులో భాగంగానే 2.60 లక్షల గ్రామ పంచాయితీల పరిధిలో 90 లక్షల మంది రైతులు చేరారని వెల్లడించింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని 2019 ఫ్రిబవరి 2వ తేదీన కేంద్రం అమల్లోకి తీసుకొచ్చింది. ఏటా అర్హులైన ఒక్కో రైతుకు 6 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ విడత నిధులను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మొత్తంగా 11 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నగదును జమ చేశారు. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 3 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## నేడు ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్ జారీ

### 6వ తేదీ నుంచి మే 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్‌న నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. ఇందకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 6 నుంచి స్వీకరించనున్నారు.

మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 06 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## 6న కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రాక: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** ఈనెల 6న కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రానున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నిపుణుల కమిటీ రాకను స్వాగతిస్తున్నామని, అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజ్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పరిశీలించి నీటిని ఖాళీ చేయాలని సూచించిందని. అనంతరం సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లను పరిశీలించిన ఎన్‌డిఎస్ఏ మేడిగడ్డలో ఉన్న సమస్యలు ఇక్కడా కూడా ఉన్నాయని ఈ రెండు బ్యారేజీలలో కూడా నీటిని ఖాళీ చేయాలని సూచించిందన్నారు. అథారిటీ సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఖాళీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ సూచనలను మాత్రమే పాటిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## 7న కరీంనగర్‌లో సిఎం రేవంత్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 7న సిరిసిల్ల, వేములవాడలో పర్యటించనున్నారు. సిరిసిల్లలో నూతన ఎస్పీ భవన్‌ను ప్రారంభించనున్నారు. దీంతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు భూమిపూజ చేయనున్నారు. వేములవాడ రాజన్ననను దర్శించుకోనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం గుడిచెరువు మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన తెల్లం వెంకట్రావు, గుండు సుధారాని, బంగారు శ్రుతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 3:** గులాబీ నేతలు వరుసగా కాంగ్రెస్‌లో చేరేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. ఆదివారం ఉదయం భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వెంట ఉండగా సిఎం ంరేవంత్‌రెడ్డిని కుటుంబ సమేతంగా తెల్లం వెంకట్రావు కలిశారు. మర్యాదపూర్వకంగానే సిఎంను కలిసినట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. అయిన త్వరలోనే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవుతారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన కుటుంబసభ్యులతో పాటు సిఎంను కలిశారని అంటున్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి పొంగులేటి వెంట ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో బిఆర్ఎస్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కలిశారు. అంతకు ముందు బిజెపి నాయకురాలు బంగారు శృతి సిఎం రేవంత్‌ను కలిశారు. ఆమె బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం.

## పిఎసిఎస్ అధ్యక్షుని తొలగింపు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** నిధుల దుర్వినియోగం అభియోగంపై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుని తొలగిస్తూ సహకార శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) అధ్యక్షుడు సిహెచ్ డి రెడ్డిని ఆ పదవి నుండి తొలగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకున్నట్లు సహకార శాఖ అధికారి స్పష్టం చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని బిజెపీ సినియర్ నేత, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవశైలిలో ఆధ్యాత్మికతో ఉండటం అలవాటు చేసుకోవాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంతో మానసిక ప్రశాంతత ఉండటం లేదన్నారు. మానసిక ప్రశాంతత అలసరం అన్నారు. ఇది దైవ చింతనలతోనే లభిస్తుందన్నారు. చేసే పనిమీద ఏకాగ్రత ఉండాలన్నారు. మానసిక ప్రశాంతత ఉండాలన్నారు. అందుకే ఈ కాలంలో అందరికి దైవం మీద నమ్మకం పెరిగిందన్నారు.

## స్కూళ్లలో మాదకద్రవ్యాల నిరోధానికి

# డ్రగ్స్ కమిటీల ఏర్పాటు



డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్‌కు సంబంధించి రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేస్తున్న విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సహా టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

### కమిటీల ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తే యాజమాన్యాలపై చర్యలు

### విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** దేశంలో నేడు మాదకద్రవ్యాల అంశం అతి పెద్ద సమస్యగా మారిందని, విద్యార్థులను కూడా ఈ మహమ్మారి బలి తీసుకుంటుం డడం ఆందోళన కలిగించే అంశమని తెలంగాణ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. విద్యార్థులను మాదకద్రవ్యాలకు దూరంగా వుంచేందుకుగానూ అన్ని పాఠశాలల్లో డగ్స్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో ఏదైనా పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తా మని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్‌లో ఆదివారం జరిగిన డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ అనే అ వ గాహన సదస్సులో ఆయన బుర్రా వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. నగర వ్యాప్తంగా పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను డ్రగ్స్‌కు దూరంగా వుంచేందుకు సంబంధించి పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న డ్రగ్స్ కమిటీలకు సంబంధించిన వి ధి విధానాలను త్వరలో ఖరారు చేస్తామని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా వుండాలంటే వారికి చిన్నతనం నుంచే ఈ విషయంలో అవగాహన కల్పించాల ని, ఈ విషయంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా వుండాలని ఆయన కోరారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సర్కారు స ం కల్పం నెరవేరాలంటే అన్ని వర్గాల వారు చేయూతనందించాలని ఆయన కోరారు. డ్రగ్స్ భరతం పట్టేందుకు పోలీసు శాఖతో పాటు టి.నాబ్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. పాఠశాలల్లో డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూ డాలని ఆయన కోరారు.

ఈ విషయంలో విద్యా శాఖ తరపున త్వరలోనే కా ర్యాచరణను ప్రకటిస్తామని, దీనిపై ఏ పాఠశాల అయినా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ సందీప్ శాండిల్యా మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత తల్లిద ండ్రులపై ఎక్కువగా వుందని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు అన్ని వర్గాలకు ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. దీని బారి నుంచి అన్ని వర్గాల వారు దూ రంగా వుండాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. చిన్న పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఒత్తిడి తేవద్దని, వారిని ఒంటరితనానికి గురిచేయవద్దని ఆయన కోరారు. ఒత్తిడి వల్ల అనేక మంది విద్యార్థులు మాద కద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, ఇదే సమయంలో ఒంటరితనం అను భవించే వారు కూడా డ్ర గ్స్‌కు అలవాటుపడుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా చూసే బాధ్యత తల్లి దండ్రులతో పాటు వారికి విద్యాబుద్దులు నేర్పే టీచర్లపైనా వుందని సందీప్ శాండిల్యా తెలిపారు. మొదట సరదాగా మొదలయ్యే మాదకద్రవ్యాల అలవాటు ఆ తరువాత వ్యసనంగా మారి విద్యార్థుల జీవితాలను బలిగొంటోందని ఆయన ఆవేదన చెందారు.

సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాటశాలలో డ్రగ్స్ విక్రయాలు ఆందోళన కలిగించే అంశమని అన్నారు. డ్రగ్స్ స్మగ్లర్లు అనేక రూపా ల్లో మాదకద్రవ్యాలను విద్యార్థులకు చేరవేస్తూ వాటిద్వారా వచ్చే డబ్బులను ఉగ్రవాద కార్యకలాపాలకు వాడుతున్నారని ఆయన తెలిపారు. పాఠశాలలో డ్రగ్స్ మహమ్మారిని శాశ్వతంగా తరిమేసేందుకు డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఇవి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఆయన కోరారు. ఈ విషయంలో పోలీసు శాఖ సహకారం నిరంతరం వుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

అంతకుముందు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతో పాటు పోలీసు ఉన్నతాధికారులు డ్రగ్ ఫ్రీ హైదరాబాద్‌కు సంబంధించిన పుస్తకాన్ని విడుదల చేశారు.

# రోడ్డుప్రమాదంలో రాబిన్‌మింజ్‌కు గాయాలు!



**అహ్మదాబాద్:** ఐపిఎల్ మినీ వేలంలో రూ.3.60 కోట్లతో గుజరాత్ జట్టులోకి వచ్చిన ఆటగాడు రాబిన్‌మింజ్ రోడ్డుప్రమా దానికి గురయ్యాడు. ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మరో వాహనం ఢీకొనడంతో ఆతడికి గాయాలయ్యాయని తండ్రిఫ్రాన్సిస్ మింజ్ తెలిపారు. గాయం మరీ తీవ్రమైందికాదని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని ఆయన చెప్పారు. ఈప్రమాదంలో ఆతడి వాహనం ధ్వంసంకాగా మోకాలికి గాయాలయ్యాయి. జార్ఖండ్‌లోని గుమ్లాజిల్లాకు చెందిన రాబిన్ మింజ్ ఐపిఎల్‌లో ఆడనున్న తొలిగిరిజన క్రికెటర్‌గా నిలతిచాడు. ఎటమచేతి వాటం కలిగినీ వికెట్‌కీపర్ బ్యాటర్ దేశవాళీ టోర్నీల్లో దైకుడైన ఆటతో వెలుగులోకి వచ్చాడు. మాజీ కెప్టెన్ ధోనీకి కెరీర్ మొదట్లో శిక్షణ ఇచ్చిన చంచల్‌భట్టా చార్యదగ్గరే మింజ్ శిక్షణ పొందుతున్నాడు. 2023లో ఐపిఎల్ వేలంలో రాబిన్‌ను ఏజట్టుకూడా కొనుగోలుచేయలేదు. ఈ సీజన్‌లో ముంబయి, లక్నో, ఢిల్లీ, కోల్‌కత్తా జట్లు పోటీపడగా గుజరాత్‌జట్టు భారీ ధరకు దక్కించుకుంది. మాజీక్రికెటర్ రాబిన్ ఉతప్ప ఆతడిని ఎడమచేతివాటం పోలార్డ్ అని కొనియాడాడు.




# డబ్ల్యుటిసి పట్టికలో భారత్ టాప్!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో టీమిండియా మళ్లీ టాప్‌లోకి చేరింది. టీమిండియాఇంగ్లండ్‌తోజరిగే నాలుగో టెస్టు ఫలితంతో సంబంధం లేకుండా నంబర్‌వన్ ప్లేస్‌కు వచ్చింది. న్యూజిలాండ్ వేదికగా ఆసీస్‌కివీస్ జట్లమధ్య జరిగిన తొలిటెస్టు ఇందుకు కీలకంఅయింది. ఆసీస్‌తో జరిగిన తొలిటెస్టులు ఆతిథ్య కివీస్ చిత్తుగా ఓడింది. ఆసీస్ చేతిలో 172 పరుగులతేడాతో ఓటమిపాలయింది. దీనితో డబ్ల్యుటిసి సైకిల్‌లో ఈమ్యాచ్‌ముందువరకూ అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్ తన స్థానం కోల్పోయింది. మూడోస్థానంలో ఉన్న రోహిత్‌సేన మళ్లీ టాప్‌లోకి చేరింది. పాయింట్ల పట్టికలో టీమిండియా 64.58 విజయాలశాతంతో టాప్‌లో ఉంది. న్యూజిలాండ్ 60శాతం, ఆస్ట్రేలియా 59.09శాతంతో రెండుమూడుస్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ 50శాతంతో నాలుగోస్థానం,
పాకిస్థాన్ 36.66శాతంతో ఐదో స్థానంలో నిలిచాయి.ధర్మశాల టెస్టులో గెలిస్తే టాప్ స్థానం ఔజీచీ2తితాాళ;ుంఫ్టపదిలంగా ఉంటుంది. ఓడితే స్థానం మళ్లీమారుతుంది. గడచిన రెండు పర్యాయాల్లో 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియాలు భారత్‌ను ఓడించి టెస్టు గదను తన్నుకుపోయాయి. ఈనేపథ్యంలో ఈసారి ఎలాగైనా గదను సాధించాలనే కసితో టీమిండియా ఆడుతోంది.

# చాహల్‌ను భుజాలపై గిరగిరా తిప్పేసిన మహిళా రెజ్లర్

**న్యూఢిల్లీ:** టీమిండియా సీనియర్ క్రికెటర్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్‌క్రికెట్‌లోనే కాకఉండా ఇతర త్రాకూడా చురుగ్గా ఉంటాడు. భార్య ధనశ్రీవర్మతో కలిసి రీల్స్‌చేస్తూ అందరిని ఎంటర్‌టైన్‌చేస్తాడు. తాజాగా ఆతడికి చెందిన ఒక విడియో నెట్టింట వైరల్ అవుతోంది. స్టార్ రెజ్లర్ సంగీత ఫొగట్ బక్కపల్చగా కాస్త ఎత్తు తక్కువగా ఉండే చాహల్‌ను అమాంతం ఎ త్తింది. సంగీత ఫొగట్ ఎవరోకాదు ప్రముఖ రెజ్లర్ భజరంగ్‌పూనియా భార్య.చాహల్ ఫొగట్‌లు ఇటీవల ఒక పార్టీలో కలుసుకున్నారు. ఝలక్



దిక్‌లాజా డ్యాన్స్‌షోరలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఏంజరిగిందో తెలీదుకానీ సంగీత మాత్రం చాహల్‌ను తనభుజాలపైకి ఎత్తుకుని గిరగిరా రెండుమూడురౌండ్లు గాలిలో తిప్పేసింది. అందులో నన్ను వదిలేయ్ తల్లీ నాకు తలతిరుగుతోంది అనిచాహల్ సంగీతను సరదాగా అభ్యర్థించాడు.ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అయింది. కాగా చాహల్ భార్య ధనశ్రీ వర్మ మంచి డ్యాన్సర్ ధనశ్రీ ఈ డ్యాన్స్‌షోలో 11వ ఎడిషన్ ఫైనల్‌కు చేరింది.టైటిల్‌పోరుకు ఆమెతో కలిపి మొత్తం ఐదుగురు అర్హత సాధించారు. దీనితో షోకి వచ్చిన చాహల్ తన సతీమణి ధనశ్రీకి ఓటువేయాలని ప్రేక్షకులను కోరాడు.

# టోర్నీలో క్రికెటర్ తలకు తగిలిన బంతి!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్ మరోసారి ఉలిక్కిపడింది. బంతి తలకు తగిలి 26 ఏళ్ల విల్ పుకోస్కి అనేక్రికెటర్ గాయపడ్డాడు. అదృష్టవశాత్తూ ఎలాంటి హాని జరగనప్పటికీ ఈఉదంతం దివంగత ఫిల్‌హ్యూస్ విషాదాన్ని గుర్తుచేసింది. 2014లో హ్యూస్‌షఫీల్డ్ షీల్డ్‌టోర్నీలో బంతి తలకు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. ఇపుడు అదే షెఫీల్డ్ షీల్డ్‌లో ఇంచుమించు అలాంటి ఘటనే జరగడంతోక్రికెట్ ఆసీస్



ఉలిక్కిపడింది. పుకోస్కీఇ తగిలిన గాయం తీవ్రమైంది కానప్పటికీ ఆతడు మ్యాచ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రిలే మెరిడిత్ వేసిన బంతి పుకోస్కి హెల్మెట్‌ను బలంగా తాకడంతో కొద్దిసేపు ఆతడు నొప్పితో విలవిల్లాడిపోయాడు. పుకోస్కి ఆస్ట్రేలియా తరపున ఓ టెస్టుమ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ఆతడు రెండు ఇన్నింగ్స్ ఆడి 72 పరుగులుచేసాడు. ఇందులో ఒక అర్ధశతకం కూడా ఉంది. మ్యాచ్ విషయానికొస్తే షెఫీల్డ్ షీల్డ్‌టోర్నీలోభాగంగా టస్మానియా టైగర్స్ విక్టోరియా జట్లమధ్య మ్యాచ్‌జరుగుతోంది. పుకోస్కి విక్టోరియాకు, మెరిడిత్ టస్మానియాకు ఆడుతున్నారు. ఈమ్యాచ్‌లో విక్టోరియా విజయానికి చేరువగా ఉంది. మరో 69 పరుగులుచేస్తే జట్టు విజయం సాధిస్తుంది. చేతిలో మరో రెండు వికెట్లు మాత్రమే ఉండటంతో కొంత కలవరపడుతోంది.

# ఐపిఎల్‌స్టార్ ప్రోమో హల్‌చల్!



**ముంబయి:** మరో మూడు వారాల్లో ప్రారంభం కానున్న ఐపిఎల్17వ సీజన్ హంగామా మొదలయిపోయింది. కొద్దిరోజుల క్రితమే బిసిసిఐ ఐపిఎల్ 2024 తొలివిడత షెడ్యూలు విడుదలచేయగా తాజాగా ఈ లీగ్ అఫీషియల్ టెలివిజన్ పార్టనర్ స్టార్ ఐపిఎల్‌ప్రోమో విడుదలచేసింది. రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్థిక్ పాండ్యాలు నటించిన ఈ ప్రమో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 90 సెకన్ల నిడివి ఉన్న ఈ యాడ్‌తోస్టార్ ఐపిఎల్‌ప్రారంభంపై మరింత ఆసక్తినిపెంచింది. యాడ్‌లో పంత్ సిక్కువేషధారణలో కనిపించాడు. ఒకపంజాబీ దాబాలోకి వచ్చి గతేడాది ఐపిఎల్ ఫైనల్‌లో గుజరాత్‌టైటాన్స్‌పై సిక్సర్‌కొట్టి గెలిపించినజడేజాను ధోనీ హత్తుకోవడం చూసి కన్నీరు కారుస్తాడు.కెకెఆర్‌కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ యాడ్‌లో ప్యూర్ బెంగాలి అబ్బాయిగా కనిపించాడు. కండ్లకు పాతకాలం నాటి అద్దాలుపెట్టుకుని గత ఏడాది గుజరాత్‌పై రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదుబంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టిన విడియోను ఫ్యామిలీతోచూస్తూఎంజాయ్‌చేసినట్లు కనిపించాడు. లక్నో కెప్టెన్ రాహుల్ ఒక స్టడీ హాల్‌లో చదువుకుంటున్న విద్యార్థిగా కనిపించాడు. చివరిలో హార్థిక్ పాండ్యా కంపెనీ సిఇఒగా నటించాడు.

# రేప్‌కేసులో ఎన్బీయే ఆటగాడికి 90 యేళ్ల జైలు



**లాస్‌ఏంజెల్స్:** ప్రముఖ నటుడు అమెరికాలో నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఎన్బీయే)లో ఆడిన మాజీ ఆటగాడు రషీత్ బైర్డ్‌కు లాస్ ఏంజెల్స్‌కోర్టు షాకిచ్చింది. సెలబ్రిటీ ముసుగులో పలువురిపై అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో ఆతడబికి 90 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మూడున్నరేళ్లుగా పోలీసుల కస్టడీలోనే ఉన్న రషీద్‌కు తాజాగడా జైలుశిక్ష ఖరారయింది. ఎన్బీయేలో లాస్‌ఏంజెల్స్ డిఫెండర్స్ తరపున 2008-09 సీజన్‌లో ఆడిన ఈ 39 ఏళ్ల మాజీ ఆటగాడు విల్‌ఫరెల్ నటించిన బాస్కెట్‌బాల్ కామెడీ చిత్రం సెమీప్రోలో కూడా నటించాడు. లాస్‌ఏంజెల్స్ తరపున 22 మ్యాచ్‌లు ఆడినరషీద్ ఓ మహిళతో సెలబ్రిటీ ముసుగులో ముందు నమ్మకస్తుడిగా నటించి తర్వాత తనను లైంగికంగా వేధించి పలుమార్లు అత్యాచారంచేసాడని ఫిర్యాదులో వెల్లడించింది. 2005లో వాషింగ్టన్ లో రషీద్‌తనపై లైంగిక దాడికిపాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదుచేసింది. 2010లో ఒకసారి అరెస్టు అయ్యాడు. తర్వాత 2019లో మరోమహిళను వేధించినట్లు ఫిర్యాదురావడంతో లాస్‌ఏంజెల్స్ పోలీసులు 2020లో కస్టడీలోకి తీసుకుని విచారణతర్వాత ఈకేసులో 90 ఏళ్ల జీవితఖైదు ఖరారుచేసింది.

# ‘టైటాన్’కు ఆపిల్ టాటా!

**ముంబై, మార్చి 3:** ఎలక్ట్రిక్ కార్ల పరిశ్రమ గ్లోబల్ వైడ్‌గా వేగంగా విస్తరిస్తోంది. ఆటో మొబైల్ రూపురేఖలను మార్చేస్తోంది. ముఖ్యంగా చైనా, యుఎస్‌ఎ వంటి దేశాల్లో జెట్ స్పీడ్‌తో ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి దూసుకెళ్తోంది. ఈ క్రమంలో దిగ్గజ ఆటో మొబైల్ కంపెనీలతో పాటు పలు స్టార్టప్‌లు, వేరే రంగాల్లో టాప్ బ్రాండ్లుగా పేరొందిన సంస్థలు ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, స్కూటర్ల ఉత్పత్తికి ముందడుగు వేశాయి. అలాంటి



వాటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సినవి రెండు ఉన్నాయి. అవి ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీలు అయిన జియోమీ, ఆపిల్. ఈ రెండు కంపెనీలు సెల్ఫ్ డ్రైవ్ కార్లను ఉత్పత్తి చేస్తున్నట్లు ప్రకటించాయి. అందులో భాగంగానే ఇటీవల జియోమీ తన కొత్త ఎలక్ట్రిక్ సెడాన్‌ను లాంచ్ చేసింది. కాగా ఆపిల్ మాత్రం అందుకు విరుద్ధంగా వెళ్తోంది. తన ఎలక్ట్రిక్ కార్ల ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించేసింది. కొంతకాలం క్రితం అట్టహాసంగా ప్రకటించిన ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టుకు ఆదిలోనే అడ్డంకులు వచ్చాయి. ఉత్పత్తి ప్రారంభం కాక ముందే ప్రాజెక్టుకు స్టాప్‌బోర్డు పడింది. సెల్ఫ్ డ్రైవింగ్ సామర్థ్యంతో తీసుకొస్తున్న ఆపిల్ టైటాన్‌కారు ఇక రోడ్డెక్కే పరిస్థితి లేదు. దాదాపు దశాబ్దకాలం దానిపై పనిచేస్తున్న ఆపిల్, ఏకంగా ప్రాజెక్టు మొత్తాన్నే నిలిపివేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంస్థ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు కంపెనీ సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఆపిల్ అధికారికంగా దీనికి సంబంధించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఆపిల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు టైటాన్ కోసం పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఏఐ వింగ్‌కు బదిలీ చేసినట్లు కూడా తెలిసింది. వాస్తవానికి 2014లోనే ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టును ప్రారంభించింది. 2020లో ఓ కీలక ప్రకటన చేసింది. 2024కల్లా సెల్ఫ్ డ్రైవింగ్ కారును తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏకంగా కారు తయారీనే నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై టెక్ వర్గాల్లో విపరీతమైన చర్చ నడుస్తోంది. ఆపిల్ ఇప్పటి వరకూ ఈ కారు ఎలా ఉంటుందో వెల్లడించలేదు. కానీ సెలికాన్ వ్యాలీ రోడ్లపై దాన్ని పరీక్షించి నట్లు పలుమార్లు కథనాలు వెలువడ్డాయి.

# విప్రో సిబ్బందికి జీతాల పెంపు

**ముంబై, మార్చి 3:** అంతర్జాతీయ ఆర్థిక మందగమనం కారణంగా విదేశీ క్లయింట్స్ ఐటిపై వెచ్చించే మొత్తాన్ని తగ్గించుకుంటూ వచ్చారు. దీంతో ఇండియాన్ ఐటి రంగం కొంత మేర కుదేలైంది. ఇదికాస్తా ఉద్యోగుల వేరియబుల్ పే, హైక్‌లపై తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్న వేళ, ఇండియన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం విప్రో తన సిబ్బందికి గుడ్‌న్యూస్ అందించింది. గత రెండు త్రైమాసికాల్లో సగటున 80శాతం చొప్పున విప్రో తన ఉద్యోగులకు వేరియబుల్ పే విడుదల చేసింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ఆ మొత్తాన్ని మరో 5శాతం పెంచినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే కంపెనీ ఆదాయంలో మూడింట ఒక వంతు వాటా కలిగి ఉన్న




ఫుల్‌స్టాక్ క్లౌడ్ బిజినెస్ శ్రేణికి సెప్టెంబర్ త్రైమాసికంలో 100 శాతం చెల్లించగా, డిసెంబర్‌లో 89.74 శాతం ఫిక్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. వేరియబుల్ చెల్లింపు మూడు అంశాలకు లింక్ చేయబడుతుందని విప్రో తన ఉద్యోగులకు ఇటీవల పంపించిన మెయిల్‌లో పేర్కొంది. రాబడి 40శాతం, స్థూల మార్జిన్ 30శాతం, మొత్తం కాంట్రాక్ట్ విలువ 30శాతం ఆధారంగా పేమెంట్ చేయనున్నట్లు తెలిపింది. మార్జిన్లను పెంచడానికి కంపెనీ తన ఉద్యోగులకు జీతాల పెంపును రెండు నుంచి మూడవ త్రైమాసికానికి వాయిదా వేసింది. గత త్రైమాసికాలను పరిగణలోకి తీసుకుంటే విప్రో 22,205 కోట్ల ఆదాయంతో మార్కెట్ అంచనాలను అధిగమించింది. బలహీనమైనడిమాండ్, సీజనల్ కారణాలు, ఉద్యోగులకు జీతాల పెంపు వంటి గట్టి సవాళ్లు ఉన్నప్పటికీ, కంపెనీ మార్జిన్‌లు స్థిరంగా ఉన్నాయి.

# 91వేల కోట్లతో ధోలేరాలో చిప్ తయారీ యూనిట్

## టాటా తైవాన్ పిఎస్‌ఎంసి జాయింట్ వెంచర్‌లో ఏర్పాటు

**ముంబై, మార్చి 3:** దేశంలోని సెమికండక్టర్ పరిశ్రమరంగంలో మొట్టమొదటి చిప్ తయారీ ఫ్యాక్టరీ రాబోతోంది. టాటా, తైవాన్‌కు చెందిన పిఎస్‌ఎంసి భారత్‌లో మొట్టమొదటి చిప్‌ఫ్యాబ్ యూనిట్‌ను గుజరాత్‌లోని ధోలేరాలో ఏర్పాటు చేస్తోంది. మొత్తం రూ.91 వేల కోట్ల పెట్టుబడులతో ఈ చిప్ తయారీ యూనిట్ ఏర్పాటవుతోంది. అంతేకాకుండా నెలకు 50 వేల చిప్ వేఫర్స్ తయారీ సామర్థ్యంతో ఈ యూనిట్ ఏర్పాటవుతోంది. తైవాన్‌లో ఈ రంగానికి చెందిన పవర్‌చిప్ సెమి కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కార్ప్ (పిఎస్‌ఎంసి) కంపెనీ గుజరాత్‌లో తమ యూనిట్ ఏర్పాటుకు ముందుకువచ్చింది. రానున్న వందరోజుల్లో పనులు ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ప్రతి వేఫర్‌లోను ఐదువేలకుపైగా చిప్‌లుంటాయి. ఈ లెక్కన చూస్తే వార్షిక సామర్థ్యం 300 కోట్ల చిప్‌ల తయారీతో ఉంటుందని మంత్రి వివరించారు. దేశంలో మరో రెండు సెమికండక్టర్ యూనిట్లు ఏర్పాటుకు ఆనుమతులు ఇచ్చారు. టాటా సెమికండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌ను అస్సోంలోనూ, సిజిపవర్ రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ స్టార్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్ జాయింట్ వెంచర్‌ను గుజరాత్‌లోని సనంద్‌లోను ఏర్పాటు చేస్తుంది. వీటి సమిష్టి పెట్టుబడులు 1.26 లక్షల కోట్లుగా ఉన్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు. గత యేడాది జూన్ లోనే గుజరాత్ వెంచర్‌కు అనుమతులు లభించాయి. మొత్తం మూడు యూనిట్లకుగాను 59వేల కోట్ల తొలివిడత పెట్టుబడులు ఉంటాయని, ఇందుకు కేంద్రం కూడా అనుమతించిందన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్‌ఐను ఈ చిప్స్ ఫ్యాక్టరీలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. ఈ రంగానికి పిఎల్‌ఐ స్కీం కింద 76 వేల కోట్లుగా నిర్ణయించారు. ఇక మూడు నుంచి నాలుగేళ్ల



లోపు సెమికండక్టర్ యూనిట్ నిర్మాణాలు పూర్తవుతాయి. మైక్రాన్‌యూనిట్ నుంచి మొట్టమొదటి చిప్‌ను 2024 డిసెంబరులోనే ఎగుమతులుచేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేసారు.

# వాణిజ్యం

# పాతమోడళ్లపై మారుతి ఆఫర్లు

**ముంబై, మార్చి 3:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం అయిన మారుతి సుజుకీ తన పాపులర్ మోడల్ కార్లపై అదిరే ఆఫర్లను ప్రకటించింది. క్లియరెన్స్ సేల్ కింద ఈ ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నట్లు పేర్కొంది. 2023లో తయారైన మోడళ్లు, ఇంకా అమ్ముడుపోకుండా ఉన్న వాటిపై భారీ తగ్గింపు ధరలను ఇస్తోంది. స్టాక్ ఉన్నంత వరకూ ఈ ఆఫర్లు ఉంటాయని కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి ఫ్యాక్టరీ ఇన్వెంటరీని క్లియర్ చేయడానికి డీలర్లు 2023 చివరి నాటికి అధిక మొత్తంలో స్టాక్‌లను పెట్టారు. అయినప్పటికీ విక్రయాల సంఖ్య తక్కువగా ఉంది. ఈ క్రమంలో 2023 మోడళ్లను క్లియర్ చేసేందుకు ఆఫర్లు కొనసాగుతున్నాయి. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా, ఇగ్నిస్, సియాజ్, జిమ్నీ వంటి మోడళ్లపై తగ్గింపు లభిస్తోంది. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా హైబ్రిడ్, ఫ్రాంక్స్ టర్బో-పెట్రోల్ వేరియంట్‌లపై వరుసగా రూ.79వేలు, రూ.83 వేలు తగ్గింపు లభిస్తోంది. అదనంగా చాలా మంది మారుతి డీలర్లు అమ్మకాలను మరింత పెంచడానికి అన్ని మోడళ్లపై రూ.50వేలు అదనపు నగదు తగ్గింపును అందిస్తున్నారు. మొత్తం మీద 2023 గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్ వేరియంట్‌లపై మొత్తం ప్రయోజనాలు రూ.1.30 లక్షల వరకూ ఉంటుంది. మారుతి సుజుకీ ఇగ్నిస్, సియాజ్ 2023 మోడళ్లపై వరుసగా రూ.61వేలు, రూ.48 వేలు అధికారిక తగ్గింపులువస్తాయి. అయితే చాలా డీలర్‌షిప్‌లలో రెండు మోడళ్లకు రూ.లక్షకుపైగా తగ్గింపుతో అందిస్తున్నట్లు చెబుతున్నారు. మారుతి సుజుకీ జిమ్నీ కారుపై అధికారికంగా రూ.1.50 లక్షల తగ్గింపుతో



పాటు, విక్రయాలను పెంచడానికి మారుతి సుజుకి థండర్ ఎడిషన్‌పై తాత్కాలికంగా ధరలను తగ్గించింది. థండర్ ఎడిషన్ ఆఫర్‌లు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, డీలర్లు అధికారిక ఆఫర్‌పై అదనంగా రూ.50వేలు తగ్గింపును అందచేస్తున్నారు. అయితే దీని స్టాక్ చాలా తక్కువగానే ఉంది. ఇప్పటికే చాలా డిస్కౌంట్ యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ తగ్గింపులు ప్రాథమికంగా క్లియరెన్స్ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి అని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. తగ్గిన ధర ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, సంభావ్య కొనుగోలు దారులు, ముఖ్యంగా రాబోయే 3-5 సంవత్సరాలలో తమ కారును విక్రయించాలని ప్లాన్ చేస్తున్న వారు, పునఃవిక్రయం విలువపై ప్రభావాన్ని పరిగణించాలి. కారు ఒక సంవత్సరం పాతది కాబట్టి, కొత్త 2024 మోడల్‌తో పోలిస్తే ఇది తక్కువ ధరకు పొందవచ్చు.

# బ్యాంకులకు దీటుగా పోస్టాఫీసులు..

**ముంబై, మార్చి 3:** చిన్న మొత్తాల్లో డబ్బు దాచుకునేందుకు పోస్టాఫీసు పథకాలు చాలా అనువుగా ఉంటాయి. స్థిరమైన ఆదాయంతో పాటు పన్ను మినహాయింపులు కూడా కలిగి ఉండడం వీటికి అదనపు హంగు అని చెప్పవచ్చు. పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న వివిధ పోస్టాఫీసు పథకాలు ఇలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రాబడి ఇచ్చే సంస్థ కావడంతో పోస్టాఫీసు పథకాలపై ఈ మధ్య జనం మక్కువ చూపిస్తున్నారు. అందుకే స్టాక్ మార్కెట్, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల కంటే ఎక్కువగా నమ్ముతున్నారు. ఎఫ్‌డిలపై వచ్చే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుండడం కూడా పోస్టాఫీసు పథకాల వైపు ప్రజలను మళ్లిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇండియా పోస్ట్ 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను అందిస్తుంది. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఖాతా లేదా నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్ స్కీమ్‌గా దీనిని పేర్కొంటారు. వరుసగా 1, 2, 3, 5 సంవత్సరాల పాటు సౌకర్యవంతమైన డిపాజిట్ కాలాన్ని ఆఫర్ చేస్తోంది. ఇది ఇఇఇ కేటరిగీ కిందకు వస్తుంది. తద్వారా పెట్టుబడి పెట్టేటప్పుడు, విత్‌డ్రా సమయంలోనూ టాక్స్ మినహాయింపు లభిస్తుంది. కనీస పెట్టుబడి కూడా కేవలం వెయ్యి రూపాయలే. పన్ను ఆదా చేయాలనుకునే వారి కోసం ఈ పోస్టాఫీస్ టాక్స్ సేవింగ్ ఎఫ్‌డిని పోస్టల్ విభాగం అమలు చేస్తోంది. దీని ద్వారా 7.5శాతం మేర వడ్డీ పొందవచ్చు. అన్ని ఇతర పోస్టాఫీసు ఎఫ్‌డిలలో ఇదే అత్యధిక వడ్డీరేటు కావడం విశేషం. ఇందులో 5యేళ్ల పాటు 10 లక్షలు పెట్టుబడి పెడితే, 4,49,948 మొత్తం వడ్డీ రూపంలో అందనంగా అందుతుంది. ఫలితంగా మెచ్యూరిటీ విలువ దాదాపు 15 లక్షల వరకు ఉంటుంది. ఆకట్టుకునే రాబడితో పాటు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను ప్రయోజనాలను కూడా ఈ అయిదేళ్ల ఎఫ్‌డి



అందిస్తుంది. కాబట్టి 1.50 లక్షల వరకు మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.